



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


**Voice of the leader**

రాయలు ఏలిన రతనాల సీమ.. రాళ్ల సీమగా మారింది. గోదావరి జలాలను రాయలసీమకు తీసుకురావాలనేదే నా ప్రయత్నం. టీడీపీ హయాంలో రూ.69వేల కోట్లు ఇరిగేషన్‌కు ఖర్చు చేశాం. రాయలసీమలో రూ.22,166 కోట్లు ఖర్చు పెట్టాం. జగన్ ప్రభుత్వం ఖర్చు చేసింది కేవలం రూ.2వేల కోట్లు మాత్రమే. సైకో ప్రభుత్వం రాయలసీమలో 102 ప్రాజెక్టులు రద్దు చేసింది. టీడీపీ అధికారంలో ఉండి ఉంటే సీమకు నీళ్లు ఇచ్చే వాళ్లం. రాయలసీమ ద్రోహి జగన్ రెడ్డి.

- నారా చంద్రబాబునాయుడు

**యువగళం**

**జైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2800.7 కి.మీ.**

5-9-2023 నడిచిన దూరం: **12.5 కి.మీ.**

# ముందస్తు ఎన్నికలు వస్తే జగన్ ముందుగానే ఇంటికి!



## రాయదుర్గం బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ సభలో చంద్రబాబు

- జగన్ తాట తీసి కారం రాయాలి
- నానా రకాల బాదుళ్లతో జనానికి నరకం చూపిస్తున్నారు
- రాష్ట్రంలో వెంటిలేటర్‌పై వ్యవసాయం, అన్ని విధాలుగా రైతులను మోసగించిన సీఎం
- యథేచ్ఛగా ఇసుక దోపిడీ, ప్రశ్నిస్తే అక్రమ కేసులు
- అన్నీ సరి చేస్తా.. రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెడతా

రాయదుర్గం: ముందస్తు ఎన్నికలు వస్తే విధ్వంస కారుడు జగన్ రెడ్డిని ముందుగానే వదిలించుకోవచ్చని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా సర్వ నాశనం చేసిన జగన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో తాట తీసి కారం రాయాలన్నారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా అనంతపురం జిల్లా రాయదుర్గంలో మంగళవారం రాత్రి చంద్రబాబు రోడ్ షో నిర్వహించి అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ.. జగన్ అసమర్థ పాలన కారణంగా రాష్ట్రంలో వ్యవసాయం కుదేలై వెంటిలేటర్‌పై ఉందన్నారు. రైతులు కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. కరెంటు ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు, పెట్రోల్ ధరల బాదుడుతో జనాన్ని దోచుకుంటున్నారన్నారు. అధిక ధరలకు నాసి రకం మద్యం అమ్మకాలతో జనం ఒళ్లు గుల్ల చేసి, సొంత

2

## భీమవరంలో జనసంద్రంగా మారిన యువగళం!

**అడుగడుగునా యువనేతకు ఆత్మీయస్వాగతం**

**2800 కి.మీ.లకు చేరిక, నేడు శిలాఫలకం ఆవిష్కరణ**

భీమవరం: యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర భీమవరంలో జనసంద్రంగా మారింది. భీమవరం పట్టణంలో అడుగడుగునా యువనేతకు అపూర్వస్వాగతం లభించింది. యువనేతను కలిసి ఫోటోలు దిగేందుకు మహిళలు, యువతీ,యువకులు పోటీపడ్డారు. 205వ రోజు యువగళం పాదయాత్ర భీమవరం శివారు శ్రీరామ ఆటోమొబైల్స్ నుంచి ప్రారంభం కాగా, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు దారిపొడవునా యువనేతను భారీ గజమాలలతో సత్కరిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. భీమవరం ప్రకాశం చౌక్ లో జరిగిన బహిరంగసభకు జనం పోటెత్తారు. యువనేత బహిరంగసభకు తరలివచ్చిన జనంతో రోడ్లన్నీ కిటకిటలాడాయి. జనం భవనాలపై నిలబడి యువనేతకు అభివాదం తెలిపారు. మహిళలు యువనేతను కలిసి గత నాలుగేళ్ల అరాచకపాలనలో తాము పడుతున్న ఇబ్బందులను తెలియజేశారు. పెరిగిన విద్యుత్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలతో బతుకుబండి లాగడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా యువనేత లోకేష్

6




8 **పాదయాత్రపై వైసీపీ కిరాయిరౌడీల రాళ్లదాడి**

**ఎన్టీఆర్ ఒక మహాశక్తి: చంద్రబాబు**



4

**దేశం పేరు ఇక భారత్‌గా మారనుందా!?**



The President of Bharat

requests the pleasure of the company of

at Dinner

on Saturday, September 09, 2023 at 2000 hrs

| RSVP | Venue |
| --- | --- |
| Protocol Section, Ministry of External Affairs | Multifunction Hall Level 3, Bharat Mandapam, New Delhi |

Dress: Formal National Dress

11

లోపలి పేజీల్లో..



రైతులకు అండగా ఉంటా: చంద్రబాబు 4

పండుగ పూట కూడా పచ్చడి మెతుకులేనా: అచ్చెన్నాయుడు 5

వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ రద్దు చేయాలి: వర్ల 5

తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా గురుపూజోత్సవ కార్యక్రమం 5

# ముందస్తు ఎన్నికలు వస్తే ముందుగానే జగన్ ఇంటికి





(మొదటి పేజీ తరువాయి)

ఖజానా నింపుకుంటున్నారన్నారు. ప్రకృతి వనరైన ఇసుకను బకాసురుల్లా దిగమింగుతూ వేల కోట్ల రూపాయలు స్వాహా చేస్తున్నారని మండిపడ్డారు.

నేను చాలా సార్లు రాయదుర్గం వచ్చాను. కానీ నేటి జన స్పందన చూసి చెపుతున్నా వైసీపీ పని అయిపోయింది. ఈ రోజు రాయదుర్గంలో చెపుతున్నా వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించి భూ స్థాపితం చేద్దాం. నా కోసం కాదు...ఈ రాష్ట్రం కోసం..నా యువత కోసం...నా రైతుల కోసం...నా కష్టజీవుల కోసం...నా ఆడబిడ్డల కోసం...జగన్ ను ఓడించాలి అని కోరుతున్నా. జగన్ ఒక చాన్స్ అంటే నమ్మారు..ముద్దులకు మురిసిపోయారు...తలమీద చేయిపెడితే కరిగిపోయారు...ఒక సారి చాన్స్ అంటే మోసపోయారని చంద్రబాబు అన్నారు.

## మళ్లీ పాత పంట బీమా పథకం తెస్తాను

రాయదుర్గం తక్కువ వర్షపాతం ఉండే ప్రాంతం.కొంచెం నీరు ఇస్తే బంగారం పండించే రైతాంగం ఉన్నారు. పంటలు దెబ్బతింటే రైతును ఆదుకోవడానికి ఇన్ పుట్ సబ్సిడీ, వాతావరణ ఆధారిత బీమాను తెచ్చింది తెలుగు దేశం పార్టీ. రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ, బీమా...రెండూ ఇచ్చింది తెలుగు దేశం పార్టీ. నేడు బీమా లేదు...ఇన్ పుట్ సబ్సిడీ లేదు. కొండ నాలుకకు మందేస్తే ...ఉన్న నాలుకపోయినట్లు అయ్యింది. నేనే రైతు వాటా కూడా కట్టి బీమా చేస్తాను అని చెప్పిన జగన్ దాన్ని సర్వ నాశనం చేశాడు. మళ్లీ పాత పంట బీమా పథకం తెస్తాను. రైతాంగాన్ని ఆదుకుంటాను.

రాయలసీమ ఎడారి కాకుండా....భగీరథ ప్రయత్నంతో గోదావరి నీళ్లు తేవాలని ప్రయత్నం చేశాను. టీడీపీ హయాంలో ఇరిగేషన్ పై రూ. 68 వేల కోట్లు ఖర్చు చేశాం. జగన్ కేవలం రూ. 22 వేల కోట్లు ఖర్చు పెట్టాడు. జగన్ రామలసీమకు మొత్తం కలిపి రూ. 2 వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టాడు. ఇతను రాయలసీమ ద్రోహి కాదా?

భైరివానితిప్ప ప్రాజెక్టు కు నాడు రూ. 970 కోట్లు కేటాయించాను. పనులు చేశాను. ఈ సీఎం 4 ఏళ్లలో ఆ ప్రాజెక్టు పనులు కూడా పూర్తి చెయ్యలేదు. గొల్లపల్లి పూర్తి చేసి ఈ జిల్లాకు కియా పరిశ్రమ తెచ్చాను. కియా పరిశ్రమతో ఆ ప్రాంత రూపురేఖలు మారిపోయాయి. చెర్లోపల్లి, ఉంతకల్లు, మడకశిర బ్రాంచ్ కెనాల్ పనులు మా హయాంలోనే జరిగాయి. మరోసారి టీడీపీ ప్రభుత్వం వచ్చి ఉంటే అన్ని ప్రాజెక్టులు అన్నీ పూర్తయ్యేవి. రాయల సీమలో 102 ప్రాజెక్టులను జగన్ అధికారంలోకి రాగానే రద్దు చేశాడు. ఒక్క అనంతపురంలోనే 32 ప్రాజెక్టులను రద్దు చేశాడు.

## ఈ ఏడాది వర్షాలు పడలేదు.....పంటలు ఎండిపోయాయి....
## 34 లక్షల ఎకరాల్లో సాగు నిలిచిపోయింది.

కరువు నివారణకు కనీస చర్యలు తీసుకోలేదు. నాడు మనం 90 శాతం సబ్సిడీతో మైక్రో ఇరిగేషన్ ఇచ్చాను. ఇప్పుడు ఆ పథకాలు అన్నీ నిలిపివేశారు. రాష్ట్రంలో వ్యవసాయ శాఖను మూసేశారు. రైతును వెంటిలేటర్ పై పెట్టారు. అనంతపూర్ జిల్లాలో 2022లో రూ.1500 కోట్ల పంటనష్టం వస్తే...కనీసం 10శాతం కూడా రైతులకు పరిహారం చెల్లించలేదు. రాష్ట్రంలో రైతాంగం నేడు తీవ్ర నష్టాల్లో ఉన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల కన్నా ఎక్కువ అప్పుల్లో ఉన్న రైతులు మన రాష్ట్ర రైతులేనని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

## టీడీపీ అధికారంలోకి వస్తే కరెంటు ఛార్జీలు పెంచను

కరెంట్ చార్జీలు పెంచి షాక్ మీద షాక్ ఇస్తున్నాడు. కరెంట్ చార్జీలు భరించే పరిస్థితిలో ప్రజలు లేరు. కరెంట్ చార్జీలు 8 సార్లు పెంచారు. రూ. 200 వచ్చే కరెంట్ బిల్లు రూ.800 నుండి రూ.1000 వరకు వస్తోంది. ఒక్కో ఇంటిపై కరెంట్ బిల్లు భారం ఏడాదికి రూ. 8 వేల నుంచి 30 వేల వరకు పడుతోంది. కరెంట్ సరఫరాలోను ఇబ్బందులు...కోతలే. మేము వచ్చే సమయానికి 22 మిలియన్ యూనిట్ల కరెంట్ కొరత ఉంటేదాన్ని అధిగమించి మిగులు విద్యుత్ సాధించాం. నాడు కరెంట్ చార్జీలు పెంచలేదు...కరెంట్ కోతలు లేవు. మరి ఇప్పుడు కరెంట్ చార్జీలు ఎందుకు పెంచారు. నేడు ఇండస్ట్రీకి కూడా పవర్ హాలిడే ఇచ్చారు. రాష్ట్రంలో ఎప్పుడు కరెంట్ వస్తుందో...ఎప్పుడు పోతుందో కూడా తెలియడం లేదు. అందుకే చెపుతున్నా...మీ భవిష్యత్ కు గ్యారెంటీ ఇవ్వడానికి వచ్చాను. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత చార్జీలు పెంచను అని హామీ ఇస్తున్నా. కరెంట్ ఇవ్వడం లేదు కానీ...రైతు మెడకు ఈ సీఎం ఉరితాడు వేస్తున్నాడు. తెలంగాణలో రైతుల మోటార్లకు మీటర్లు పెట్టడం లేదు. మరి జగన్ ఎందుకు మీటర్లు పెడుతున్నాడని చంద్రబాబు ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో జగన్ తాట తీసి కారం రాద్దాం.

## జగన్ గెలిచే అవకాశం లేదు. ఒక వేళ ఏదైనా తప్పు చేస్తే ప్రజలపై కరెంట్ భారం లక్ష అవుతుందని చంద్రబాబు హెచ్చరించారు.

మద్యం పేరుతో గుంజిన లక్ష వెనక్కి ఇచ్చి... ఓటు అడగమని చెప్పండి. రాష్ట్రంలో మద్యం రేట్లు ఎందుకు పెరిగాయి. మద్యపాన నిషేధం అన్నాడు....మద్యం రేట్లు పెంచాడు. నాణ్యత లేని మద్యం తెచ్చాడు. బళ్లారిలో ఉన్న బ్రాండ్లు ఇక్కడ లేవు....తెలంగాణ లో ఉన్న మద్యం బ్రాండ్లు ఇక్కడ లేవు. మద్యం షాపుల్లో బిల్లులు ఎందుకు ఇవ్వడం లేదు. జగన్ షాపుల్లో డబ్బులు మాత్రమే కట్టాలి. ఆన్ లైన్ లో తీసుకోరు. ఒకప్పుడు రూ.60 ఉండే క్వార్టర్ రూ.200 అయ్యింది. అంటే రూ.140 దోపిడీ. రెండు క్వార్టర్లు దాటితే నెలకు 8 వేలు......ఏడాదికి లక్ష రూపాయలు గుంజుతున్నాడు. అలాంటి జలగ ఈ జగన్. ఓటు అడిగే హక్కు వైసీపీకి లేదు. టీడీపీ కి మాత్రమే ఉంది. మీ దగ్గర మద్యం పేరుతో గుంజిన లక్ష వెనక్కి ఇచ్చి...అప్పుడు ఓటు అడగమని చెప్పండి. మద్యపాన నిషేదం చేసి...అప్పుడు ఓటు అడగమని చెప్పాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

## ఇసుక దోపిడీకి అంతే లేదు

రాష్ట్రంలో ఇసుక దోపిడీకి అంతే లేదు. ఇసుక దోపిడీపై నాగేంద్ర అనే వ్యక్తి ఫిర్యాదు చేస్తే అతనిపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేశారు. అతని ఫిర్యాదు ఆధారంగా ఎన్జీటీ ఇసుక తవ్వకాలు నిలిపివేస్తూ ఆదేశాలు ఇచ్చింది. దానికి సమాధానం చెప్పని జగన్....లిక్కర్ బాటిల్స్ ఉన్నాయని దొంగ కేసు పెట్టి నాగేంద్రను అరెస్టు చేశారు. ఎవరైనా సమాజం కోసం పోరాడితే తప్పుడు కేసులు...అరెస్టులు. ఇదేం న్యాయం. ఇక్కడ యువత ఉన్నారు...మీకు ఉద్యోగాలు వచ్చాయా...డీఎస్సీ వేశారా.... మరి చదువుకున్న పిల్లలు ఏం చేయాలి. ఈ రాష్ట్రంలో పుట్టిన పిల్లలు ఇతర రాష్ట్రాలకు వెళ్లి చిన్న చిన్న ఉద్యోగాలు చేయాల్సిన దుస్థితి వచ్చిందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

మద్యం, పెట్రోల్, నిత్యావసర వస్తువులు ధరలు అన్నీ పొరుగు రాష్ట్రం కంటే పెరిగాయి. కందిపప్పు నేడు రూ,200 అయ్యింది. నాడు నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించి భారం కాకుండా చేశాం. జగన్ ఇచ్చింది 10 రూపాయాలు దోచింది...100 రూపాయలు. అందుకే మీకు నమ్మకం ఇవ్వడానికి వచ్చాను....అదే బాబు ష్యూరిటీ...భవిష్యత్ కు గ్యారెంటీ. జగన్ మూడురాజధానులు అంటూ మూడుముక్కల ఆట ఆడుతున్నాడు. మన రాజధాని ఏది అని జగన్‌ను అడగండి. రాజధాని లేకుండా చేసిన దుర్మార్గుడు ఈ సైకో జగన్ రెడ్డి. రాష్ట్రాన్ని గాడిలో పెట్టి మీ పిల్లల భవిష్యత్ ను కాపాడే బాధ్యత నాది. ఒక్క చాన్స్ తోనే చాలా నష్టపోయాము. అందుకు మహిళల కోసం మహాశక్తి పథకం తెచ్చాను. నాడు అందరికీ అమ్మఒడి అన్నాడు....కానీ కోతలు పెట్టాడు. మనం వచ్చిన తరువాత ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం కింద ఏడాదికి రూ.15000 ఇస్తాను. ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500 ఇస్తా. దీపం పథకం కింద మూడు ఉచిత సిలిండర్లు ఇస్తాం. అవసరం అయితే అదనంగా మరో సిలిండర్ ఉచితంగా ఇస్తా. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. ప్రతి ఆడబిడ్డను శక్తి వంతమైన మహిళగా మారుస్తా. జగన్ పాలనలో లా అండ్ ఆర్డర్ ఎక్కడా లేదు. గంజాయి బ్యాచ్, రౌడీ బ్యాచ్ వచ్చేసింది. ఆడబిడ్డలపై అఘాయిత్యాలు పెరిగిపోయాయి. దారితప్పిన యువతను గాడిన పెడతాను. యువతకు యువగళం నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3వేలు ఇస్తా. 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తా. నా బలం..నా సైన్యం ఈ యువతే. వారి కోసం పాటుపడతా. ముందస్తు ఎన్నికలు వస్తాయి అంటున్నారు. జమిలి ఎన్నికలు అంటున్నారు. ముందుగా ఎన్నికలు వస్తే జగన్ ను ముందే వదిలించుకోవచ్చు. ఎన్నికలకు 6 నెలలు సమయం ఉంది. మూడు నెలల్లో కూడా ఎన్నికలు రావచ్చు. వస్తే మంచిదే. రైతులకు అన్నదాత పథకం కింద ఏడాదికి రూ.20,000 ఇస్తాను. బీసీలు, పేదలు ఉండే జిల్లా. బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకువస్తా. బీసీల రుణం తీర్చుకునే బాధ్యత నాది. తాగడానికి ఉచితంగా మంచినీరు సరఫరా చేస్తాం. పీ 4 విధానంతో రాష్ట్రంలో పేదరికం లేని సమాజం నిర్మిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## అనంతపురంలో అన్ని సీట్లూ మనవే

అనంతపురంలో 14 సీట్లకు 14 సీట్లు గెలవబోతున్నాం. నియోజవకర్గంలో భైరివాని తిప్ప ప్రాజెక్టు పూర్తి కావాలి అంటే టీడీపీ గెలవాలి. ప్రాజెక్టు పూర్తి చేసే బాధ్యత టీడీపీ తీసుకుంటుంది. ఉంతకల్లు ప్రాజెక్టు పనులు కూడా ఈ ప్రభుత్వం ముందుకు తీసుకువెళ్లలేదు. ఉంతకల్లు రిజర్వాయరుపై 2021 జులై 8న రాయదుర్గంలో సీఎం జగన్ ఇచ్చిన హామీ గాలికి కొట్టుకుపోయింది. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉంతకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయరును నిర్మిస్తామని హామీ ఇస్తున్నాను. గుమ్మఘట్ట మండలం గోనబావిలో రూ.24 కోట్లతో బీసీ బాలిక ఆశ్రమ పాఠశాల నిర్మాణం మొదలు పెడితే దానిని పూర్తి చేయలేకపోయారు. రాయదుర్గంలో బాలికల జూనియర్ కళాశాలకు స్థలం ఇచ్చి నిధులు మంజూరు చేస్తే ఈ చేతకాని ఎమ్మెల్యే నేటికీ భవనాలు సమకూర్చలేదు. డి.హీరేహాల్ లో ప్రభుత్వం జూనియర్ కళాశాల మంజూరైనా భవన నిర్మాణం పూర్తి చేయలేదు. మాల్యం బ్రాంచ్ కాలవ, అవుల దట్ల బ్రాంచ్ కెనాల్ పనులు పూర్తి అయ్యి ఉంటే దాదాపు 37 వేల ఎకరాలకు సాగునీరు అందేది. వాటినీ అటకెక్కించారు. వేదవతి, హగరి నదుల్లో నాలుగు చోట్ల సబ్ సర్ఫేస్. సర్ఫేస్ డ్యాంలు తలపెట్టాం. భూపసముద్రం వద్ద సబ్ సర్ఫేస్ డ్యాం పనులకు వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా రాజేంద్రసింగ్ తో భూమిపూజ కూడా చేయించాం. వాటినీ ఆపేశారని చంద్రబాబు విమర్శించారు.

## ఎమ్మెల్యే అవినీతి బయటపెడతా

రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పెద్ద కేటుగాడు. అతని అవినీతి బయటపెడతా. వేదవతి, హగరి నదుల నుండి పక్క రాష్ట్రానికి ఇసుక తరలిస్తున్నారు. ఇటునుంచి ఇసుక అక్రమంగా తరలించి...అటునుంచి అక్రమ మద్యం తెస్తున్నారు. చిన్న చిన్న క్వారీల నుంచి చిన్న పరిశ్రమల వరకు ఏది నడపాలన్నా ఎమ్మెల్యేకు కప్పం కట్టాల్సిందే. 48 క్వారీలను బెదిరించి స్వాధీనం చేసుకున్నారు. ఇది వీళ్ల అబ్బ సొమ్మా. బొమ్మనహాల్ మండలం నేమకల్లులో ఎమ్మెల్యే అక్రమంగా క్వారీ పనులు చేస్తున్నాడు. దీంతో మైనింగ్ అధికారులు రూ.రెండు కోట్ల పెనాల్టీ విధించారు. దాన్ని చివరికి సెట్ చేసుకున్నారు. ఓబులాపురం దోపిడీకి కాపు కాసే వ్యక్తి ఈ కాపు రామచంద్రారెడ్డి. గనులు, క్వారీల అక్రమాల్లో ఎమ్మెల్యేకు విశేష అనుభవం ఉంది. దీంతో కుటుంబ సభ్యులు, గుమస్తాల పేరిట క్వారీ లీజులు పొంది అక్రమ మైనింగ్ సాగిస్తున్నాడు. ఇతరుల క్వారీలకు అనుమతులు రాకుండా ఒక్కడే మాఫియా నడుపుతున్నాడు. ఇసుక, అక్రమ మైనింగ్, గ్రానైట్ కంపెనీ లు, లే అవుట్ యజమానుల నుంచి కమిషన్ లు, సెటిల్మెంట్లు, వసూళ్ల ద్వారా ఎమ్మెల్యే బాగా బలిసిపోయాడు. చివరికి హెచ్ఎల్ సీ కాలువకు మోటార్లు వేసుకున్న రైతుల నుంచి కూడా వసూళ్లకు పాల్పడ్డ గనుడు ఈ ఎమ్మెల్యే. రైతుల నుంచి కూడా రూ.5 వేలు రూ.7 వేలు వసూలు చేశాడని చంద్రబాబు దుయ్యబట్టారు.

## నాపై దాడి చేసి నా పైనే హత్యాయత్నం కేసు పెట్టారు

నేను చిత్తూరు జిల్లా పర్యటనకు వెళితే నాపై దాడి చేసి....తిరిగి నాపైనే హత్యాయత్నం కేసుపెట్టారు. పోలీస్ స్టేషన్ లో లొంగిపోయిన పుంగనూరు టీడీపీ ఇన్‌చార్జి చల్లా బాబుతో తప్పుడు అంగీకార పత్రం పై సంతకం చేయాలని ఒత్తిడి తెచ్చారు. అంగళ్లలో నా సూచనల మేరకే దాడి చేశాం అని రాసి సంతకం పెట్టమన్నారని చంద్రబాబు విమర్శించారు.

# యువగళం-జనవాణి
# 205వ రోజు




## 05-09-2023

**బేతపూడి, భీమవరం అసెంబ్లీ నియోజకవర్గం (పశ్చిమగోదావరి జిల్లా).**

**5కోట్ల ప్రజల ఆశలవారధి యువగళం...పేటిఎం బ్యాచ్ లతో అడ్డుకోలేరు!**

ఈరోజు భీమవరం శివారు క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభించాను. యువగళానికి కనీవినీ ఎరుగని రీతిలో లభించిన స్పందన చూసిన వైసిపి కిరాయి మూకలు భీమవరం రూరల్ గునుపూడిలో మరోమారు రెచ్చిపోయాయి. పోలీసుల సమక్షంలోనే యువగళంపై రాళ్లదాడికి తెగబడగా, ఓ కానిస్టేబుల్ కు సైతం తలపై తీవ్ర గాయమైంది. ఈ సందర్భంగా వైసిపి పేటిఎం బ్యాచ్ కు నేను చెప్పేది ఒక్కటే. జగన్మోహన్ రెడ్డి అరాచకపాలనలో బాధితులుగా మారిన 5కోట్లమంది ప్రజల మద్దతుతో 205రోజులుగా యువగళం అప్రతిహతంగా సాగుతోంది. ప్రజాభీష్టాన్ని గౌరవించి సాగనిస్తే పాదయాత్ర...లేకపోతే దండయాత్రే. మార్గమధ్యలో భీమవరానికి చెందిన శకుంతల తమ ఆవేదనను చెబుతూ... మేము 38వ వార్డులో డీమార్ట్ ఎదురుగా ఉన్న స్థలంలో నివాసం ఉండేవాళ్లం. మేము రొయ్యలు లోడు ఎత్తడానికి కూలీ పనికి వెళ్లగా మాకు తెలియకుండానే ఇళ్లు కూల్చేశారు. సమాచారం తెలుసుకుని వచ్చేసరికి నామరూపాల్లేకుండా చేశారు. పక్కింటి వాళ్లు బట్టలు, టీవీ, కొన్ని వస్తువులు పక్కకు తీసిపెట్టారు. రెక్కలకష్టంతో నిర్మించుకున్న రేకులషెడ్డును ధ్వంసం చేశారు. ప్రస్తుతం అద్దె ఇంట్లో ఉంటున్నామని కన్నీళ్ల పర్యంతమైంది. అదే ప్రాంతానికి చెందిన సుబ్బలక్ష్మి అనే మరో అక్క మాట్లాడుతూ... గత ఎన్నికల సమయంలో గ్రంధి శ్రీనివాస్ మా వద్దకు వచ్చినప్పుడు పట్టాలడిగితే గెలిపిస్తే ఇస్తానని హామీ ఇచ్చారు. పట్టాలు ఇవ్వకపోగా కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా ఇళ్లు కూల్చేశారు. కాళ్లవేళ్ల పడినా వినిపించుకోకుండా పోలీసులతో కొట్టించి లాగేశారని బాధపడింది. రాష్ట్రంలో జగన్ నేతృత్వాన తాలిబాన్ తరహా పాలన సాగుతోంది. బాధిత ప్రజలంతా తిరగబడి ఈ అరాచక ప్రభుత్వాన్ని తరిమేరోజులు దగ్గర్లోనే ఉన్నాయి.

పాదయాత్ర దారిలో గునుపూడికి చెందిన రామలక్ష్మి తమ కష్టాలను తెలియజేస్తూ... రెండేళ్ల క్రితం పనికి వెళ్లి వస్తుండగా, ఆటో వెనుక నుండి కిందపడి మోకాలు దెబ్బ తగిలింది. ఆసుపత్రిలో పరీక్షలు చేయిస్తే ఆపరేషన్ చేయాలి, రూ.3లక్షలు దాకా ఖర్చు అవుతుందని చెప్పారు. ఆరోగ్యశ్రీలో చేయమని అడిగితే ఈ వైద్యం ఆ పథకం పరిధిలోకి రాదన్నారు. అంత డబ్బు ఖర్చుపెట్టే స్థోమతలేక నొప్పి భరిస్తూనే కాలం వెళ్లదీస్తున్నానని చెప్పింది. భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన కళ్యాణ్ మాట్లాడుతూ... మున్సిపల్ ఆఫీసులో అటెండర్ ఉద్యోగాలను ఔట్ సోర్సింగ్ పద్ధతిలో భర్తీచేశారు. వైసిపి నాయకులు ఒక్కో పోస్టుకు లక్షలు తీసుకుని వారికి అనుకూలంగా ఉన్న వారికి ఇచ్చుకున్నారు. ఇదివరకెప్పుడూ ఇంత దారుణమైన పరిస్థితులు లేవని వాపోయాడు. గ్రూప్-1 వంటి కీలకమైన పోస్టులనే అమ్మకానికి పెట్టిన చరిత్ర జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానిది. అధికారంలోకి వచ్చిన వెంటనే 2.30లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తానని చెప్పిన మాటతప్పి మడమతిప్పాడు. జగన్మోసానికి గురైన రాష్ట్రంలో లక్షలాది యువత నేడు తీవ్ర నిరాశనిస్పృహల్లో కొట్టుమిట్టాడుతున్నారు.

భీమవరంలో కొందరు స్థానికులు ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అవినీతి చిట్టాను నాకు అందజేశారు. ఈయన ఎంత ఘనుడంటే భీమవరంలో రూ.52కోట్ల విలువచేసే ఓ భూమిని కబ్జా చేశాడంటూ సొంతపార్టీనేతలే ఈయనపై సిఎంకు ఫిర్యాదు చేశారు. భీమవరం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకును దివాలా తీయించాడు. పేదలకు ఇళ్లస్థలాల పేరుతో తక్కువ ధరకు భూములు కొని అధిక ధరకు ప్రభుత్వానికి అంటగట్టి కోట్లు కొట్టేశాడు. పేదలకు ఇప్పటివరకు ఇళ్లు కట్టలేదు కానీ ఆ సొమ్ముతో విలాసవంతమైన భవనం నిర్మించుకున్నాడు. భీమవరం మండలం గొల్లవానితిప్ప, దొంగపిండి ప్రాంతాల్లో వందల ఎకరాల అసైన్డ్ భూముల్లో అక్రమంగా అక్వా చెరువులు తవ్వి కోట్లు కొల్లగొట్టాడు. నియోజకవర్గంలో ఇష్టారాజ్యంగా మట్టితవ్వకాలు చేసి పెద్దఎత్తున అవినీతికి పాల్పడ్డాడు. భీమవరం పట్టణాన్ని ఆనుకుని ఉన్న పలు గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా బినామీల పేర్లతో వెంచర్లు వేసి వందల కోట్లు సంపాదించాడు. భూదందాలను బయటపెట్టిన సొంతపార్టీ నాయకులపై కూడా కేసులు బనాయించాడు. శాసనసభ్యుడిగా ఎన్నికైన 51నెలల్లో అక్రమార్జనపై తప్ప ప్రజాసమస్యలపై దృష్టిపెట్టిన దాఖలాలు లేవు. నియోజకవర్గ పరిధిలో రోడ్లు చెరువులను తలపిస్తున్నా ఈయనకు ఏ మాత్రం పట్టడం లేదు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో 8250 టిడ్కో గృహాలను నిర్మాణం చేపట్టగా, చివరిదశలో ఉన్న వాటిని పూర్తిచేసి లబ్ధిదారులకు ఇప్పటివరకు అందించలేకపోయాడు. ఇటువంటి అవినీతిపరులు, అసమర్థుల చర్యలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టడానికే నేను యువగళం పాదయాత్ర ప్రారంభించాను... ప్రజలంతా నాతో గొంతు కలపండి.

Yours
Nara Lokesh

## యువగళం పాదయాత్ర షెడ్యూల్

| ఇప్పటి వరకు నడిచిన దూరం: | మంగళవారం నడిచిన దూరం: | 206వ రోజు బుధవారం |
| --- | --- | --- |
| 2800.7 కి.మీ. | 12.5 కి.మీ. | నర్సాపురం అసెంబ్లీ నియోజకవర్గం |

**ఉదయం**

8.00 – బేతపూడి క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభం.
9.30 – పెదగరువు వద్ద స్థానికులతో మాటామంతీ.
11.00 – వెంప సెంటర్ లో స్థానికులతో మాటామంతీ.
11.05 – వెంప గ్రామంలో భోజన విరామం.

**సాయంత్రం**

3.00 – వెంపలో క్షత్రియ సామాజికవర్గీయులతో ముఖాముఖి.
4.00 – వెంప నుంచి పాదయాత్ర కొనసాగింపు.
4.20 – పాదయాత్ర 2800 కి.మీ.లకు చేరుకున్న సందర్భంగా శిలాఫలకం ఆవిష్కరణ.
4.35 – పాదయాత్ర నర్సాపురం అసెంబ్లీ నియోజకర్గంలోకి ప్రవేశం.
5.05 – శేరిపాలెం వద్ద స్థానికులతో మాటామంతీ.
5.50 – నక్కవారిపాలెంలో ఎస్సీ సామాజికవర్గీయులతో సమావేశం.
6.35 – ఎన్టీఆర్ గొల్లగూడెంలో స్థానికులతో మాటామంతీ.
6.50 – మొగల్తూరు గాంధీ విగ్రహం వద్ద స్థానికులతో సమావేశం.
7.05 – మొగల్తూరు స్టార్ట్ పాయింట్ వద్ద కాపు సామాజికవర్గీయులతో భేటీ.
7.35 – మొగల్తూరు అంబేద్కర్ విగ్రహం వద్ద స్థానికులతో సమావేశం.
8.35 – సీతారాంపురంలో స్థానికులతో మాటామంతీ.
9.35 – సీతారాంపురం విడిది కేంద్రంలో బస.

## కుక్క కాటుకు చెప్పు దెబ్బ

### మంచే చేసివుంటే

- మోసం చేయకుండా
  మంచే చేసివుంటే
  ప్రతిపక్షాల పొత్తులపై భయమెందుకు?
- తొంభై శాతం హామీలు
  అమలు చేసివుంటే
  మానభంగ ప్రచారాలెందుకు?
- నవరత్నాలు
  తేనె పూసిన కత్తులు కాకుంటే
  దొంగ ఓట్ల కుట్రలెందుకు?
- నువ్వు చెప్పేవన్నీ
  అంకెల గారడీలు కాకుంటే
  కుల,మత, ప్రాంతీయ చిచ్చెందుకు?
- మంచన తప్పు
  మంచన్నది మీ డి.ఎన్.ఏలో ఎక్కడుంది?
- హత్యలు లూటీలతోనే లక్షల కోట్లకు
  అధిపతయ్యారన్న నిజం తేటతెల్ల మౌతుంది
  ఇంకానా? ఇకపై నమ్మరు
  మీ నంగనాచి మాటలు జనం



### స్టూడియో నిర్మాణం

1976లో రామకృష్ణా స్టూడియో పేరుతో హైదరాబాద్‌లోని నాచారంలో సినిమా స్టూడియో నిర్మించారు అన్న ఎన్.టి.ఆర్.

– టి.డి.జనార్ధన్

శతవసంతాల యుగపురుషునికి నీరాజనం

### మన చంద్రన్న
అభివృద్ధి, సంక్షేమ విజనరీ





### వైద్య విద్య

రాష్ట్రంలో వైద్య విద్య అభివృద్ధి కోసం 16 వైద్య కళాశాలలు, 14 దంత వైద్య కళాశాలలు ఏర్పాటు చేశారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్

### అన్నదాతల సంక్షేమానికి ఇచ్చిన హామీలు ఏమయ్యాయి పులివెందుల పులకేశి?

200 99% హామీల అమలు అంటే ఇదేనా?




నేడు

నాలుగేళ్ల పాలనలో
3 వేలకు పైగా రైతులు
ఆత్మహత్యలకు పాల్పడ్డారు.
10% మందికి కూడా అందని
రూ.7 లక్షల పరిహారం

ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రైతులను మోసం చేసిన జగన్‌రెడ్డి

చైతన్యరథం

# ఎన్టీఆర్ ఒక మహాశక్తి: చంద్రబాబు

**సినీ రంగంలో ఆయన పోషించిన పాత్రలు చేయాలంటే తిరిగి ఆయన పుడితేనే సాధ్యమని వ్యాఖ్య**

**బళ్లారిలో స్థానిక తెలుగు ప్రజలు ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన టీడీపీ అధినేత**



బళ్లారి: ఎన్టీఆర్ భారతదేశ సంపద.. ఒక మహాశక్తి.. గొప్ప వ్యవస్థ.. అని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కొనియాడారు. కర్ణాటక రాష్ట్రం బళ్లారిలో స్థానిక తెలుగు ప్రజలు ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని మంగళవారం చంద్రబాబు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇక్కడ మీ ఉత్సాహంచూస్తుంటే ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నానా.. బళ్లారిలో ఉన్నానా అన్న సందేహం కలుగుతోందన్నారు. నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా విగ్రహం ఏర్పాటు చేయడం ఆనందించాల్సిన విషయం. ఎన్టీ రామారావు భారతదేశ కీర్తి..తెలుగువారి సంపద. మనం ఇప్పుడు చెప్పుకునే ఆహార భద్రత పథకాన్ని నాడే తీసుకొచ్చిన మహానుభావుడు. అదీ ఆయన ఆలోచన.. విశిష్టత. ఎన్టీఆర్ ఒక మహాశక్తి, ఒక గొప్ప వ్యవస్థ. ఒక్కసారి ఎన్టీఆర్ విగ్రహం చూసి ఏ సంకల్పం చేసినా అది కచ్చితంగా జయప్రదం అవుతుంది. సినీ రంగంలో ఆయన పోషించిన పాత్రలు ఎవరూ చేయలేరు. మరలా ఆయనే పుడితే తప్ప, అది సాధ్యం కాదు. రాముడు, భీముడు, కృష్ణుడు ఇలా ఏ పాత్ర అయినా దానిలో జీవించి, ప్రజల హృదయాల్లో నిలిచారు.రాజకీయాల్లోకి రావాలనుకొని ఆయన రాలేదు. తెలుగువారి ఆత్మగౌరవం దెబ్బతిన్నప్పుడు మనసు చలించి, తెలుగువాళ్లకు జరిగిన అగౌరవం, అవమానంపై కలత చెంది రాజకీయాల్లో అడుగుపెట్టారు. తెలుగుజాతి ఉన్నంతవరకు తెలుగువారి గుండెల్లో నిలిచే ఏకైక నాయకుడు నందమూరి తారకరామారావు. అలాంటి మహనీయుని విగ్రహం ఏర్పాటు చేసిన వారిని ప్రత్యేకంగా అభినందిస్తూ, కార్యక్రమానికి విచ్చేసిన స్థానిక నేతలు, అభిమానులను హృదయపూర్వకంగా అభినందిస్తున్నా అని చంద్రబాబు నాయుడు అన్నారు. బళ్ళారి కమ్మ సంఘం ఆధ్వర్యంలో కమ్మ భవన్ లో ఈ విగ్రహ ఏర్పాటు జరిగింది.



## రైతులకు అండగా ఉంటా: చంద్రబాబు

- అనంతపురం జిల్లాను ఆదుకుంటానని హామీ
- రాయదుర్గం నియోజకవర్గం పల్లేపల్లి గ్రామంలో వేరుశనగ రైతులతో టీడీపీ అధినేత ముఖాముఖి
- వేరుశనగ పంటను పరిశీలించి, రైతుల సమస్యలు తెలుసుకున్న చంద్రబాబు
- రైతు వ్యతిరేక ప్రభుత్వంలో అన్నీ కష్టాలేనని విమర్శ



అనంతపురం: ఈ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం, తమ హయాంలో అనంతపురం జిల్లా రైతులకు అందించిన అనేక పథకాలు, సబ్సిడీలు ఎత్తేశారని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు విమర్శించారు. రైతులకు అండగా ఉంటానని, అనంతపురం జిల్లాను ఆదుకునే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. మంగళవారం అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం పల్లేపల్లి గ్రామంలో వేరుశనగ పంటను పరిశీలించి, రైతులతో చంద్రబాబు ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగ పైరు పరిశీలించాను.. పల్లెపల్లిలో రైతుల కష్టాలు, బాధలు చూశాను.. వేరుశనగ పంట మొత్తం ఎండిపోయింది.. ఖరీఫ్ లో వేసిన వేరుశనగ పైరు మొత్తం చేతికందకుండా పోవడంతో పరిస్థితి చాలా దారుణంగా ఉందన్నారు.

ఉమ్మడి అనంతపురం రైతాంగం ఎక్కువగా ఆధారపడే పంట వేరుశనగే. ఆ పంటకు గిట్టుబాటు ధర ఉంటేనే ఇక్కడి రైతులు నిలదొక్కుకోగలరు. నాలుగేళ్లుగా ఈ ముఖ్యమంత్రి వ్యవసాయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశాడు. టీడీపీ ప్రభుత్వంలో అనంతపురం జిల్లాను ప్రత్యేకంగా తీసుకొని, వేరుశనగ పంటకు ఇన్‌పుట్ సబ్సిడీ అందించాం. పంటనష్టం వచ్చినప్పుడు పరిహారం కింద ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి వేరుశనగ రైతుల్ని ఆదుకున్నాం. ఒకే సంవత్సరంలో ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు, పంటల బీమా సాయం కూడా అందించామని చంద్రబాబు చెప్పారు.

జిల్లాలో తక్కువ వర్షపాతం నమోదవుతుంది. రాయదుర్గంలో మరీ ఇబ్బందిగా ఉంటుంది. ఈ ప్రాంతం ఎడారి అవ్వకుండా టీడీపీ హయాంలో అనేక చర్యలు తీసుకున్నాం. భైరవాని తిప్ప ప్రాజెక్ట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. రూ.970 కోట్లు ఖర్చవుతుందంటే, అందుకు సరిపడా నిధులు కేటాయించి, 18 కిలోమీటర్ల మేర కాలువలు కూడా తవ్వించాం. టీడీపీ ప్రభుత్వం మరోసారి వచ్చి ఉంటే 2020 నాటికి ప్రాజెక్ట్ పూర్తయ్యేది. దుర్మార్గపు ప్రభుత్వం రావడంతో ప్రాజెక్ట్ మొత్తం ఎత్తిపోయింది. ఈ జిల్లాకు హంద్రీనీవాతో నీళ్లు వచ్చాయి. ఎన్టీఆర్ ఆ ప్రాజెక్ట్ ప్రారంభిస్తే, నేను వచ్చాక దాన్ని పూర్తిచేశాను. అలానే మారాల, జీడిపల్లి, చెర్లోపల్లి, గొల్లపల్లి రిజర్వాయర్లు నిర్మించింది టీడీపీ హయాంలోనే అని స్పష్టం చేశారు.



ఇక్కడ నీటి వసతి తక్కువనే బిందు సేద్యం, తుంపర సేద్యంతో సాగు చేపట్టేలా చేశాను. తక్కువ నీటితో ఎక్కువ పంట పండించడానికి ఆ విధానమే సరైంది. బిందు సేద్యం, తుంపర సేద్యం పరికరాలపై 90శాతం సబ్సిడీ అందించాం. రైతులు ఎక్కువగా దానిపై ఆధారపడి వ్యవసాయం చేసేలా చేశాం. అలాంటి పద్ధతుల్ని కూడా ఈ ప్రభుత్వం పూర్తిగా పక్కన పెట్టేసింది. రైతులకు టీడీపీ ప్రభుత్వం అందించిన అనేక రాయితీలు తీసేశారు. గిట్టుబాటు ధర ఇవ్వడంలేదు. రైతులు తీసుకునే రుణాలపై 7శాతం వడ్డీ వేస్తున్నారు. ఈ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని దుయ్యబట్టారు.

మీ కష్టాలు కళ్లారా చూశాను. అనంతపురం జిల్లాను ఆదుకొనే బాధ్యత తీసుకుంటాను. రైతులకు అండగా నిలుస్తాను. వేరుశనగ రైతులతో పాటు మిగతా పంటలు వేసే రైతుల్ని కూడా ఆదుకునే బాధ్యత తీసుకుంటానని భరోసా ఇచ్చారు.

చంద్రబాబు ఎదుట సమస్యలు ఏకరువు పెట్టిన రైతులు విత్తనాలు, ఎరువులు, మందులు కొనే పరిస్థితి లేదని, అన్నింటి ధరలు విపరీతంగా పెరిగాయని, వాటిలో కూడా కల్తీలు ఎక్కువయ్యాయని, పంట నష్టానికి పరిహారంగా ప్రభుత్వం నుంచి పంటల బీమా కూడా అందడం లేదని, సరైన ధర లభించడంలేదని చంద్రబాబుతో రైతులు మొరపెట్టుకున్నారు. టీడీపీ హయాంలో రైతులకు వడ్డీలేని రుణాలు అందేవని ఇప్పుడు 7శాతం వడ్డీ వేస్తున్నారని చెప్పారు. డ్రిప్ ఇరిగేషన్ విధానం మరలా అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. జగన్ రెడ్డి వచ్చినప్పటినుంచీ విద్యుత్ కష్టాలు మొదలయ్యాయని, విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచారని రాయదుర్గంలో ఎండలు అధికమని, అందుకు తగినట్టుగా నీటివసతి లేదని మొరపెట్టుకున్నారు. ఎన్నో ఏళ్లుగా సరైన పంటలు వేయక, వేసిన పంటలకు గిట్టుబాటుధర లేక, అప్పులు పెరగడంతో ఆత్మహత్యలు ఎక్కువయ్యాయని చంద్రబాబు ఎదుట కన్నీటి పర్యంతమయ్యారు. టీడీపీ ప్రభుత్వం రాగానే రైతులకు అండగా నిలిచి, తమ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని చంద్రబాబుని కోరారు.

## నేరచరితులు సమాజానికి శ్రీరంగ నీతులు బోధించడమా?

- నాలుగున్నరేళ్లలో నాలుగు లక్షలకోట్ల ప్రజాధనాన్ని దిగమింగిన ఘనుడు జగన్‌రెడ్డి
- గత ప్రభుత్వంలో అవినీతి జరిగిందని ఆరోపణలు చెయ్యడం సిగ్గుచేటు : మన్నవ మోహనకృష్ణ



గుంటూరు (చైతన్యరథం): అవినీతి, అరాచకం, అవకాశవాదం, శవరాజకీయాలు, కుట్రలు, కుతంత్రాలు తప్ప ఎటువంటి ప్రజా సిద్ధాంతం లేకుండా అబద్దాలతో పార్టీని స్థాపించిన జగన్‌రెడ్డి... శవ రాజకీయాలతో రాజ్యం ఏలుతున్నారని, తన దోపిడీ లక్షణాన్ని ఎదుటివారికి అంటగట్టడం అతని నైజమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవమోహనకృష్ణ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నాలుగున్నరేళ్లలో నాలుగు లక్షలకోట్ల ప్రజాధనాన్ని దిగమింగిన జగన్‌రెడ్డి... గత ప్రభుత్వంలో అవినీతి జరిగింది అంటూ ఆరోపణలు చెయ్యడం సిగ్గుచేటు అన్నారు. దేశంలో వున్న 30 మంది ముఖ్యమంత్రులలో శ్రీమంత ముఖ్యమంత్రిగా నిలిచిన జగన్... దెయ్యాలు వేదాలు వల్లించినట్లు, అవినీతి పరులు, నేరచరితులు సమాజానికి శ్రీరంగ నీతులు బోధించడం అంటే మన ప్రజాస్వామ్య దౌర్భాగ్యం కాకపోతే మరేమిటి? అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వంలో సీఎం జగన్ నుంచి కిందస్థాయి నేత వరకు ల్యాండ్, శ్యాండ్, మైన్, వైన్, డ్రగ్స్ మాఫియాతో ఇష్టానుసారంగా దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఈ మేరకు గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గత ఎన్నికల ముందు జగన్‌రెడ్డి చెప్పినా అబద్దాలను ప్రజలు నమ్మారని, ఇప్పుడు మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు మరోసారి చంద్రబాబు, లోకేష్‌లపై వైసీపీ నేతలు, నీలి మీడియా పసలేని ఆరోపణలు చేస్తూ ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో గెలిచేందుకు ఎన్ని అబద్దాలు చెప్పినా ఇకపై జనం నమ్మరనే విషయాన్ని వైసీపీ నేతలు గుర్తుపెట్టుకోవాలన్నారు. టీడీపీ హయాంలో ప్రతి పనిలోనూ చంద్రబాబుకు అడ్డగోలుగా ముడుపులు ముట్టాయని... ఆరోపిస్తున్న అధికార పార్టీ నేతలు... నాలుగున్నరేళ్లుగా చర్య తీసుకోకుండగా ఏ గుడ్డి గుర్రాలకు పళ్ళు తోముతున్నారో చెప్పాలన్నారు. భారతదేశంలో అత్యంత అవినీతి చక్రవర్తిగా చరిత్రకెక్కిన ఘనత జగన్ రెడ్డిదేనని, 2004 ముందు జగన్ ఆస్తులు ఎన్ని? 2009 తర్వాత ఆస్తులు ఎన్ని? ఇన్ని ఆస్తులు ఇంత తక్కువ సమయంలో సంపాదించడం ఎలా సాధ్యమైంది? 2003-2004లో జగన్ చెల్లించిన ఆదాయపు పన్ను రూ.3 లక్షల లోపు. 2010-2011 నాటికి వార్షిక ఆదాయం రూ. 500 కోట్లుగా లెక్కగట్టి ఆరు నెలలకు రూ 84 కోట్లు పన్ను చెల్లించేంతగా నడమంత్రపు సిరి పోగుపడటానికి ఏ ఐడియా కారణమో నేటి యువతకి చెప్పగలరా? అని నిలదీశారు. అధికారాన్ని పెట్టుబడిగా, రాష్ట్ర ప్రయోజనాలు నెలకూల్చి ఆ శిధిలాలమీదే వ్యాపార సామ్రాజ్యాలు నిర్మించిన జగన్‌రెడ్డి... గత తెలుగుదేశం ప్రభుత్వం విధాన నిర్ణయాలపై సిట్ వేసి దర్యాప్తు చేస్తామనడం, అరెస్టులు ఉంటాయని అనడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రాన్ని నిలువుదోపిడి చేసిన ఆర్థిక నేరస్థులు చెప్పే నీతులు వినడానికి ప్రజలు సిద్ధంగా లేరనే విషయాన్ని గుర్తుంచుకోవాలని మన్నవ మోహనకృష్ణ హితవు పలికారు.

# పండుగ పూట కూడా పచ్చడి మెతుకులేనా?

## ఉపాధ్యాయులకు జీతాలు వేయకపోవటాన్ని తప్పుబట్టిన అచ్చెన్నాయుడు

## టీచర్లచే మద్యాన్ని అమ్మించిన నీచ చరిత్ర జగన్ రెడ్డిదని విమర్శ



అమరావతి: గురుపూజోత్సవం రోజున కూడా ఉపాధ్యాయులకు జీతాలు వేయకుండా జగన్‌రెడ్డి ప్రభుత్వం వారిపై కక్ష పూరితంగా వ్యవహరిస్తోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. తల్లిదండ్రుల తరువాత అంతటి స్థానం గురువులకు దక్కిందంటే సమాజంలో వారికి ఎంతటి గౌరవం ఉందో అర్ధమవుతుందని మంగళవారం ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కాని మన రాష్ట్రంలో విద్యను బోధించే ఉపాధ్యాయులంటే జగన్ రెడ్డికి లెక్కలేదు. దాదాపు 30వేల మంది ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వకుండా గురుపూజోత్సవం రోజున పచ్చడి మెతుకులు తినాలని జగన్ రెడ్డి శాసిస్తున్నారు. రికార్డు స్థాయిలో టీచర్ల పోస్టులు బదిలీ చేశామని గొప్పలు చెప్పుకునే నాయకులకు నేడు జీతాలపై మాట్లాడే దమ్ముందా? సీపీఎస్ ఉద్యమం చేశారని బైండోవర్ కేసులు, బాండ్లు వంటివి పెట్టారు. 2022, సెప్టెంబర్ 1న ఉపాధ్యాయులు తలపెట్టిన ఉద్యమాన్ని జగన్ రెడ్డి అణగతొక్కారు. ప్రతీ ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని హామీ ఇచ్చి ఒక్క డీఎస్సీ కూడా పెట్టలేదు. దాదాపు 50వేల ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయలేదు. ఉపాధ్యాయ పోస్టులు పెంచబోమని చెప్పి ప్రపంచ బ్యాంక్ నుంచి రూ.1,882 కోట్లు అప్పు తెచ్చుకున్నారు. బైజూస్, సీబీఎస్ఈ, టోఫెల్ అంటూ ముందస్తు ప్రణాళికలు లేకుండా పాఠశాల విద్యను ప్రయోగశాలగా మార్చేశారు. ఉపాధ్యాయులచే లిక్కర్ అమ్మించిన నీచ చరిత్ర జగన్ రెడ్డికే దక్కిందని ఆ ప్రకటనలో అచ్చెన్నాయుడు విమర్శించారు.

### పుక్కళ్ల సత్తిబాబు మరణం బాధాకరం: అచ్చెన్నాయుడు

రాజమండ్రి రూరల్ నియోజక వర్గం, ధవళేశ్వరం పంచాయితీ గ్రామ కమిటీ అధ్యక్షుడు, టీడీపీ బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పుక్కళ్ల సత్తిబాబు మరణం బాధాకరమని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింరాపు అచ్చెన్నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. పార్టీకి సిన్సియర్ కార్యకర్తగా దాదాపు 40 ఏళ్లుగా పార్టీతో నడిచిన సత్తిబాబు లాంటి వ్యక్తుల్ని కోల్పోవడం తీరనిలోటు. గత కొంత కాలంగా లివర్ సమస్యతో బాధపడుతూ రాత్రి తుదిశ్వాస విడిచినట్లు తెలిసింది. ఆయన మరణానికి తెలుగుదేశం పార్టీ తరపున ఘన నివాళులర్పిస్తున్నాం. వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు.

# తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా గురుపూజోత్సవ కార్యక్రమం



అమరావతి: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి కార్యక్రమాన్ని మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో పార్టీ నాయకులు, టీచర్లు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భారత రెండవ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా జరుపుకుంటారన్నారు. విద్యాబుద్ధులు నేర్పించి.. అజ్ఞానపు చీకట్లను తొలగించే గురువులను గౌరవించుకునే బాధ్యత ప్రతి ఒక్క విద్యార్థిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి, శాసనమండలి సభ్యుడు అశోక్ బాబు, టీడీపీ హెచ్ఆర్డీ ఛైర్మన్ బుర్ల రామాంజనేయులు, కార్యనిర్వాహక కార్యదర్శి బొద్దులూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్, రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, ఆహ్వాన కమిటీ సభ్యులు హసన బాషాతో పాటు పార్టీ నాయకులు పేరయ్య, దేవినేని శంకర్ నాయుడు, మునిరత్నం, సాహెబ్, టీడీపీ ఎంపవర్ మెంట్ టీచర్లు యామిని, భాను, భవాని, ఉమా, శ్రీనివాస చారి, వెంకట సుధీర్, శ్రీను, అధికారితో పాటు విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ఐ పోస్టుల మెయిన్ పరీక్షలకు కనీసం రెండు నెలల సమయం ఇవ్వాలి

### - లేఖలో డీజీపీని కోరిన లోకేష్

అమరావతి: ఎస్ఐ పోస్టుల భర్తీకి సంబంధించిన మెయిన్ పరీక్షలకు కనీసం రెండు నెలల సమయం ఇవ్వాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ డిమాండ్ చేశారు. ఆ మేరకు మంగళవారం రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డికి లోకేష్ లేఖ రాశారు. ఏటా 6,500 ఉద్యోగాల కల్పన హామీని విస్మరించిన వైకాపా ప్రభుత్వం, గత 4 ఏళ్లుగా నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించటం బాధాకరమన్నారు. ఎన్నికల ఏడాది కాబట్టి అకస్మాత్తుగా నిద్ర మేల్కొని ఎస్సై పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు మార్చి నెలలో నిర్వహించాల్సిన దేహదారుఢ్య పరీక్షలను అసంబద్ధంగా అగస్టు చివరి వారంలో ప్రారంభించారు. సెప్టెంబర్ 24న దేహదారుఢ్య పరీక్షలు ముగుస్తుండగా, మెయిన్ పరీక్షలు అక్టోబర్ 14, 15 తేదీల్లో నిర్వహించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. మెయిన్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఇంత తక్కువ వ్యవధి ఉండడం వల్ల నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. గత తెలుగుదేశం ప్రభుత్వం కూడా మెయిన్స్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు రెండు నెలల సమయం ఇచ్చింది. ఈసారి కూడా మెయిన్స్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు కనీసం రెండు నెలల గడువు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నా. ఎన్నికల ప్రయోజనాల కోసం రాష్ట్ర యువత జీవితాలతో ప్రభుత్వం ఆడుకోవడం సరికాదని లేఖలో లోకేష్ హితవు పలికారు.

# ఉక్రెయిన్ నుంచి వచ్చిన తెలుగు విద్యార్థుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు

### - ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి నారా లోకేష్ లేఖ

అమరావతి: ఉక్రెయిన్ నుంచి వచ్చిన తెలుగు వైద్య విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. వారి పట్ల నిర్లక్ష్యం తగదని మంగళవారం ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి లోకేష్ లేఖ రాశారు. ఉక్రెయిన్‌లోని తెలుగు వైద్య విద్యార్థులు అక్కడి యుద్ధ పరిస్థితులు కారణంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. యుద్ధం ఇంకా కొనసాగుతున్నందున తమ విద్యను కొనసాగించేందుకు చాలా మంది విద్యార్థులు భారత్ నుంచి ఉక్రెయిన్‌కు తిరిగి వెళ్లలేకపోతున్నారు. ఫలితంగా ఈ విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడింది. ఉక్రెయిన్‌కు తిరిగి వెళ్లలేక, మనదేశంలో తమ చదువులు కొనసాగించలేక విద్యార్థుల విలువైన కాలం వృథా అవుతోంది. ఉక్రెయిన్ నుంచి తిరిగి వచ్చిన వైద్య



విద్యార్థులకు వారి వైద్య విద్యను కొనసాగించడానికి ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి. వారికి తగు అవకాశాలు కల్పించటం చాలా ముఖ్యం. ఉక్రెయిన్ నుంచి వచ్చిన విద్యార్థులకు సంబంధిత విద్యా సంస్థల నుంచి సర్టిఫికెట్లను తిరిగి ఇప్పించే చర్యలు తీసుకోవాలని లోకేష్ కోరారు.

# భక్తుల రక్షణకు నడక మార్గంలో పటిష్టమైన కంచె ఏర్పాటు చేయాలి: లోకేష్

అమరావతి: తిరుమల కొండకు నడక మార్గంలో వెళ్లే భక్తులకు పులుల నుండి భక్తుల రక్షణ కోసం నడకమార్గంలో పటిష్టమైన కంచె ఏర్పాటు చెయ్యడమే శాశ్వత పరిష్కారమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అభిప్రాయపడ్డారు. నడకమార్గంలో తిరుమలకు వెళ్లే భక్తులకి కర్రలు ఇవ్వడం, అడ్డమైన నిబంధనలు పెట్టడం లాంటి నిర్ణయాలు కాకుండా నిర్మాణాత్మక ఆలోచన చెయ్యాలని మంగళవారం ఒక ప్రకటనలో టీటీడీ కి లోకేష్ సూచించారు. తిరుమల కొండను బోడి గుండుతో పోల్చిన భూమన కరుణా ' కర్ర రెడ్డి ఆధ్వర్యంలోని టీటీడీ బోర్డు ఈ నిర్ణయం తీసుకోకపోతే టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేసి భక్తులకు రక్షణ కల్పిస్తామని మంగళవారం ఒక ప్రకటనలో లోకేష్ స్పష్టం చేశారు.

# గురువులకు వందనాలు: లోకేష్

అమరావతి: జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులందరికీ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. పూజ్య గురువులు, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా జరుపుకుంటోన్న జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. విద్యతోపాటు వినయం, విజ్ఞానం నేర్పి విద్యార్థులను ఆదర్శ పౌరులుగా తీర్చిదిద్దుతున్న గురువులకి హృదయపూర్వక నమస్కారాలు అని ఒక ప్రకటనలో లోకేష్ పేర్కొన్నారు.

# వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ రద్దు చేయాలి

### - టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య డిమాండ్

అమరావతి: మాజీ ఎంపీ, రాష్ట్ర మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ముందస్తు బెయిల్‌పై ఉన్న ఏ-8 వైఎస్ అవినాష్ రెడ్డి బెయిల్‌ను రద్దు చేసి వెంటనే ఆయనను అరెస్టు చేయాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య డిమాండ్ చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ ఈ కేసులో ఏ 6 ఉదయ్ రెడ్డి, ఏ 7 వైఎస్ భాస్కర్ రెడ్డిల కంటే ఎక్కువగా ఏ 8 అవినాష్ సాక్షులను భయపెట్టగలరు, ప్రభావితం చేయగలరన్నారు. ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలి. తెలంగాణ హైకోర్టులో ఏ6 ముద్దాయి ఉదయ్ రెడ్డి, ఏ 7 ముద్దాయి భాస్కర్ రెడ్డి లకు బెయిల్ ఇవ్వడం కుదరదని న్యాయమూర్తి తేల్చి చెప్పారు. నింది తులకు బెయిల్ ఇస్తే సాక్ష్యులను ప్రభావితం చేయగలరని తీర్పులో పేర్కొన్నారు. నిందితులు ఏపీ సీఎంకు అత్యంత దగ్గరి బంధువులు, రాజకీయంగా బలవంతులైనందున వారు బయట ఉంటే, సాక్షులకు రక్షణ ఉండదు, పారదర్శకంగా విచారణ జరగదు. పారదర్శకతతో కూడిన విచారణ జరగదని బెయిల్ ఇవ్వడానికి తిరస్కరించారు. ఏ 8 అవినాష్ పార్లమెంట్ సభ్యుడు.. బలమైన శక్తి.. రెవెన్యూ, పోలీస్ అధికారులు అవినాష్ చెప్పుచేతల్లో ఉంటారు. సాక్ష్యులను ప్రభావితం చేయగలరు, భయపెట్టగల రని వర్ల పేర్కొన్నారు. అధికారంలో ఉన్న పార్లమెంట్ సభ్యుడికి సాక్ష్యులను ప్రభావితం చేయడం పెద్ద విషయం కాదన్నారు. మొత్తం గవర్నమెంట్ యంత్రాంగం, లా అండ్ ఆర్డర్ వారి చేతుల్లో ఉంది కనుక ఏ 8 ముందస్తు బెయిల్ వెంటనే రద్దు చేయాలి. అవినాష్ రెడ్డిని వెంటనే కష్టడీలోకి తీసుకొని



చెంచల్ గూడ జైలుకు రిమాండ్ కు పంపాలి. సుప్రీం కోర్టులో తక్షణం సీబీఐ పిటిషన్ వేసి అవినాష్ ముందస్తు బెయిల్ రద్దు చేయించాలి. సీబీఐ అధికారుల మీద ప్రైవేటు కేసులు వేసిన ఘనాపాఠీలు ఈ ముద్దాయిలు. వివేకా హత్యకు, తనకు ఎటువంటి సంబంధంలేదని ఇప్పటికి కూడా సీఎం ఒక్క స్టేట్‌మెంట్ కూడా ఇవ్వలేదు. దీన్ని బట్టి సీఎంకు తెలిసే హత్య జరిగివుండొచ్చు. అవినాష్ తల్లి కర్నూలు ఆస్పత్రిలో ఉన్న సమయంలో సీబీఐ సైతం అవినాష్‌ని కష్టడీలోకి తీసుకోలేకపోయింది. గతంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శంకరయ్య సస్పెన్షన్ ఎత్తేశాక 164 సీఆర్ పీసీ వాంగ్మూలం ఇవ్వలేదు. సీబీఐకి అనుగుణంగా ఉండాల్సిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శంకరయ్య వ్యతిరేకంగా మారారు. సీబీఐ అధికారులు తనను ఇబ్బంది పెట్టారని ఎస్పీకి లేఖ రాశారు. సాక్షులు ఇలా మారిపోయే అవకాశాలున్నాయి. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి బాబాయి వివేకానందరెడ్డి అతి ఘోరాతిఘోరంగా గొడ్డలితో చంపబడ్డారు. మొత్తం లా అండ్ ఆర్డర్‌ను ప్రభుత్వం తన చెప్పు చేతుల్లో పెట్టుకొని కూడా సొంత బాబాయి హంతకులకు శిక్ష వేయించలేక పోయారు. ఎవరు చస్తే నాకెందుకు అనే ధోరణిలో జగన్ ఉన్నారు. అసలు కుట్రదారులు ఇంకా కొంతమంది బయట తిరుగుతున్నారు. వారి భరతం పట్టాలి. లోతుకు వెళ్లి విస్తృత స్థాయి కుట్రను వెలికితీయాలని వర్ల రామయ్య కోరారు.



రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని, మన రాష్ట్ర భవిష్యత్తుకి చంద్రబాబే గ్యారంటీ అని టీడీపీ బీసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు వ్యాఖ్యానించారు. మంగళవారం నెల్లూరు సిటీ 47వ డివిజన్ నారాయణరావు పేటలో నిర్వహించిన బాబుష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.








# భీమవరంలో జనసంద్రంగా మారిన యువగళం!

(మొదటి పేజీ తరువాయి)

భవిష్యత్తుకు గ్యారంటీ కరపత్రాలను పంపిణీ చేస్తూ అధికారంలోకి వచ్చాక అమలు చేయబోయే పథకాలను వివరించారు. మరికొద్ది నెలల్లో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి కష్టాలను తొలగిస్తుందని భరోసా ఇచ్చి ముందుకు సాగారు. అగ్నికుల క్షత్రియులు, భవన నిర్మాణ కార్మికులు, బ్రాహ్మణులు, టిడ్కో లబ్ధిదారులు, వివిధ వర్గాల ప్రజలు యువనేతను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. భీమవరం శ్రీరామ ఆటోమొబైల్స్, ప్రకాశం చౌక్, పొట్టిశ్రీరాములు విగ్రహం, ఎన్టీఆర్ విగ్రహం, సోమేశ్వరస్వామి ఆలయం, తాడేరు బ్రిడ్జి, ఇందిరమ్మ కాలనీ, తాడేరు మెయిన్ రోడ్డు, తాడేరు అంబేద్కర్ బొమ్మ మీదుగా బేతపూడి వరకు పాదయాత్ర సాగింది. 205వరోజు యువనేత లోకేష్ 12.5 కి.మీ.ల పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 2800.7 కి.మీ.లు పూర్తయింది. పాదయాత్ర 2800 కి.మీ.లు పూర్తిచేసుకున్న సందర్భంగా బుధవారం వెంపలో యువనేత లోకేష్ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం పాదయాత్ర నర్సాపురం అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించనుంది.















# జనం కష్టాల్లో ఉంటే రూ.12 కోట్లతో జగన్ హాలిడే ట్రిప్!

జగన్ హాలిడే సీఎం... ఆయన వచ్చాక అన్నీ హాలిడేలే!

హాలిడేల దెబ్బకు ఉన్న పరిశ్రమలు బైబై అనడం ఖాయం

వైసీపీ వచ్చాక అమలైంది జగన్ గుంతల పథకం మాత్రమే

ఉభయగోదావరి జిల్లాలు దాటే లోపు మిషన్ గోదావరి ప్రకటిస్తా

బస్టాండు సరిగా కట్టలేని జగన్... బిల్డప్ బాబాయ్ కబుర్లు

యువగళాన్ని అడ్డుకోవడానికి సైకో సైన్యాన్ని పంపాడు

భూములను కొట్టేస్తున్న గజదొంగ ఎమ్మెల్యే శ్రీనివాస్

భీమవరం బహిరంగ సభలో యువనేత నారా లోకేష్



భీమవరం: జగన్ హాలీడే సీఎం. జనం కష్టాల్లో ఉంటే 12 కోట్లు పెట్టి లండన్ హాలిడే ట్రిప్ కు వెళ్లాడు, అటువంటాయన పేదలకి- పెత్తందార్లకి యుద్ధం అని ఫోజులు కొడుతున్నాడు. జగన్ సీఎం అయిన రోజు నుండి రాష్ట్రంలో ప్రజలందరికి హాలిడే ఇచ్చాడని యువనేత నారా లోకేష్ విమర్శించారు. భీమవరం ప్రకాశం చౌక్ సెంటర్ లో మంగళవారం రాత్రి జరిగిన భారీ బహిరంగసభలో లోకేష్ మాట్లాడుతూ... ఇసుక లేకుండా చేసి భవన నిర్మాణ కార్మికులకు హాలిడే ఇచ్చాడు. పరిశ్రమలు తరిమేసి యువతకు హాలిడే ఇచ్చాడు. ఆక్వా రంగాన్ని నాశనం చేసి ఆక్వా హాలిడే ఇచ్చాడు. రైతుల్ని ముంచి క్రాప్ హాలిడే ఇచ్చాడు. ఇప్పుడు పరిశ్రమలకు కరెంట్ కోతలు పెట్టి పవర్ హాలిడే ఇచ్చాడు. పరిశ్రమలకు 12 గంటలు పవర్ హాలిడే అంట. ఉదయం 6 నుండి సాయంత్రం 6 వరకే యంత్రాలు తిప్పాలి అంట. టైం దాటి ఇండస్ట్రీ నడిస్తే కేసులు పెట్టి ఫైన్లు వేస్తారట. నాలుగేళ్ళలో పరిశ్రమలపై యూనిట్ కి అదనంగా రూ.2.90 పైసలు భారం పెంచాడు. సైకో జగన్ మొఖం చూసి వచ్చే పరిశ్రమే లేకపోగా బాదుడే బాదుడు. పవర్ హాలిడేలు. పెంచిన విద్యుత్ ఛార్జీలు, పవర్ హాలిడే దెబ్బకి ఉన్న పరిశ్రమలు కూడా బైబై ఏపీ అనడం ఖాయం. ఉభయగోదావరి జిల్లాలు దాటేలోపు మిషన్ గోదావరి ప్రకటిస్తా. రెండు ఉమ్మడి గోదావరి జిల్లాలు ఎలా అభివృద్ధి చేస్తామో మిషన్ గోదావరిలో వివరిస్తానని లోకేష్ చెప్పారు.

## అమలైంది గుంతల పథకం ఒక్కటే

వైసిపి అధికారంలోకి వచ్చాక పశ్చిమ గోదావరి జిల్లాలో అమలైంది ఒక్కటే...అదే జగన్ గుంతల పథకం. నేను ఇప్పటివరకు 204 రోజులు నడిచాను. మిగిలిన జిల్లాలో రోడ్ల మీద గుంతలు ఉన్నాయి. ఈ జిల్లాలో రోడ్లు ఎక్కడ ఉన్నాయి అని వెదుక్కోవాల్సిన పరిస్థితి ఉంది. 2024 లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 15కి 15 సీట్లు టిడిపిని గెలిపించండి అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తాం. పార్టీ జెండా మోస్తున్న కార్యకర్తల్ని గుండెల్లో పెట్టుకుంటా. పార్టీ నాయకులు, కార్యకర్తలను వేధించిన ఎవ్వరిని వదిలి పెట్టను. వడ్డీతో సహా చెల్లిస్తా. చట్టాలను అతిక్రమించి వ్యవహరించిన అధికారుల పేర్లు రెడ్‌బుక్‌లో రాసుకుంటున్నా. వారిపై కఠిన చర్యలు తీసుకుంటా లోకేష్ స్పష్టం చేశారు.

## జగన్ ఒక బిల్డప్ బాబాయ్

చంద్రబాబుని చూస్తే కియా, ఫాక్స్ కాన్, హెచ్ సిఎల్, పోలవరం,24 గంటల విద్యుత్ గుర్తొస్తాయి. జగన్ ని చూస్తే కోడికత్తి, బూమ్, బూమ్, ప్రెసిడెంట్ మెడల్, గోల్డ్ మెడల్, అంధకారప్రదేశ్ గుర్తొస్తాయి. జగన్ ఒక బిల్డప్ బాబాయ్. ఆయన ఇచ్చే బిల్డప్ కి రియాలిటీకి మధ్య తేడా మీకు తెలియాలి. మూడు రాజధానులు కడతా అని బిల్డప్ ఇస్తాడు. రియాలిటీ ఏంటో తెలుసా? పులివెందులలో బస్ స్టాండ్ కట్టడానికి నాలుగేళ్లు పట్టింది. రూ.22 కోట్లతో బస్టాండ్ కట్టాడు. ప్రారంభించి 8 నెలలు కాకముందే వర్షం వస్తే నీరు కారుతుంది. దానిని కట్టడానికి నాలుగేళ్లు పట్టింది. ఆర్టీసీ సిబ్బంది బస్టాండ్‌లో బక్కెట్లు పెట్టారు. వర్షం వస్తే కొత్తగా కట్టిన బస్టాండ్‌లో వాటర్ లీక్ అయ్యి గోడలు మొత్తం తడిచిపోతున్నాయి. అంత గొప్పగా కట్టాడు. విశాఖ ను రాజధాని చేస్తానని అంటాడు. రేపు వెళ్తున్నా, ఎల్లుండి వెళ్తున్నా అంటాడు బిల్డప్ జగన్. కానీ రియాలిటీ ఏంటో తెలుసా రూ. 40 లక్షలతో ఒక బస్ స్టాప్ కట్టాడు. అది చిన్న గాలికే ఎగిరిపోయింది. జగన్ బొమ్మ ఊడి కింద పడింది. అది సైకో జగన్ కెపాసిటీ అని లోకేష్ అన్నారు.

## చంద్రయాన్ సక్సెస్ వెనుక గోతుల రోడ్లు!

మొన్న చంద్రయాన్ 3 సక్సెస్ అయ్యింది. అందరూ సైకో జగన్‌కి కాల్ చేసి కంగ్రాట్స్ సార్ అని చెబుతున్నారు అంట. జగన్‌కి డౌట్ వచ్చింది చంద్రయాన్ 3 సక్సెస్ అయితే అందరూ నన్ను ఎందుకు పొగుడుతున్నారు అని అనుకున్నాడు. ప్యాలస్ బ్రోకర్ సజ్జలను పిలిచి చంద్రయాన్ 3కి మనకి సంబంధం ఏంటి ? అందరూ మనల్ని ఎందుకు పొగుడుతున్నారు అని అడిగాడు. అప్పుడు ప్యాలస్ బ్రోకర్ సజ్జల దాని సక్సెస్ వెనుక ముఖ్య పాత్ర మీదే సార్ అన్నాడు. అది ఎలా అని జగన్ అడిగాడు. చంద్రుడు పై తిరిగిన ప్రగ్యాన్ రోవర్ ని ఏపీ రోడ్ల మీద తిప్పారు. ముఖ్యంగా పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లా రోడ్లపై తిప్పారు. అక్కడ చంద్రుడు పై ఉన్న గుంతలు కంటే పెద్ద గుంతలు ఉన్నాయి సార్ అందుకే అది చంద్రుడు పై ఈజీగా తిరగగలిగింది. అందుకే అందరూ మీకు శుభాకాంక్షలు చెబుతున్నారు అన్నాడట. టీడీపీ అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో ఉభయ గోదావరి జిల్లాల్లో తారు రోడ్లు కాకుండా ఖర్చు ఎక్కువ అయినా సిమెంట్ రోడ్లు వేస్తాం అని లోకేష్ చెప్పారు.

## టీడీపీ కంచుకోట పశ్చిమగోదావరి

టీడీపీ కంచుకోట పశ్చిమగోదావరి జిల్లా. స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జన్మించిన గడ్డ ఉంది. కాళ్ళకూరు వెంకటేశ్వర స్వామి ఆలయం ఉన్న పుణ్యభూమి ఉంది. హైదరాబాద్-సికింద్రాబాద్ జంట నగరాలుగా ఎంత ఫేమస్సో..గోదావరి జిల్లాల్లో ఉండి-భీమవరం జంట నియోజకవర్గాలు అంతే ఫేమస్సు. సంక్రాంతి అంటే గుర్తొచ్చేది భీమవరం. సోమేశ్వరస్వామి ఆలయం ఉన్న నేల భీమవరం. భీమవరం వాళ్లు సినిమా ఇండస్ట్రీని కూడా వదలలేదు. నటులు, నిర్మాతలు, దర్శకులు భీమవరం వాళ్లేనన్నారు.

## మేం ఫ్లెక్సీలు వేస్తే జగన్‌కు గుండెపోటు

యువగళం..మనగళం..ప్రజాబలం. మీ లోకేష్ ప్రజల్లో ఉంటాడు...జగన్ పరదాల్లో ఉంటాడు. జగన్ ది రాజారెడ్డి రాజ్యాంగం.. మీ లోకేష్ ది అంబేద్కర్ రాజ్యాంగం. యువగళాన్ని తొక్కేస్తాం అన్నారు... ఇప్పుడు రాష్ట్రమంతా యువగళమే. యువగళం దెబ్బకి వైసిపి ఫ్యాన్ రెక్కలు విరిగిపోయాయి..జగన్ మొఖం మాడిపోయింది. యువగళానికి వస్తున్న ప్రజాదరణ చూసి జగన్ భయపడుతున్నాడు. యువగళాన్ని అడ్డుకోమని ఫ్రస్ట్రేషన్ అంకుల్ జగన్ సైకో సైన్యాన్ని పంపాడు. మన వాళ్లు తన్ని కట్లు కట్టి పంపారు. వాళు కోడిగుడ్డు వేస్తే మన పసుపు సైన్యం ఆమ్లెట్ వేసి పంపారు. ఇప్పుడు రెచ్చగొట్టే ఫ్లెక్సీలు పెడుతున్నారు. మేము ఫ్లెక్సీలు వెయ్యడం మొదలు పెడితే జగన్ కి గుండెపోటు వస్తుంది. ఈ సందర్భంగా అబ్బాయిలు కిల్డ్ బాబాయ్ అంటూ ప్లకార్డ్ ప్రదర్శించారు. భయం మా బయోడేటాలో లేదు బ్రదర్. బాంబులకే భయపడని బ్లడ్ మాది. నీ కోడిగుడ్డు, ఫ్లెక్సీలకి భయపడతామా జగన్. నేను భయపడే రకం కాదు. జగన్‌కి భయాన్ని పరిచయం చేసే రకం. నేను ముందే చెప్పా సాగనిస్తే పాదయాత్ర. అడ్డుకుంటే దండయాత్ర అని లోకేష్ అన్నారు.

## కటింగ్ అండ్ ఫిటింగ్ మాస్టర్ జగన్!

జగన్ కట్టింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్. జగన్‌కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్ లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. అది ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 9 సార్లు బాదుడే బాదుడు, ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు, ఇంటి పన్ను బాదుడే బాదుడు, చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు, నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాసు మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడని లోకేష్ చెప్పారు.

## దమ్ముంటే బిల్లులపై స్టిక్కర్లు వేయండి

జగన్‌కి దమ్ముంటే ఇంటికి స్టిక్కర్ కాదు కరెంట్ బిల్లుకి, బస్సు టికెట్ మీద, పెట్రోల్, డీజిల్ బిల్లు మీద, చెత్త పన్ను మీద, ఇంటి పన్ను మీదా స్టిక్కర్ వెయ్యాలి. జగన్ వచ్చాక అన్న క్యాంటీన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం ఈ జగన్. జగన్ మహిళల్ని నమ్మించి మోసం చేసాడు. సంపూర్ణ మద్యపాన నిషేధం తర్వాతే ఓట్లు అడుగుతా అన్నాడు. ఇప్పుడు ఏం మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడు. 45 ఏళ్లకే బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు 2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి ఇస్తా అని మోసం చేసాడని లోకేష్ అన్నారు

## మహిళల కష్టాలు తీర్చేందుకే మహాశక్తి

2వేల కి.మీ.ల పాదయాత్రలో మీ కష్టాలు చూసాను...కన్నీళ్లు తుడుస్తాను . భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించాం. మహాశక్తి పథకం కింద... 1) అడబిడ్డ నిధి: 18 ఏళ్లు నిండిన మహిళలకు - నెలకు రూ.1500 అంటే ఏడాదికి రూ.18 వేలు, 5 ఏళ్లకు రూ.90 వేలు. 2) తల్లికి వందనం: ప్రతి తల్లికి ఏడాదికి రూ.15 వేలు. ఇద్దరు ఉంటే రూ.30 వేలు. 3) దీపం పథకం: ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం 4) ఉచిత ప్రయాణం: మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం.

## మేం వచ్చాక ప్రతిఏటా జాబ్ నోటిఫికేషన్

జగన్ యువత భవిష్యత్తు పై దెబ్బకొట్టాడు. యువత ఎప్పుడూ పేదరికంలో ఉండాలి అని జగన్ కోరుకుంటున్నాడు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు, 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, ప్రతి ఏటా 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు, గ్రూప్2 లేదు, డిఎస్సి లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జిఓ77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడు. యువగళాన్ని విన్నాం. ప్రభుత్వ ప్రైవేట్, స్వయం ఉపాధి ద్వారా 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. నిరుద్యోగ యువతకు యువగళం నిధి కింద నెలకు రూ.3000 ఇస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది జాబ్ నోటిఫికేషన్ ఇస్తాం. పెండింగ్ పోస్టులు అన్ని భర్తీ చేస్తాం. అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం అని లోకేష్ చెప్పారు.

## రైతులకు ఏటా రూ.20వేలు ఇస్తాం!

జగన్ రైతులు లేని రాజ్యం తెస్తున్నాడు. జగన్ పరిపాలనలో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులతో రైతులు నష్టపోతున్నారు. రైతుల ఆత్మహత్యల్లో ఏపీ నంబర్ 3, కౌలు రైతుల ఆత్మహత్యల్లో నంబర్ 2. రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మోటార్లకు మీటర్లు పెడుతున్నాడు. ఆ మీటర్లు రైతులకు ఉరితాళ్లు. మీటర్లు బిగిస్తే పగలగొట్టండి. టిడిపి మీకు అండగా ఉంటుంది. రైతుల బాధలు చూసాం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నదాతకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తామన్నారు.

## పోలీసుల డబ్బునూ కొట్టేశాడు!

జగన్ ఉద్యోగస్తులను వేధిస్తున్నాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. ఇప్పుడు జిపిఎస్ అంటూ కొత్త డ్రామా మొదలు పెట్టాడు. పోలీసులకు 4 సరెండర్స్, టిఎ, డీఏలు పెండింగ్ పెట్టాడు. అఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు. పోలీసులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడు. నేను ప్రతి రోజూ మాట్లాడుతుంటే భయపడి కొంత బకాయి తీర్చాడు. ఇంకా రావాల్సింది చాలా ఉంది.అఖరికి పెన్షనర్లకు పెన్షన్ ఇవ్వలేని దివాలాకోరు ప్రభుత్వం ఇది. ఇప్పుడు ఏకంగా పోలీసులకు ఇచ్చే అలవెన్స్ కూడా కోతపెట్టాడు జగన్. 15 శాతం అలవెన్స్ కట్ చేసాడు. ఎస్ఐ కి 10 వేలు, హెడ్ కానిస్టేబుల్ కి 8 వేలు, కానిస్టేబుల్ కి 6 వేలు కట్ చేసాడు. జగన్ తెచ్చిన జిఓ 79 రద్దు చేస్తాం. అలవెన్స్ యధాతధంగా ఇస్తామని లోకేష్ చెప్పారు.

## బీసీల రక్షణకు ప్రత్యేకచట్టం తెస్తాం

బీసీలు పడుతున్న కష్టాలు నేను నేరుగా చూసాను. సైకో పాలనలో 26 వేల మంది బీసీలపై అక్రమ కేసులు పెట్టారు. నిధులు, కుర్చీలు లేని కార్పొరేషన్లు ఇచ్చారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపకులాల వారీగా నిధులు. బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తాం. డాక్టర్ సుధాకర్ దగ్గర నుండి డాక్టర్ అచ్చెన్న వరకూ జగన్ పాలనలో దళితుల్ని ఎలా చంపారో చూసారు. దళితుల్ని చంపడానికి జగన్ వైసీపీ నాయకులకు స్పెషల్ లైసెన్స్ ఇచ్చాడు. 27 దళిత సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులను వేధించిన వారిని కఠినంగా శిక్షిస్తాం. జగన్ రద్దు చేసిన 27 దళిత సంక్షేమ కార్యక్రమాలను తిరిగి ప్రారంభిస్తాం. జగన్ పాలనలో మైనార్టీలను చిత్ర హింసలకు గురిచేసాడు. అబ్దుల్ సలాం, కరీముల్లా, ఇబ్రహీం, మిస్బా, హజీరా. ఇలా ఎంతో మంది బాధితులు. మైనార్టీలకు ఉన్న అన్ని సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. దుల్హన్, విదేశీ విద్య, రంజాన్ తోఫా, ఇమామ్, మౌజమ్ లకు గౌరవ వేతనం, మసీదుల అభివృద్ధి కి నిధులు కూడా ఇవ్వడం లేదన్నారు.

## టీడీపీ హయాంలోనే అభివృద్ధి!

2014 లో 15 కి 15 సీట్లు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రజలు టీడీపీకి ఇచ్చారు. జిల్లాపై చంద్రబాబు ఎంతో ప్రేమ చూపించారు. సబ్సిడీలు, రాయితీలు ఇచ్చి ఆక్వా రంగాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించి దేశంలోనే నంబర్ 1 చేసాం. పోలవరాన్ని పరుగులు పెట్టించాం. 72 శాతం పూర్తి చేసాం. నిర్వాసితులను ఆదుకున్నాం. చింతలపూడి ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన చేపట్టాం. పామ్ ఆయిల్, వరి రైతులను ఆదుకున్నాం. ఫార్మా, డిఫెన్స్ కంపెనీలు తీసుకొచ్చాం. ఉండి టీడీపీ అడ్డా. సైకో జగన్ మాటలు నమ్మకుండా 2019 లో మంతెన రామరాజుని గెలిపించారు. ఉండి ప్రజల్ని నేను గుండెల్లో పెట్టుకుంటా. ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది టీడీపీ. అప్పటి ఎమ్మెల్యే శివ గారు చంద్రబాబు సహకారంతో రూ.1100 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. సిసి రోడ్లు, అంగన్వాడీ భవనాలు, పంచాయతీ భవనాలు, రోడ్ల విస్తరణ, డబుల్ రోడ్లు, సాగు, తాగు నీటి ప్రాజెక్టులు, పేదలకు ఇళ్లు, స్మశానాలను కూడా అభివృద్ధి చేసింది టీడీపీ అని లోకేష్ చెప్పారు.

## జగన్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?

ఉండి నియోజకవర్గానికి జగన్ అనేక హామీలు ఇచ్చాడు. ఆక్వా రంగానికి 1.50 పై. లకే కరెంట్ ఇస్తానని మాట ఇచ్చి ఇప్పుడు జోన్ల పేరుతో మడమ తిప్పాడు. ఆక్వా అనుబంధ పరిశ్రమలకి యూనిట్లకు రూ.5కే యూనిట్ కరెంట్ ఇస్తానన్న హామీ అమలు కాలేదు. ఎన్నికలకి

(మిగతా..8లో)

# పాదయాత్రపై వైసీపీ కిరాయిరౌడీల రాళ్లదాడి

## చోద్యం చూస్తూ నిలబడిపోయిన పోలీసులు / కిరాయిమూకలకు పోలీసుల రక్షణపై లోకేష్ ఆగ్రహం





భీమవరం: జగన్మోహన్ రెడ్డి అరాచకపాలనపై ప్రజా చైతన్యమే లక్ష్యంగా సాగుతున్న యువగళం పాద యాత్రపై వైసీపీ కిరాయి మూకలు మరోమారు రెచ్చిపో యాయి. భీమవరంలో బహిరంగసభ అనంతరం యువనేత లోకేష్ పాదయాత్ర చేస్తుండగా, గునుపూడి వద్ద నుంచి వైసీపీ పేటీఎం బ్యాచ్ కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. ప్రశాంతంగా సాగుతున్న పాదయాత్రపై గునుపూడి సెంటర్‌లో వైసీపీ మూకలు రాళ్లదాడికి దిగాయి. ఈ ఘటనలో పలువురు టీడీపీ నేతలు, యువగళం సభ్యులకు గాయాలయ్యాయి. రాళ్లదాడిలో కాన్వాయ్ లో పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. వైసీపీ పేటీఎం బ్యాచ్ రోడ్డు పక్కన ఉన్న భవనాలపై నిలబడి జెండాలు ఊపుతుంటే పోలీసులు వారికి రక్షణగా నిలిచారు. వ్యూహాత్మకంగా రోడ్డపక్కన ఉన్న భవనాలపై నిలబడి రాళ్లు విసరడంతో లోకేష్ వ్యక్తిగత భద్రతాసిబ్బంది అడ్డుగా నిలబడ్డారు. వైసీపీ మూకల దాడిలో ఓ కానిస్టేబుల్ తలకు సైతం గాయమైంది. వైసీపీకి చెందిన రౌడీ షీటర్ ఎన్ సుధ అధ్వర్యంలో పథకం ప్రకారం కిరాయి మూకలు సోడా బాటిళ్లు, రాళ్లతో దాడికి తెగ బడగా, కొద్దిసేపటికి తేరుకున్న యువగళం బృందాలు, టీడీపీ కార్యకర్తలు సమర్థవంతంగా తిప్పికొట్టాయి. రాళ్లు విసిరిన వైసీపీ కార్యకర్తలకు దేహశు ద్ధిచేశారు. టీడీపీ కార్యకర్తల తిరుగుబాటుతో వైసీపీ రౌడీ గ్యాంగ్ అక్కడనుంచి పరారైంది. ఇంత జరుగుతున్నా పోలీసులు నిర్లక్ష్యధోరణి అవలంబించ డంపై యువనేత లోకేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. తాడేరులో కొద్దిసేపు ఆగి నిరసన తెలిపారు. ఉన్నతా ధికారులు వచ్చి సమాధానం చెప్పేవరకు కదిలేదని లేదని అన్నారు. మాకు అనుమతి ఇచ్చిన రూట్ లో వైసీపీ నేతలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. మీరు ఇలాగే ఉంటే తరువాత జరిగే పరిణామాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని తీవ్రంగా హెచ్చరించారు. తర్వాత తీరిగ్గా వచ్చిన పోలీసులు తాము రక్షణ కల్పిస్తామని చెప్పడంతో యువనేత అక్కడనుంచి ముందుకు సాగారు.













# జనం కష్టాల్లో ఉంటే రూ.12 కోట్లతో జగన్ హాలిడే ట్రిప్!

(7వ పేజీ తరువాయి)

ముందు హామీ ఇచ్చినట్టు కోల్డ్ స్టోరేజ్ లు, ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్లు ఏర్పాటు చేయలేదు. ఆక్వా రైతులకు మద్దతు ధర ఇస్తామన్న మాటే మరిచారు. ఆక్వా రైతులకు సింగిల్ విండో అనుమతులు ఇస్తానని మోసం చేసాడు. 30 కోట్ల రూపాయలతో మంచినీటి చెరువుకు నీరు అందిస్తామని హామీ ఏమైంది? ఇచ్చిన ఒక్క హామీ నిలబెట్టుకోలేదు. జగన్ పాలనలో ఉండికి గుండు కొట్టాడన్నారు.

### ఇంటింటికీ తాగునీటి కుళాయి ఇస్తాం

టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత తాగునీరు అందిస్తాం. గ్రామాలలో డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరుస్తాం. ఆకివీడు నగర పంచాయతీలో సమస్యలు పరిష్కరిస్తాం. కోపల్లె బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తాం. ఉండి సెంటర్ లో ఉన్న బ్రిడ్జి కొత్తగా కడతాం. మోగల్లు, కోరుకొల్లు గ్రామలలో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరందిస్తాం. కిడ్నీ బాధితుల కోసం నియోజకవర్గం లోని పిహెచ్ సిల్లో డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. భీమవరాన్ని సుమారుగా 1500 కోట్లతో అభివృద్ధి చేసింది టీడీపీ. 8250 టిడ్కో ఇళ్లు నిర్మాణం చేసింది టీడీపీ. సిసి రోడ్లు, అంగన్వాడీ భవనాలు, పంచాయతీ భవనాలు, రోడ్ల విస్తరణ, డబుల్ రోడ్లు, సాగు, తాగు నీటి ప్రాజెక్టులు, టిడ్కో ఇళ్లు, స్మశానాలను కూడా అభివృద్ధి చేసింది టీడీపీ. కానీ మీరు పాలిచ్చే ఆవుని వద్దనుకుని తన్నే దున్నపోతుని తెచ్చుకున్నారని లోకేష్ చెప్పారు.

### భీమవరానికి పట్టిన క్యాన్సర్ గడ్డ!

భీమవరాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తారని మీరు గ్రంధి శ్రీనివాస్ ని గెలిపించారు. ఆయన భీమవరానికి పొడిచింది ఏంటి? ఆయన ఇంటికి తప్ప నియోజకవర్గంలో ఎక్కడైనా రోడ్లు వేయించాడా? కనీసం రోడ్ల పై గుంతలు పూడ్చలేని ఎమ్మెల్యే భీమవరానికి అవసరమా? భీమవరానికి పట్టిన క్యాన్సర్ గడ్డ గ్రంధి శ్రీనివాస్. సొంత పార్టీ నేతలే ఇతని అవినీతి గురించి సీఎం కి ఫిర్యాదు చేసారు. రూ.52 కోట్లు విలువ చేసే భూమి వ్యవహారంలో వాటా తీసుకోని కబ్జా చేశారని సొంత పార్టీ నేతలే ఫిర్యాదులు చేశారు. అందుకే పేరు మార్చా ఆయన గ్రంధి శ్రీనివాస్ కాదు గజదొంగ శ్రీనివాస్ అని లోకేష్ విమర్శించారు.

### భూబకాసురుడు గ్రంధి శ్రీనివాస్

సైకో జగన్ ఇసుకాసురుడు అయితే గజదొంగ శ్రీనివాస్ భూబకాసురుడు. ప్రజాధనం అంటే ఎమ్మెల్యేకి మహా ఇష్టం. బ్యాంకునే దివాళా తీయించిన ఘన చరిత్ర గజదొంగ శ్రీనివాస్ ది. సెంటు స్థలాల పేరుతో తక్కువ ధరకు భూములు కొని ఎక్కువ ధరకు ప్రభుత్వానికి అమ్మేసాడు. పేదలకు ఇళ్లు కట్టలేదు కానీ కొట్టేసిన సొమ్ముతో ఆయన మాత్రం మంచి ఇల్లు కట్టుకుం టున్నాడు. భీమవరం మండలం గొల్లవానితిప్ప, దొంగపిండి ప్రాంతాల్లో వందల ఎకరాల అసైన్డ్ భూముల్లో అక్రమంగా ఆక్వా చెరువులు తవ్వారు. భూబకాసురుడు...నియోజకవర్గంలో మట్టినీ వదలడంలేదు. పట్టణాన్ని అనుకుని ఉన్న అనేక గ్రామాల్లో పెద్ద ఎత్తున నిబంధనలకు విరుద్ధంగా బినామీల పేరుతో వెంచర్లు వేసి వందల కోట్లు సంపాదించారు. భూదందాలను బయటపెట్టిన సొంతపార్టీ నాయకుల పై కూడా కేసులు పెట్టించాడు గజదొంగ శ్రీనివాస్ అని లోకేష్ అన్నారు.

### భీమవరాన్ని మోడల్ టౌన్ చేస్తాం

జగన్ భీమవరం ప్రజలకు అనేక హామీలు ఇచ్చాడు. టీడీపీ హయాంలో కట్టిన 8250 ఇళ్లు పేదలకు ఉచితంగా ఇస్తాను అన్నాడు. పేదలకు ఇళ్లు ఉచితంగా కట్టించి ఇస్తానని అన్నాడు. భీమవరానికి మోడ్రన్ డంప్ యార్డ్ ఏర్పాటు చేస్తానని అన్నాడు. ఒక్క హామీని నెరవేర్చలేదు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే డంప్ యార్డ్ ఏర్పాటు చేస్తాం. రింగ్ రోడ్డు నిర్మాణం చేపడతాం. భీమవరాన్ని మోడల్ టౌన్ గా అభివృద్ధి చేస్తాం. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఏర్పాటు చేస్తాం. శివారు ప్రాంతాలకు రోడ్లు, విద్యుత్, మౌలిక సదుపాయాలు కల్పిస్తామని లోకేష్ చెప్పారు.

### ఆక్వాకు రూ.1.50కే విద్యుత్

ఆక్వారైతులకు జోన్ తో సంబంధం లేకుండా రూ.1.50 కే యూనిట్ విద్యుత్ అందిస్తాం. ట్రాన్స్ఫార్మర్లు, ఏరియేటర్లు, ఇతర పరికరాలు సబ్సిడీ లో అందిస్తాం. 2019లో 13 సీట్లు వైసిపి కి ఇచ్చారు. జగన్ పోలవరాన్ని పడుకోబెట్టాడు, చింతలపూడిని చంపేసాడు, పామ్ ఆయిల్ రైతుల్ని ముంచేసాడు, ఆక్వా రంగాన్ని సంక్షోభంలోకి నెట్టాడు, పోలవరం నిర్వాసితుల్ని రోడ్డున పడేసాడు, వరి రైతులకు గిట్టుబాటు లేదు, జంగారెడ్డిగూడెంలో 27 మంది కల్తీసారా తాగి చనిపోయారు, ఏలూరులో కలుషిత నీరు తాగి వందలాది మంది అనారోగ్యం పాలయ్యారని లోకేష్ విమర్శించారు.

### ఐదుగురు మంత్రులు ఏంచేశారు?

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నుండి ఐదుగురు మంత్రులు అయ్యారు. ఒకరు ఆళ్ల నాని. సొంత ఊరిలో ప్రజల ఆరోగ్యం కాపాడలేని వైద్య మంత్రి. పదవి పోయింది. శ్రీరంగనాథ రాజు గృహ నిర్మాణ శాఖ మంత్రి. పాపం ఆయన హయాంలో ఒక్క ఇల్లు కూడా కట్టకుండానే పదవి పోయింది. ఇంకో మంత్రి ఎర్రిపప్ప మంత్రి. సివిల్ సప్లైస్ మంత్రి. ధాన్యం ఎప్పుడు కొంటారు అని ఒక రైతు అడిగితే ఎర్రిపప్ప అని తిడతాడు. హోంమంత్రి తానేటి వనిత. పాపం ఆవిడను ఇంటికే పరిమితం చేసారు. శాఖలో బదిలీలు కూడా ఆమెకు తెలియకుండా జరిగిపోతాయి. మరో మంత్రి కొట్టు సత్యనారాయణ. దేవాదాయ శాఖ. ఆయన కొట్టేయడంలో ఎక్స్ పర్ట్. ఐదుగురు మంత్రులు రాయితీ జిల్లా జెట్ స్పీడ్ లో అభివృద్ధి చెందాలి. కానీ నాలుగేళ్లలో జరిగింది శూన్యమని లోకేష్ అన్నారు.

## కార్పొరేషన్‌కు ఏడాదికి వెయ్యి కోట్లు కేటాయించాలి: అగ్నికుల క్షత్రియులు

భీమవరం పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద అగ్నికుల క్షత్రియులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో 40 లక్షల మంది అగ్నికుల క్షత్రియ జనాభా ఉన్నాము. అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ కు ఏడాదికి వెయ్యి కోట్లు కేటాయించాలి. అగ్నికుల క్షత్రియులు కట్టించిన అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం, వాడపల్లి వెంకటేశ్వరస్వామి దేవాలయాలకు ధర్మకర్తలుగా వారి కుటుంబ సభ్యులను నియమించాలి. కాకినాడ ఎంఎస్ఎన్ చారిటీస్ విద్యా సంస్థలకు చెందిన భూములు, అంతర్వేది దేవస్థానమునకు చెందిన భూములు అన్యాక్రాంతమయ్యాయి, దీనిపై విచారణ చేసి భూములు స్వాధీనం చేసుకోవాలి. అగ్నికుల క్షత్రియులకు నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించాలి. బీసీ -ఏ లో వెనకబడిన సామాజిక వర్గంగా ఉన్నందున మాకు కమ్యూనిటీ హాలు నిర్మాణానికి నిధులు కేటాయించాలి.

**దామాషా పద్ధతిన నిధులు కేటాయిస్తాం**

ముఖ్యమంత్రి జగన్ కులానికొక కుర్చీలేని కార్పొరేషన్ ఏర్పాటుచేసి బిసిలకు తీరని ద్రోహం చేశారు. బిసిల అభివృద్ధి ఖర్చుచేయాల్సిన రూ.75,790కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించారు. అధికారంలోకి వచ్చాక అన్యాక్రాంతానికి గురైన ఎంఎస్ఎన్ చారిటీస్, అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి భూములను స్వాధీనం స్వాధీనం చేసుకుని తిరిగి ఆయా సంస్థలకు కేటాయిస్తాం. అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ కు దామాషా పద్ధతిన నిధులు కేటాయిస్తాం. అగ్నికుల క్షత్రియుల కమ్యూనిటీ హాలు నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం.



## కుదేలైన నిర్మాణ రంగం: భవన నిర్మాణ కార్మికులు

భీమవరం ఎన్టీఆర్ విగ్రహం వద్ద భవన నిర్మాణకార్మికులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో ఇసుక సరిగా అందుబాటులో లేక భవన నిర్మాణ రంగం కుదేలైంది. ఇసుక ధరలు అందుబాటులో లేక భవననిర్మాణం రంగం కుంటుపడింది. దీంతో 60 అనుబంధ రంగాల కార్మికుల జీవనాధారం కోల్పోయారు. కార్మికులకు బీమా జీవో అమలు చేయలేదు...నిధులు పక్కదారి పట్టిస్తున్నారు. 50 ఏళ్లు దాటిన ప్రతి కార్మికుడికి పెన్షన్ విధానం తీసుకురావాలి. భవన నిర్మాణాల సమయంలో ఏదైనా ప్రమాదం జరిగితే ఏ ఆసుపత్రిలోనైనా వైద్యం జరిగేలా చర్యలు తీసుకోవాలి.

**నిర్మాణరంగానికి గత వైభవం తెస్తాం**

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ధనదాహానికి భవన నిర్మాణ కార్మికులు బలయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా పనుల్లేక 40లక్షలమంది భవనిర్మాణ రంగంపై ఆధారపడిన కార్మికులు రోడ్డునపడ్డారు. ఇసుకను అందుబాటులో లేకుండా చేయడంతో ఉపాధిలేక 60 మంది కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. చివరకు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు చెందిన రూ.2 వేల కోట్లను కూడా జగన్ ప్రభుత్వం దొంగిలించింది. టిడిపి అధికారంలోకి వచ్చాక కార్మికులను చంద్రన్న బీమా ద్వారా మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు పరిహారం అందిస్తాం. మెరుగైన ఇసుక పాలసీ ద్వారా ఇసుకను అందుబాటులోకి తెచ్చి నిర్మాణరంగానికి గతవైభవం తెస్తాం. భవన నిర్మాణ సంక్షేమ నిధి ద్వారా అనారోగ్యానికి గురైన కార్మికులకు సాయం అందిస్తాం.



## తాగునీటి సమస్య తీర్చాలి: తాడేరు వాసులు

భీమవరం నియోజకవర్గం తాడేరు వాసులు నారా లోకేష్ ను కలిసి వినతిపత్రం అందించారు. గ్రామంలో డ్రైనేజీ లేకపోవడం వల్ల ఇబ్బంది పడుతున్నాం. దోమల సమస్య ఎక్కువగా ఉండటంతో పలు రోగాలకు గురవుతున్నాం. తాగునీటి సమస్య ఉంది, భీమవరం వెళ్లి నీళ్లు కొనుగోలు చేసుకుని తాగాల్సిన పరిస్థితి ఉంది. డ్రైనేజీల వద్దనున్న రోడ్లు కుంగిపోవడం వల్ల వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. సైడు కాల్వలు నిర్మించాలి. ఇళ్ల స్థలాలు లేక ఎస్టీ, ఎస్సీలు ఇబ్బందులు పడుతున్నారు. కల్తీమద్యం సేవించడంతో అనేక మంది రోగాలబారిన పడుతున్నారు. విద్యుత్ సమస్య తీవ్రంగా ఉంది, పరిష్కరించాలి.

**ఇంటింటికీ కుళాయితో స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం**

జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక స్థానికసంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేశారు. డెల్టాప్రాంతంలో ప్రజలకు సైతం గుక్కెడు నీళ్లివ్వలేని దివాలాకోరు ప్రభుత్వమిది. టీడీపీ అధికారంలోకి వచ్చాక వాటర్ గ్రిడ్ ఏర్పాటుచేసి ఇంటింటికీ కుళాయి అందజేస్తాం, 24/7 స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం. ఇళ్ల పట్టాల పంపిణీ పేరుతో రూ.7 వేల కోట్లు కొట్టేసిన జె-గ్యాంగ్ అర్హులకు మాత్రం ఇళ్లస్థలాలు ఇవ్వలేదు. టీడీపీ వచ్చాక అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు అందించడంతో పాటు పక్కాఇళ్లు నిర్మించి ఇస్తాం. టీడీపీ వచ్చాక కల్తీమద్యంతో పాటు...జె.బ్రాండ్లను నిషేధిస్తాం. పట్టణాలు, పల్లెలు తేడాలేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేస్తాం.



## వెంటనే ఇళ్లు ఇప్పించాలి: టిడ్కో గృహ లబ్ధిదారులు

భీమవరం నియోజకవర్గం తాడేరు మెయిన్ రోడ్డులో టిడ్కో లబ్ధిదారులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గత ప్రభుత్వంలోనే పూర్తి చివరిదశలో ఉన్న టిడ్కో గృహాలను నేటికీ లబ్ధిదారులకు అప్పగించలేదు. టిడ్కో గృహాలను గత నాలుగేళ్లుగా మాకు అందించకుండా ప్రభుత్వం జాప్యం చేయడంతో ఆర్థికంగా నష్టపోతున్నాం. రోడ్ల నిర్వహణ అస్తవ్యస్థంగా ఉండటం వలన ఇబ్బందులు పడుతున్నాం. టిడ్కో సముదాయంలో ప్రకటించిన పాఠశాల, షాపింగ్ కాంప్లెక్స్, కమ్యూనిటీహాళ్లను నిర్మించలేదు. మీరు అధికారంలోకి టిడ్కో గృహాలను మాకు అప్పగించి, మౌలిక సదుపాయాలు కల్పించాలి.

**అధికారంలోకి వచ్చిన వెంటనే అందజేస్తాం**

ఊరికో ప్యాలెస్ కట్టుకున్న జగన్‌కు పేదల గూటి కష్టాలు పట్టడంలేదు. టిడ్కోగృహాల లబ్ధిదారులపై జగన్ ప్రభుత్వం కక్షపూరిత వైఖరి అవలంభిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో పేదలకోసం 3.13లక్షల టిడ్కో గృహాలను 80శాతానికి పైగా పూర్తిచేస్తే, ఈ ప్రభుత్వం వచ్చాక ఎక్కడి పనులు అక్కడే నిలిపివేసింది. సిగ్గులేకుండా మేం నిర్మించి ఇళ్లకు రంగులేసుకుంటున్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే మౌలిక సదుపాయాలన్నీ కల్పించి లబ్ధిదారులకు ఇళ్లు అప్పగిస్తాం. టిడ్కో గృహాల సముదాయాల్లో పాఠశాల, కమ్యూనిటీ హాలు, పార్కు వంటి సదుపాయాలు కల్పిస్తాం.

## దాడులను అరికట్టాలి: బ్రాహ్మణ సామాజికవర్గీయులు

భీమవరం సోమేశ్వరస్వామి ఆలయం వద్ద పట్టణానికి చెందిన బ్రాహ్మణులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గత ప్రభుత్వంలో దేశంలో ఎక్కడా లేని విధంగా బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి గాయత్రి విద్యాపథకం, వశిష్ట పథకం, ద్రోణాచార్య పథకం, విదేశీ విద్య, కశ్యప పథకం ద్వారా బ్రాహ్మణ కుటుంబాలను ఆదుకున్నారు. వైసీపీ ప్రభుత్వం బ్రాహ్మణ కార్పొరేషన్ కు వెయ్యి కోట్లు ఇస్తామని చెప్పి రూ.150 కోట్లు కేటాయించి, ఇప్పటికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. మీరు చొరవ తీసుకుని బ్రాహ్మణ కార్పొరేషన్ కు నిధులు కేటాయించి ఆదుకోవాలి. ప్రతి నియోజవకర్గంలో బ్రాహ్మణులు ఎవరైనా కాలం చేస్తే కర్మకాండలు చేసుకోవడానికి అపరకర్మల భవనాన్ని ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలో 28 లక్షల బ్రాహ్మణ, పురోహిత కుటుంబాలు రాష్ట్రంలో ఉన్నాయి, మాకు ఏ విధమైన ఆసరాలేదు, ప్రమాదాల సమయంలో ఆర్థికంగా చితికిపోతున్నాము. పేద, మధ్యతరగతి ప్రైవేట్ అర్చకులు, పురోహితులకు బీమా సదుపాయాన్ని కల్పించాలి. దేవాలయాల ధర్మకర్తల మండలి నియామకాల్లో రాజకీయాలను చూడకుండా ధర్మప్రచారం చేసే ప్రముఖులకు అవకాశం కల్పించాలి. ప్రతి ఆలయ ధర్మకర్తల మండలిలో ఒక పురోహితుడిని సభ్యుడిగా నియమించే అంశాన్ని పరిశీలించాలి. ఆధ్యాత్మిక పరిషత్ ఏర్పాటు చేసి ఆలయాల్లో నిర్వహించే పండుగలను హిందూ ధర్మపరిరక్షణ చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా పేద బ్రాహ్మణ విద్యార్థులకు స్కాలర్ షిప్పులు పంపిణీ చేయాలి. అర్హత కలిగిన బ్రాహ్మణులను ఎమ్మెల్యే టిక్కెట్లు, నామినేటెడ్ పదవుల్లో ఇచ్చే అంశాన్ని పరిశీలించాలి. పురోహితులు, బ్రాహ్మణులపై జరిగే దాడులను అరికట్టాలి.

**దాడులకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతాం**

జగన్ అధికారంలోకి వచ్చాక బ్రాహ్మణులకే కాదు..దేవుడి విగ్రహాలకూ రక్షణ లేకుండా పోయింది. భీమవరంలోనే యుగంధర్ అనే పురోహితుడిపై వైసీపీ సైకోలు దాడిచేస్తే ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. టీడీపీ హయాంలో బ్రాహ్మణులను కంటికి రెప్పలా కాపాడాం. బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా రూ.285 కోట్లు ఖర్చు చేశాం.. 50 శాతం సబ్సిడీతో రుణాలు ఇచ్చాం. టీడీపీ అధికారంలోకి వచ్చాక బ్రాహ్మణ కార్పొరేషన్ ను నిధులు కేటాయించి, గతంలో అమలుచేసిన పథకాలన్నీ పునరుద్ధరిస్తాం. బ్రాహ్మణ విద్యార్థుల ఉన్నత విద్యకు సహాయం చేస్తాం, విదేశీ విద్య పథకం తిరిగి ప్రారంభిస్తాం. అపరకర్మలు నిర్వహించుకోవడానికి నియోజకవర్గాల్లో భవనాలు నిర్మిస్తాం. ఆలయాల నిర్వహణ, ధూపదీప నైవేద్యాలు, పురోహితులకు గౌరవవేతనాలకు నేరుగా ప్రభుత్వ ఖజానానుంచే నిధులు కేటాయిస్తాం. పేద, మధ్యతరగతి ప్రైవేట్ అర్చకులు, పురోహితులకు బీమా సౌకర్యం కల్పిస్తాం. ఆలయ ధర్మకర్తల మండళ్లు, ధార్మిక పరిషత్తుల్లో బ్రాహ్మణులకు అవకాశం కల్పిస్తాం. రాజకీయంగా బ్రాహ్మణులకు అవకాశాలిచ్చి ప్రోత్సహిస్తాం. ఆలయాలు, అర్చకులపై దాడులకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతాం.

## అరాచకం, దోపిడీలో మీతో మేం పోటీపడలేం



సర్వేపల్లి (చైతన్యరథం): సర్వేపల్లిలో అరాచకం, దోపిడీలో మేం మీతో పోటీ పడలేమని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పరోక్షంగా విమర్శించారు. మండలంలోని వీరంపల్లిలో 3నెలల క్రితం అరెస్టయిన 12 మంది టీడీపీ కార్యకర్తలు బెయిల్‌పై విడుదలయ్యారు. మంగళవారం వారిని కలిసి సోమిరెడ్డి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఇరువర్గాలు దాడులు చేసుకుంటే టీడీపీ వాళ్లపై కేసులు పెట్టి, అరెస్టులు చేస్తారని, వైసీపీ వాళ్లను మాత్రం వదిలేస్తారన్నారు. నియోజకవర్గంలో బీసీలు, దళితులు జైల్లో ఉండాలి.. లేకుంటే మంత్రికి నిద్రపట్టని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు బొమ్మి సురేంద్ర, గాలి రామకృష్ణారెడ్డి, మస్తాన్‌నాయుడు, మధునాయుడు, లక్ష్మయ్య, యానాదినాయుడు, రఘురామయ్య తదితరులు పాల్గొన్నారు.

## గురువులను గౌరవించని వారికి

# సన్మానించే అర్హత ఉన్నదా?

ఏ దేశ భవిష్యత్ అయినా ఆ దేశ పాఠశాలల తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుంటుంది అంటారు విద్యావేత్త కొఠారి. సమాజంలో మనిషి తలరాత మార్చేది చదువు.అటువంటి చదువుకు బలమైన పునాదులు నిర్మించేది గురువు. అలాంటి ఒక సుహృద్భావ వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది.తన వ్యక్తిత్వంతో విద్యార్థులను ప్రభావితం చేయగలిగిన ప్రతి గురువూ విద్యార్థుల మనసుల్లో చిరస్థాయిగా మిగిలిపోతాడు.అలాంటి గురువులకు జగన్ పాలనలో జరుగుతున్న అవమానాలకు లెక్కలేదు.తల్లి దండ్రుల తర్వాత పూజించేస్థాయి కలిగిన ఉపాధ్యాయులు పరాభవానికి గురవుతున్నారు. సమాజానికి మంచి పౌరులను అందించడంలో తల్లి దండ్రుల కంటే గురువు పాత్రే కీలకం. అటువంటి పవిత్రమైన వృత్తి నిర్వహిస్తున్న టీచర్లను ప్రభుత్వం అడుగడుగునా జగన్ ప్రభుత్వం అవమానిస్తున్నది.ఏడాది కొకసారి ఉపాధ్యాయ దినోత్సవం రోజు వారిని సన్మానిస్తున్న ప్రభుత్వం మిగిలిన అన్నిరోజులు ఎదో విధంగా అవమానిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నది. ఉపాధ్యాయులు నెల మొత్తం కష్టపడి జీతం కోసం పడిగాపులు కాయాల్సి వస్తుందని వాపోతున్నారు. పోలీసులు, న్యాయవ్యవస్థ తదితర కీలక రంగాల వారికి ఒకటో తేదీనే జీతాలు జమ చేస్తున్న ప్రభుత్వం, తమకు మాత్రం ప్రతి నెలా జీతం ఎప్పుడు వస్తుందో తెలియని దుస్థితి ఏర్పడిందని వారు ఆవేదన చెందుతున్నారు.

కనీసం ప్రతినెలా జీతాలు ఇవ్వకుండా అవమానిస్తున్నారు. గురువులను గౌరవించని ప్రభుత్వానికి సన్మానించే అర్హత ఉన్నదా?గౌరవం లేకుండా మీ సన్మాన,సత్కారాలు అవసరమా? ఉపాధ్యాయ వేడుకరోజు మాకేపూజలొద్దు,పురస్కారాలు వద్దు,సన్మాన సత్కారాలు వద్దు,దండలు వద్దు, దండాలు వద్దు మమ్మల్నినేరస్థులుగా చూడకుండా, అవమానించకుండా,ఉపాధ్యాయులు గా గుర్తిస్తే చాలని, అదే మాకు మీరిచ్చే గురుపూజోత్సవ కానుక అంటున్నారు గురువులు. ఉపాధ్యాయ దినోత్సవం వేళ కూడా వారికి జీతాలు ఇవ్వకపోవడం మీరు ఇచ్చేగౌరవమా?ఇక ఇంత కీలకమైన కార్యక్రమానికి ముఖ్యమంత్రి గానీ, విద్యాశాఖ మంత్రిగానీ అందుబాటు లోకపోవడం, వేతనాలు సక్రమంగా ఇవ్వకుండా, ఉపాధ్యాయులంటే కనీస గౌరవం లేకుండా వ్యవహరించడం గురువుల పట్ల ప్రభుత్వ లెక్కలేని తనం అర్థం అవుతుంది.

విద్యా బోధనలో కీలక పాత్ర పోషించే ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం ఏకపక్షంగా కక్షసాధింపు తో వ్యవహరిస్తుంది. ప్రతి రోజూ ఉదయం 9 గంటల కల్లా యాప్‌లో పేస్ ఫోటోతో పాటు, హాజరు నమోదు చేయాలని, ఒక్క నిమిషం ఆలస్యం అయినా ఆ రోజు గైరు హాజరుగా పరిగణిస్తామనడం. అది ఆచరణ సాధ్యం కాదని ఉపాధ్యాయ సంఘాలు ఎంత చెప్పినా ప్రభుత్వం మొండిగా అమలుకు పూనుకోని గురువుల పై కక్ష సాధింపులకు దిగింది.నిలువెత్తు అక్షరమై నిలబడాల్సిన వారి బడిని దూరం చెయ్యవద్దన్నందుకు అణచి వేతలకు పూనుకొన్నారు. విద్యారంగాన్ని కాపాడమన్నందుకు ,చేసిన వాగ్దానాలను నిలబెట్టుకో మన్నందుకు ఉక్కుపాదం మోపారు. సిపిఎస్‌ను రద్దు చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక జగన్ మోసం చెయ్యడం తో ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు.తమకు తీరని నష్టం కలిగించే సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ఒపిఎస్ పునరుద్ధరించాలంటూ ఉద్యోగ, ఉపాధ్యాయులు తలపెట్టిన ఆందోళనలపై ఉక్కుపాదం మోపడం, ఆందోళనలను అడ్డుకునేందుకు ప్రభుత్వం తీవ్ర నిర్బంధ చర్యలకు దిగడం,వారం రోజుల నుంచే ఉపాధ్యాయులను బెదిరించడం, లక్షల రూపాయల పూచీకత్తుతో సెక్యూరిటీ బాండ్లు రాయించుకొని బైండోవర్ చెయ్యడం. ముందస్తు అరెస్టులు చెయ్యడం. గృహనిర్బంధాలు చెయ్యడం గౌరవించడమా? టన్నులకొద్దీ ఇనుప ముళ్ల కంచెలు వెయ్యడం వారి హక్కులు కోసం పోరాడుతున్నగురువుల గొంతు నొక్కి వారి ఉద్యమాన్ని ఉక్కుపాదంతో అణచివేసారు.ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాల విద్యారంగం ఒక విచిత్రమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నది. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం నాడు-నేడు, జగనన్న విద్యాకానుక, గోరుముద్ద మొదలైన పథకాల ద్వారా అద్భుతాలు చేస్తున్నామని, పెద్ద ఎత్తున ఖర్చు చేసి మార్పులు తెస్తున్నామని గొప్పలు చెబుతుండగా మరోవైపు విద్యార్థులతో సన్నిహిత సంబంధాలు కలిగి, ప్రత్యక్షంగా ప్రతినిత్యం విద్యార్థులతో మెలిగే ఉపాధ్యాయులు అసంతృప్తితో, నిరాశతో, ఒత్తిడితో పనిచేస్తు న్నారు. దీనికి ప్రధాన కారణం రాష్ట్ర ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ ఉపాధ్యాయుల పట్ల అనుసరిస్తున్న విధానాలే.

పాఠశాలలలో నాడు-నేడు పనులను ఉపాధ్యాయులతో చేయిస్తున్నది ప్రభుత్వం.ఈ పనుల్లో పురోగతి లేకున్నా ప్రధానోపాధ్యాయులు లను బాధ్యులను చేస్తుంది. పనుల్లో జాప్యం జరిగినా,నాణ్యత లేకపోయినా ఉపాధ్యాయులనే బాధ్యులను చేస్తూ షోకాజ్ నోటీసులు ఇస్తున్నారు. గౌరవప్రదమైన వృత్తిలో వున్న ఉపాధ్యాయులతో ప్రభుత్వం మరుగు దొడ్ల ఫొటోలు తీయిస్తోంది.పాఠశాల ముఖ్యకార్యదర్శి తనిఖీలతో గురువులను వేధిస్తున్నారు. విద్యాశాఖ ఉన్నత అధికారిగా పాఠశాలలను సందర్శించే హక్కు ఆయనకు ఉన్నది. కాని పాఠశాలలు సందర్శించిన సమయంలో ఆయన ప్రవర్తిస్తున్న విధానం ఉపాధ్యాయులపై, విద్యాశాఖ అధికారులపై తీవ్రమైన ఒత్తిడి పెంచుతున్నది. అనేకమంది విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు అనారోగ్యానికి గురవుతున్నారు. ఆయన సందర్శించిన అనేక చోట్ల ఉపాధ్యాయులు సస్పెన్షన్‌కు గురవుతున్నారు. ఆయన పరిశీలించిన అంశాలను ఉపాధ్యాయు లకు సలహాల రూపంలో చెప్పవచ్చు కానీ హెచ్చరికలతో ఉపాధ్యాయుల పై విరుచుకుపడుతు న్నారు.ఆయన ఒక ప్రాంతాన్ని లేక పాఠశాలను సందర్శిస్తారనే వార్త తెలియగానే ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు.పైగా పద్ధతి బాగ లేదని చెబితే తన పద్ధతి అంతేనని మార్చుకునేది లేదని స్పష్టంగా చెబుతున్నట్లు సమాచారం.

ప్రపంచ బ్యాంక్ సాల్ట్ ఒప్పందం ప్రకారం ఉపాధ్యాయుల సంఖ్యను తగ్గించటమే లక్ష్యం గా 117 జీవో జారీ చేసే సందర్భంలో ఉపాధ్యాయ సంఘాలతో ఎటువంటి చర్చలు జరప కుండా జీవో ద్వారా ఉపాధ్యాయులపై పని భారాన్ని పెంచారు. గత ప్రభుత్వం రేషనలైజేషన్ పేరుతో వేలాది ప్రాథమిక పాఠశాలలను మూసివేసిందని, ఆ మేరకు బడుగు, బలహీన వర్గాల పిల్లలకు ప్రాథమిక విద్యను దూరం చేసిందని, తమ ప్రభుత్వం ఏ ప్రాథమిక పాఠశాలను మూసివేయబోదని ఉపాధ్యాయ కొరత లేకుండా చూస్తామని ముఖ్యమంత్రి ఆర్భాటంగా ప్రకటించారు. కానీ జీవో నెం.117 ద్వారా ఉపాధ్యాయ పోస్టులను రద్దు చేయడం ఆచరణలో ప్రభుత్వ పాఠశాలలకు శరాఘాతంగా మారింది.2019లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం ఒక్క డి.యస్.సి నోటిఫికేషన్ విడుదల చెయ్యలేదు.ఇప్పటికి 20 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఒక అంచనా. ప్రస్తుత బదిలీలు, ప్రమోషన్ల అనంతరం పరిశీలన చేస్తే అనేక వెనుకబడిన ప్రాంతాలలో ఉపాధ్యాయ ఖాళీలు వేల సంఖ్యలో ఉన్నాయి. 5 లక్షల మందికిపైగా నిరుద్యోగ అభ్యర్థులు డి.యస్.సి నోటిఫికేషన్ కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు.కానీ ప్రభుత్వం డి యస్,సి నిర్వహించకుండా నిరుద్యోగులను దగా చేసింది ప్రభుత్వం.

తాను అధికారం లోకి వస్తే ఉపాధ్యాయుల అన్ని సమస్యలు పరిష్కరిస్తానని, ఉద్యోగులకు ఇచ్చే కరువు భత్యానికి వాయిదాల పర్వం వుండబోదని, కాలదోషం పట్టకుండా సకాలంలో వేతన సవరణ 11వ పిఆర్సీ అమోదం తెలిపి ఉద్యోగుల కుటుంబాలకు అర్థిక భరోసా గా నిలుస్తానని, పదవీ విరమణ అనంతరం ఉద్యోగుల కుటుంబ భద్రతకు గుదిబండగా తయారైన కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ సిపిఎస్ ను అధికారానికి వచ్చిన వారం రోజుల్లోనే రద్దు చేసి పడేస్తానని, ప్రతి ఏడాది జనవరి ఒకటిన జాబ్ క్యాలండర్ విడుదల చేసి ఖాళీగా వున్న పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటానని,అప్పటి ప్రతిపక్ష నేతగా జగన్ హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లు అయినా కాని ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చెయ్యకుండా వారిని దారుణంగా దగా చేశారు. కొత్త పీఆర్సీ అమలు వల్ల ఉద్యోగుల జీతాలు పెరగాల్సింది పోయి ఇంకా తగ్గిపోవడం చరిత్ర లో మొదటి సారి,పీఆర్సీ పేరుతొ ఉద్యోగ సంఘాలను చర్చలకు పిలిచి ఏక పక్షంగా తన నిర్ణయాన్ని ప్రకటించి ఉద్యోగులను మోసం చేసింది జగన్ ప్రభుత్వం.చరిత్రలో ఎన్నడూ ఎరుగని విధంగా ఐ అర్ 27శాతం కంటే తగ్గించి 23,29 శాతం ప్రకటించి మోసం చేశారు.సమాజానికి మంచి పౌరులను అందించడంలో తల్లి దండ్రుల కంటే గురువు పాత్రే కీలకం. అటువంటి పవిత్రమైన వృత్తి నిర్వహిస్తున్న టీచర్లను ప్రభుత్వం అడుగడుగునా జగన్ ప్రభుత్వం అవమానిస్తున్నది. ప్రతినెలా జీతాలు ఇవ్వకుండా అవమానిస్తున్నారు.గురువులను గౌరవించని ప్రభుత్వానికి సన్మానించే అర్హత ఉన్నదా?

## భవితకు బాట.. భవిష్యత్ గ్యారెంటీ



- చెత్త పాలన వచ్చాకే.. చెత్త పన్ను వచ్చింది
- సాతులూరులో భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచారంలో పాల్గొన్న ప్రత్తిపాటి పుల్లారావు

**చిలకలూరిపేట (చైతన్యరథం) :** చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే ప్రతి ఒక్కరి భవితకు నమ్మకమైన గ్యారెంటీ ఉంటుందని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. నాదెండ్ల మండలం సాతులూరులో నిర్వహించిన బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచార కార్యక్రమంలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి మహిళలు, యువతతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలో గడప గడపన సమస్యలు ఏకరవు పెట్టారు. మినీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేసి తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాలు మహాశక్తి, యువగళం, అన్నదాత, ఇంటింటికీ నీరు, పూర్ టు రిచ్, బీసీ రక్షణ చట్టం గురించి వివరించారు. అనంతరం గ్రామస్థులతో ప్రజావేదిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో ప్రజలు ఆలోచించాలన్నారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక యువత పక్కరాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం విద్యుత్తు, నిత్యావసరాల ధరలు విపరీతంగా పెంచిందని.. ఆకాశన్నంటు తున్న ధరలతో పేద, మధ్య తరగతి ప్రజలు బతకలేని దుస్థితి ఏర్పడిందన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చాక 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిందని.. మరోవైపు అప్రకటిత కోతలతో ప్రజలను అల్లాడిస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా వివిధ రూపాల్లో పన్నులు వేశారని.. చివరకు చెత్తపై కూడా పన్ను వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈసారి మళ్లీ జగన్ గెలిస్తే పీల్చే గాలిపై కూడా పన్ను వేస్తారేమోనని ప్రజలు భయపడుతున్నారని విమర్శించారు. పేదల సంక్షేమానికి తెదేపా గ్యారెంటీ ఇస్తోందని అభిప్రాయపడ్డారు. చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడని.. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు మళ్లీ సీఎం కావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా

## భారత సార్వభౌమాధికారాన్ని అంగీకరిస్తా, రాజ్యాంగానికి విధేయంగా ఉంటా!

**- సుప్రీంకోర్టులో ఎన్సీ నేత లోన్ అఫిడవిట్**



**న్యూఢిల్లీ:** సుప్రీం కోర్టు ఆదేశాలతో నేషనల్ కాన్ఫరెన్స్ నేత మహ్మద్ అక్బర్ లోన్ దిగొచ్చారు. భారత సార్వభౌమాధికారాన్ని అంగీకరించడంతో పాటు రాజ్యాంగం పట్ల విధేయతను చాటుతూ అఫిడవిట్ (ప్రమాణ పత్రం) దాఖలు చేశారు. 2018లో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జమ్మూ- కశ్మీర్ అసెంబ్లీలో ఆయన 'పాకిస్థాన్ జిందాబాద్' అంటూ నినదించారనే విషయం సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి రావడంతో భారత సార్వభౌమాధికారాన్ని అంగీకరించడంతో పాటు రాజ్యాంగం పట్ల విధేయంగా ఉంటానని ప్రమాణ పత్రం దాఖలు చేయాలని ఉత్తర్వులిచ్చిన విషయం తెలిసిందే. జమ్మూ- కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370 రద్దును సవాల్ చేసిన వారిలో అక్బర్ లోన్ ప్రధాన పిటిషనరు. ఆయన తరపున కేసు వాదిస్తున్న కపిల్ సిబల్ మంగళవారం సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనానికి ఈ మేరకు అఫిడవిట్ సమర్పించారు. తాము ఈ ప్రమాణ పత్రాన్ని పరిశీలిస్తామని రాజ్యాంగ ధర్మాసనం ఈ సందర్భంగా తెలిపింది. కేంద్రం తరపున వాదనలు వినిపిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఈ అఫిడవిట్‌పై పెదవి విరిచారు. గతంలో జరిగినదానికి సంబంధించి లోన్ ఎటువంటి పశ్చాత్తాపం వ్యక్తం చేయలేదని పేర్కొన్నారు. కోర్టు దీనిపై దృష్టి సారించాలని కోరారు.

# దేశం పేరు ఇక భారత్‌గా మారనుందా!?

న్యూఢిల్లీ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరో సంచలనం సృష్టించబోతున్నట్లు కనిపిస్తోంది.మన దేశం పేరును ఆంగ్లంలోనూ ఇండియా నుంచి 'భారత్'గా మార్చనున్నారా? రాజ్యాంగాన్ని సవరించి తీర్మానం చేయనున్నారా? ప్రస్తుత రాజకీయ పరిణామాలతో ఇప్పుడు ఈ ఊహాగానాలు జోరందుకున్నాయి. అసలేం జరిగిందంటే.. భారత్ అధ్యక్షతన ఈ వారాంతంలో జీ-20 శిఖరాగ్ర సదస్సు జరగనుంది. ఈ సమావేశానికి ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల అధినేతలు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో వీరికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సెప్టెంబరు 9వ తేదీన ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఇందుకోసం రాష్ట్రపతి భవన్ నుంచి ఇప్పటికే అతిథులకు ఆహ్వానం అందింది. అయితే, ఈ ఆహ్వానంపై 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా'కు బదులుగా 'ప్రెసిడెంట్ అఫ్ భారత్'అని ముద్రించి ఉండటం ప్రాధాన్యత సంతరించుకుంది.

ఇండియా, అంటే భారత్, రాష్ట్రాల సమాఖ్య' అని రాజ్యాంగంలోని ఆర్టికల్ 1 స్పష్టంగా చెబుతోంది. దీని ప్రకారం.. మన దేశం పేరు 'ఇండియా' లేదా 'భారత్. ఈ రెండూ అధికారిక పేర్లే. అనధికారికంగా ఏ పేరుతోనైనా పిలుచుకోవచ్చు. అయితే, తాజాగా రాష్ట్రపతి ఇచ్చిన అహ్వాన లేఖలో "ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని మాత్రమే పేర్కొనడంతో... ఇండియా పేరును 'భారత్‌గా మార్చనున్నారా..? అనే ప్రశ్నలు వస్తున్నాయి. ఇలా ఇండియా పేరు మార్పు ప్రస్తావన గతంలో లోక్‌సభలోనూ వచ్చింది. ఈ పేరును మార్చాలంటూ సుప్రీం కోర్టులో గతంలో అనేక పిటిషన్లు వేసినప్పటికీ... వాటిని మాత్రం భారత అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది.

### ప్రత్యేక సమావేశాల్లోనే పేరు మార్పు..?

అటు జీ-20 సదస్సు కోసం రూపొందించిన బుక్ లెట్ లోనూ దేశం పేరు 'భారత్' అని పేర్కొన్నారు. 'భారత్, మదర్ అఫ్ డెమోక్రసీ' అని అందులో రాశారు. ఈ పరిణామాల నేపథ్యంలో దేశం పేరు మార్పుపై ఊహాగానాలు జోరందుకున్నాయి. ఆంగ్లంలోనూ 'ఇండియా' నుంచి 'భారత్ గా పేరు మారుస్తూ ప్రధాని మోదీ ప్రభుత్వం ప్రత్యేక తీర్మానం తీసుకురానున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం రాజ్యాంగంలో 'ఇండియా: దటీజ్ భారత్' అని ఉండగా.. ఇకపై 'భారత్' అనే పేరు మాత్రమే ఉండేలా సవరణ చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 18 నుంచి 22 మధ్య ఐదు రోజుల పాటు జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఈ ప్రతిపాదనలు తీసుకురానున్నట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ, డిజిటల్ ఇండియా వంటివాటి సరసన దేశం పేరు మార్పు కూడా జత కలవబోతున్నట్లు తెలుస్తోంది. మన దేశం పేరును 'ఇండియా'కు బదులుగా 'భారత్' అని మార్చేందుకు కసరత్తు చేస్తున్నట్లు సంకేతాలు అందుతున్నాయి. ఇప్పటికే ఆరెస్సెస్ చీఫ్ మన దేశాన్ని భారత్ అని పిలవాలని అంటున్నారు. తాజాగా రాష్ట్రపతి భవన్ కూడా జీ20 దేశాధినేతలకు పంపిన ఆహ్వాన పత్రికల్లో 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా'కు బదులుగా 'ప్రెసిడెంట్ అఫ్ భారత్' అని పేర్కొంది. ఈ పరిణామాలపై కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.

### రాజ్యాంగ సవరణ అవసరం

ఒకవేళ 'ఇండియా'కు బదులు 'భారత్‌గా మార్చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించుకుంటే మాత్రం.. రాజ్యాంగ సవరణ చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం అర్టికల్ 1లో సవరణ చేసేందుకు బిల్లును ప్రవేశపెట్టాలి. అయితే సాధారణ మెజార్టీతో (మొత్తం సభ్యుల్లో 50 శాతం కంటే ఎక్కువ) దీన్ని సవరించడం వీలుకాదు. ఆర్టికల్ 1ను సవరించాలంటే ప్రత్యేక మెజార్టీ (మూడింట రెండొంతుల మెజార్టీ)తో రాజ్యాంగ సవరణ చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే 'భారత్'గా మార్చేందుకు సంబంధించిన బిల్లును ఈ నెల మూడో వారంలో (సెప్టెంబర్ 18 నుంచి 22వరకు) జరిగే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లోనే ప్రవేశపెట్టనున్నారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

### ఆ పుస్తకంలో కూడా..

అదే విధంగా విదేశీ ప్రతినిధులకు మన దేశ అధికారులకు ఓ పుస్తకాన్ని అందజేశారు. ఈ పుస్తకం శీర్షిక "భారత్, ది మదర్ అఫ్ డెమొక్రసీ" (భారత్, ప్రజాస్వామ్యానికి తల్లి). మన దేశం వేలాది సంవత్సరాల నుంచి ప్రజాస్వామిక విలువలతో

**ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో బిల్లు రాబోతోందా?**

**జీ-20 దేశాధినేతలకు రాష్ట్రపతి ఆహ్వానంతో రేగిన కలకలం**

**'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా'కు బదులుగా 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని ముద్రణ**

మనుగడ సాగిస్తోందని తెలిపేందుకు ఈ చర్య తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పుస్తకం ప్రారంభంలో, "భారత్‌లో, అంటే ఇండియాలో, రికార్డయిన ప్రాచీన చరిత్ర నుంచి పాలనలో ప్రజల సమ్మతిని తీసుకోవడం జీవనంలో ఓ భాగం" అని రాశారు.

### మరోవైపు, మంగళవారం ఉదయం అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ కూడా దీనిపై ఓ ట్వీట్ చేశారు

"రిపబ్లిక్ ఆఫ్ భారత్ - మన నాగరికత అమృత్కాల్ వైపు వేగంగా అడుగులు వేస్తుండటం గర్వంగా ఉంది" అని రాసుకొచ్చారు. దేశం పేరు మార్పుపై వస్తున్న ఊహాగానాలకు ఈ ట్వీట్ మరింత బలం చేకూర్చినట్లయింది. అయితే దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఈ మార్పును బీజేపీ నేతలు స్వాగతిస్తుండగా, ప్రతిపక్ష కాంగ్రెస్ నుంచి అభ్యంతరం వ్యక్తమైంది.

### రచ్చ మొదలైనది ఎప్పుడంటే..

కేంద్రంలోని అధికార 'జాతీయ ప్రజాతంత్ర కూటమి' (ఎన్డీయే) పై పోరుకు జట్టు కట్టిన విపక్షాలు తమ కూటమి పేరును ఇండియన్ నేషనల్ డెవలప్మెంటల్ ఇన్ క్లూజివ్ అలయెన్స్ (ఐ.ఎన్.డి.ఐ.ఏ-ఇండియా)గా ప్రకటించిన విషయం తెలిసిందే. దేశం పేరు మీదుగా తమ కూటమికి పేరు పెట్టుకోవడంపై అప్పట్లో భాజపా నేతల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. అ తర్వాత దేశం పేరును 'భారత్' అని మార్చాలంటూ డిమాండ్లు కూడా వినిపించాయి. ఈ క్రమంలోనే పేరు మార్పుపై ఊహాగానాలు రావడంతో దేశ రాజకీయాలు మరోసారి వేడెక్కాయి.

### వ్యతిరేకించిన కాంగ్రెస్

"జీ-20 విందు కోసం 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా'కు బదులుగా 'ప్రెసిడెంట్ అఫ్ భారత్' అనే పేరుతో రాష్ట్రపతి భవన్ ఆహ్వానం పంపింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 1లో ఇంతకుముందు 'ఇండియా దటీజ్ భారత్' అని ఉంటుంది. కానీ ఇప్పుడు మోదీ సర్కార్ వల్ల దీన్ని.. 'భారత్ దటీజ్ ఇండియా, రాష్ట్రాల సమాఖ్య' అని చదవాలి. ఇది రాష్ట్రాల సమాఖ్యపైనా జరుగుతోన్న దాడి" అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ సామాజిక మాధ్యమాల వేదికగా కేంద్రంపై ధ్వజమెత్తారు.

### దేశం పట్ల కాంగ్రెస్‌కు గౌరవం లేదు: జేపీ నడ్డా


బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా స్పందిస్తూ, దేశ గౌరవానికి, గర్వకారణంగా నిలిచేవాటికి సంబంధించిన ప్రతి అంశంపైనా కాంగ్రెస్ ఎందుకు అభ్యంతరం వ్యక్తం చేస్తోందని ప్రశ్నించారు. 'భారత్ జోడో' అంటూ రాజకీయ యాత్రలు చేయడమెందుకు? 'భారత్ మాతా కీ జై' నినాదాన్ని ద్వేషించడం ఎందుకు? అని నిలదీశారు. దేశం పట్ల, రాజ్యాంగం, రాజ్యాంగ వ్యవస్థల పట్ల కాంగ్రెస్ పార్టీకి గౌరవం లేదని స్పష్టమవుతోందన్నారు. ఆయన (జైరామ్ రమేశ్) ఓ కుటుంబం ముఖస్తుతి కోసమే మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ జాతి వ్యతిరేక, రాజ్యాంగ వ్యతిరేక ఉద్దేశాల గురించి యావత్తు దేశానికి తెలుసునని చెప్పారు.

### భారత్ అనే పిలవాలి: ఆరెస్సెస్ చీఫ్

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్ ఇటీవల మాట్లాడుతూ, 'ఇండియా' అనే పదాన్ని వాడటం మానేయాలని, 'భారత్' అని పిలవాలని కోరారు. భారత్ పేరు ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారత్‌యే అవుతుందన్నారు. రాసేటపుడు, మాట్లాడేటపుడు భారత్ అనే పిలవాలన్నారు.

### రాహుల్ గాంధీ వ్యాఖ్యలు

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, రానున్న లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీయే, ఇండియా మధ్య పోరాటం జరుగుతుందన్నారు. ప్రధాని మోదీ, ఇండియా మధ్య.. బీజేపీ భావజాలం, ఇండియా మధ్య పోరాటం జరుగుతుందన్నారు.



On the occasion of G20 Summit

सत्यमेव जयते

The President of Bharat
requests the pleasure of the company of
[redacted]
at Dinner
on Saturday, September 09, 2023 at 2000 hrs

| RSVP | Venue |
| --- | --- |
| Protocol Section | Multifunction Hall,Level-3, |
| Ministry of External Affairs | Bharat Mandapam, |
| cntn.protocol1@mea.gov.in | New Delhi. |

'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా'కు బదులుగా 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని ముద్రించి వివిధ దేశాధి నేతలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పంపించిన ఆహ్వాన పత్రిక

ఇండియాకు వ్యతిరేకంగా ఎవరైనా నిలబడితే ఏం జరుగుతుందో తెలుసా? ఎవరు గెలుస్తారో తెలుసా? అన్నారు.

### ప్రతిపక్షాలపై మోదీ విమర్శలు

ప్రధాని మోదీ మాట్లాడుతూ, ప్రతిపక్షాలు తమ కూటమి పేరును మార్చుకోవడం ద్వారా తమ పాపాలను కడిగేసుకోవాలని ప్రయత్నిస్తున్నాయన్నారు. పేదలకు వ్యతిరేకంగా ఎలా వ్యవహరించినదీ కనిపించకుండా దాచిపెట్టుకోవడం కోసం తమ కూటమికి యూపీఏ పేరును ఇండియా అని మార్చుకున్నాయని దుయ్యబట్టారు. ఇండియా అనే పేరును దేశభక్తితో పెట్టుకోలేదని, దేశాన్ని దోచుకోవాలనే ఉద్దేశంతోనే ఆ పేరు పెట్టుకున్నారని మండిపడ్డారు.

### మరి విపక్ష కూటమి పేరు 'భారత్'గా మార్చుకుంటేనో: కేజ్రివాల్

విపక్ష కూటమి 'ఇండియా' అని పేరు పెట్టుకోవడంతో భాజపా ఆందోళనలో ఉందని.. మరి ఇప్పుడు అదే కూటమి భారత్ అని పెట్టుకుంటే ఆ పేరునూ మార్చేస్తారా? అని ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్ ప్రశ్నించారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "దీనిపై అధికారిక సమాచారం ఏమీ లేదు. కానీ అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇదంతా ఎందుకు జరుగుతోంది? కొన్ని పార్టీలు ఏకతాటిపైకి వచ్చి 'ఇండియా'గా కూటమిని ఏర్పాటు చేయడం వల్లే. ఒకవేళ 'ఇండియా' కూటమి తన పేరును 'భారత్' అని మారిస్తే.. అప్పుడు భారత్ పేరును కూడా మారుస్తారా? ఇది ద్రోహం. విపక్ష కూటమి వల్ల భాజపాలో కలవరం నెలకొంది. అందుకే ఒకే దేశం-ఒకేసారి ఎన్నిక ప్రతిపాదనతో ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రయత్నిస్తోంది" అని అన్నారు.

### భాజపాలో 'ఇండియా' కలవరం: స్టాలిన్

"నియంతగా వ్యవహరిస్తోన్న భాజపా సర్కారును గద్దె దించేందుకు విపక్షాలన్నీ ఏకతాటిపైకి రావడం వల్లే 'ఇండియా' పేరును భారత్‌గా మార్చాలనుకుంటున్నారు. భారతదేశంలో మార్పు తీసుకొచ్చి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దగలుగుతామని అధికారంలోకి వచ్చిన భాజపా.. 9ఏళ్ల తర్వాత 'భారత్ అని పేరు మార్చాలనుకోవడాన్ని మనం చూస్తున్నాం. విపక్షాల ఐక్యతలో ఉన్న బలాన్ని గుర్తించిన భాజపాలో 'ఇండియా' అనే పదం కలవరం రేపుతోంది. భాజపాకు 'ఇండియా' అధికారాన్ని దూరం చేస్తుంది" అని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ట్వీట్ చేశారు.

### దేశం పేరు మార్చే అధికారం ఎవరికీ లేదు.. శరద్ పవార్

"దేశం పేరు విషయంలో అధికార పార్టీ ఎందుకింత కంగారుపడుతోందో అర్థం కావట్లేదని ఎన్సీపీ అధినేత శరద్ పవార్ అన్నారు. రాజ్యాంగంలో 'ఇండియా' పేరును మారుస్తారా? అన్నదానిపై నాకు సమాచారం లేదు. దీనిపై విపక్ష కూటమి సమావేశంలో చర్చిస్తాం. అయితే, ఈ దేశం పేరు మార్చే అధికారం ఎవరికీ లేదన్నారు.

### ఉన్నట్టుండి మార్చాల్సిన అవసరం ఏమొచ్చింది?: మమత

"ఇండియా అనే పేరును మారుస్తున్నారని తెలిసిందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అన్నారు. ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ పేరుతో జీ-20 విందుకు ఆహ్వానాలు పంపారు. మన దేశాన్ని 'భారత్' అని పిలుస్తాం కదా..! ఇందులో కొత్తేముంది? అంగ్లంలో 'ఇండియా' అని కూడా అంటాం. ప్రపంచమంతా మన దేశం పేరు 'ఇండియా' అనే తెలుసు. ఇప్పుడు ఉన్నట్టుండి దేశం పేరును మార్చాల్సిన అవసరం ఏమొచ్చింది? చరిత్రను తిరగరాయాలని చూస్తున్నారని మమత ప్రశ్నించారు.

### భాజపా అసహనానికి నిదర్శనం.. మెహబూబా

"భిన్నత్వంలో ఏకత్వం అనే ప్రాథమిక సూత్రం భాజపాకు నచ్చట్లేదని జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ అన్నారు. ఆంగ్లంలోనూ ఇండియా పేరును 'భారత్' అని మార్చాలనుకోవడం వారి అసహనానికి నిదర్శనం. స్వతంత్ర భారతంలో తొలిసారి భారీ మెజార్టీ ఉన్న ఓ పార్టీ యావత్ దేశాన్ని తమ నియంత రాజ్యంగా భావిస్తోందని విమర్శించారు.

### భారత్ అని మార్చాల్సిన అవసరం లేదు: కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

ఇండియా అనే పేరును దేశం మొత్తం ఆమోదించిందని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్నారు. ప్రత్యేకంగా భారత్ అని మార్చాల్సిన అవసరం లేదు. రాజ్యాంగంలోనే ఇండియా అంటే భారత్ అని ఉందన్నారు.

### ఎప్పుడో మార్చాల్సింది: వీరేంద్ర సెహ్వాగ్

క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ చేసిన ట్వీట్‌లో, పేరు మనకు గర్వకారణంగా నిలిచేదిగా ఉండాలని తాను ఎల్లప్పుడూ విశ్వసిస్తానని తెలిపారు. మనం భారతీయులమని, ఇండియా అనే పేరును బ్రిటిషర్లు పెట్టారని తెలిపారు. మన అసలు పేరు 'భారత్'ను అధికారికంగా చాలా కాలం క్రితమే తిరిగి తీసుకుని రావలసిందని అన్నారు. ఈసారి ప్రపంచ కప్ క్రికెట్ పోటీల్లో ఆడే భారతీయ క్రికెటర్ల జెర్సీలపైన 'భారత్' అని ముద్రించే విధంగా చర్యలు తీసుకోవాలని బీసీసీఐ, జయ్ షాలను కోరుతున్నానని తెలిపారు.

### భారత్ మాతా కీ జై: అమితాబ్

అమితాబ్ బచ్చన్ మంగళవారం చేసిన ట్వీట్‌లో, భారత్ మాతా కీ జై అని నినదించారు. దీనికి భారత దేశ జాతీయ పతాకం మువ్వన్నెల జెండాను జత చేశారు. అమితాబ్ ట్వీట్‌కు చాలా మంది నెటిజన్లు సానుకూలంగా స్పందించారు. జైహో, జై హింద్-జై భారత్... అంటూ ట్వీట్ చేశారు.

వచ్చే ఆరు నెలల్లో..

# జగన్ ప్రభుత్వాన్ని పీకేయనున్న ప్రజలు

- మహిళలకు సామూహిక సీమంత కార్యక్రమం
- గద్దమనుగు ప్రజా వేదికలో తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



గద్దమనుగు (చైతన్యరథం) : అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజలు అల్లాడుతున్నారు. ప్రజలు రోడ్ల పైకి వచ్చి విద్యుత్ కార్యాలయాలను ముట్టడించే పరిస్థితి ఏర్పడిందని వచ్చే ఆరు నెలల్లో జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు పీకేస్తారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు జగన్ సర్కార్ పై విరుచుకు పడ్డారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండలం గద్దమనుగు గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు. "అవినీతి వద్దు .. వైసీపీ వద్దు...క్రైమ్ వద్దు.." సిగ్నేచర్ బోర్డుపై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవినేని మాట్లాడుతూ...'మహాశక్తి' పేరుతో ప్రకటించిన పథకం ద్వారా మహిళా సాధికారత చేకూర్చడం, తల్లికి వందనం కింద బిడ్డలను చదివించేందుకు ఒక్కొక్కరికి రూ.15,000 ఇవ్వనున్నాము. ఆడబిడ్డ నిధి ద్వారా 18 పైబడి 60 సంవత్సరాలలోపు వయసున్న ప్రతి మహిళకు నెలకు రూ.1,500 ఆర్థిక సహాయం చేయనున్నాము. ఆడపడుచులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించనున్నాము. పెరిగిన వంట గ్యాస్ ధరల భారం తగ్గించడానికి ప్రతి ఇంటికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్ల ఇస్తామని ఇప్పటికే ప్రకటించిన పార్టీ అధినేత.. తాజాగా అవసరమైతే నాలుగో సిలిండర్‌ను కూడా అందిస్తామని హామీ ఇచ్చారు. పైవాటితో పాటు సాగు భారమై రైతన్నలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని.. వారికి అండగా ఉండేందుకు సంవత్సరానికి రూ.20వేల ఆర్థిక సహాయం చేస్తామని, యువగళం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు నెలకు రూ.3,000 ఆర్థిక సహాయం, 5ఏళ్లలో రూ.20 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆయన అన్నారు. బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం, ఇంటింటికి ఉచితంగా రక్షిత తాగునీటి కుళాయి కల్పించనున్నామని తెలియజేశారు. పేదరికాన్ని రూపుమాపేందుకు పీ4 విధానం ద్వారా 'పూర్ టు రిచ్' కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలుగుదేశం పార్టీ ఇప్పటికే ప్రకటించింది. ప్రజావేదిక కార్యక్రమం అనంతరం గ్రామంలో సామూహిక సీమంత కార్యక్రమాన్ని మహిళలకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు ఎం. దారు నాయక్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి జువ్వా రామకృష్ణ (రాంబాబు), క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జులు, గ్రామ మండల తెలుగుదేశం పార్టీ నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి

- మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి



నంద్యాల (చైతన్యరథం) : ఈనెల ఎనిమిదో తేదీన మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు భవిష్యత్తుకు గ్యారెంటీ - ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమానికి నంద్యాల పర్యటనకు వస్తున్న సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, నంద్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ భూమా బ్రహ్మానందరెడ్డి అధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. నంద్యాల పట్టణ, నంద్యాల మండల, గోస్పాడు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, టీడీపీ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ నంద్యాలలో శుక్రవారం జరిగే చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని, పట్టణంలోని గాంధీ చౌక్ లో శుక్రవారం సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు బహిరంగ సభ ఉంటుందని, రాత్రి అర్కే ఫంక్షన్ హాల్ నందు రాత్రి బస చేసి శనివారం ఉదయం బిసిల సభ, నాయకులు, కార్యకర్తలతో పరిచయ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కావున చంద్రబాబు పర్యటనకు పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

# రోజురోజుకు బలం పుంజుకుంటున్న టీడీపీ

- కందుకూరు టీడీపీలోకి జోరుగా చేరికలు
- ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పార్టీలో చేరిన 11 కుటుంబాలు




కందుకూరు (చైతన్యరథం) : తెలుగుదేశం పార్టీ రోజురోజుకు బలం పుంజుకుంటోందని నియోజకవర్గ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. టీడీపీలో కార్యకర్తలకు కల్పిస్తున్న భరోసాతో, అనేకమంది పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారు. తాజాగా ఉలవపాడు మండలం కరేడు పంచాయితీలోని మందబైట సంఘం (యానాది కాలనీ) కు చెందిన 11 కుటుంబాల వారు, వైసీపీకి గుడ్ బై చెప్పి, తెలుగుదేశం పార్టీలో చేరారు. ఇంటూరి నాగేశ్వరరావు వారందరికీ పసుపు కండువాలు కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మానికల విష్ణువర్ధన్, మానికల కమలతేజ, కొమరగిరి కార్తీక్, పాలకీర్తి శ్రీహరి, కొమరగిరి శ్రీకాంత్, మానికల విజయదుర్గ, మానికల శివకుమార్, మానికల చరణ్, తలపల రాజేష్, పొట్లూరి శ్రీనివాసులు, వీసం బాలరాజు కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేయాలని, రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులను తోటి కాలనీవాసులకు వివరించి, వారు కూడా పార్టీకి మద్దతు ఇచ్చేలా కష్టపడాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో ఇంటూరి నాగేశ్వరరావు గారి గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని, కొత్తగా పార్టీలో చేరిన వారు తెలిపారు. కరేడు గ్రామ పార్టీ అధ్యక్షుడు కన్నా ప్రసాద్, సీనియర్ నాయకులు పోలుబోయిన శ్రీనివాసులు, మెట్టా శ్రీనివాసరెడ్డి, కాటాబత్తిన వెంకటేశ్వర్లు, తన్నీరు బ్రహ్మయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

నారా లోకేష్ సహకారంతో

# మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

- స్త్రీ శక్తి సంక్షేమం పేరుతో 50 మంది మహిళలకు ఉచితంగా శిక్షణ, కుట్టు మిషన్లు అందిస్తున్న నారా లోకేష్
- దుగ్గిరాలలో శిక్షణ పొందిన "23"వ బ్యాచ్ మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ



మంగళగిరి (చైతన్యరథం) : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా మహిళలకు ఉచితంగా శిక్షణ ఇవ్వడంతో పాటు స్వయం ఉపాధికి మార్గం చూపేందుకు ఉచితంగా కుట్టు మిషన్లు అందిస్తున్నట్లు రాష్ట్ర టీడీపీ మహిళ ప్రధాన కారదర్శి ఆకుల జయసత్య పేర్కొన్నారు. స్త్రీ శక్తి కార్యక్రమంలో భాగంగా దుగ్గిరాల మండలంలో 60 రోజుల పాటు శిక్షణ పూర్తి చేసుకున్న 23వ బ్యాచ్‌కు చెందిన 50 మందికి మంగళవారం నియోజకవర్గ తెలుగుమహిళ అధ్యక్షురాలు అరుద్ర భూలక్ష్మి అధ్వర్యంలో టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేశారు. మహిళల అభ్యున్నతి కోసం, వారి జీవనోపాధి కోసం కృషి చేస్తున్న నారా లోకేష్‌కు కుట్టుమిషన్లు అందుకున్న లబ్ధిదారులు ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆకుల జయసత్య మాట్లాడుతూ నియోజవర్గ మహిళలకు స్త్రీ శక్తి పథకం ఎంతగానో దోహదపడుతుందన్నారు.

కుట్టు మిషన్లు అందుకున్న వారు స్వతహాగా ఎదుగుతూ వారి కుటుంబానికి, నారా లోకేష్ గారికి మంచి పేరు తీసుకురావాలని అకాంక్షించారు. ఇప్పటి వరకు మంగళగిరి పట్టణం, మంగళగిరి రూరల్‌లో 14 బ్యాచ్‌లు, తాడేపల్లి పట్టణం, తాడేపల్లి రూరల్‌లో 5 బ్యాచ్‌లు, దుగ్గిరాల మండలంలో 4 బ్యాచ్‌లకు ఉచితంగా శిక్షణ ఇచ్చి కుట్టు మిషన్లు అందించినట్లు చెప్పారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుంటుందని తెలిపారు. టీడీపీ అధికారంలోకి వస్తూనే నారా లోకేష్ నియోజకవర్గంలో ఉన్న అసైన్డ్, కొండ, వాగు, అటవీ, రైల్వే ఇతర భూముల్లో నివసిస్తున్న పేదల ఇళ్లను క్రమ బద్దీకరించి పట్టాలు అందజేస్తారని, నియోజకవర్గంలో నివసిస్తున్న ఇళ్లు లేని నిరుపేదలకు 20 వేల ఇళ్లు నిర్మించి ఇస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, నియోజకవర్గ మహిళ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, చిలువూరు సెగ్మెంట్-2 ఎంపీటీసీ సీహెచ్ మరియరోజమ్మ, చిలువూరు సర్పంచ్ సీహెచ్ మాణిక్యం, తుమ్మపూడి శివకోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 24 వ డివిజన్‌లో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీలో పాల్గొన్న కోటంరెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): రూరల్ నియోజకవర్గ పరిధిలోని 24వ డివిజన్, కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలోనెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మరియు రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య పాల్గొన్నారు. కోటంరెడ్డి మాట్లాడుతూ.. ఈ కష్టకాలంలో నాకు అండగా ఇంతపెద్ద ఎత్తున విచ్చేసిన నా అక్క, చెల్లి, అన్న, తమ్ముళ్లకు ప్రతి ఒక్కరికి చేతులు జోడించి, నా తల్లి, నా తండ్రి వయసు ఉండే వారికి పాదాభి వందనం చేస్తున్నానని ఆయన అన్నారు. ఎమ్మెల్యే అంటే మా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి లాగా ఉండాలి అనే విధంగా సగర్వంగా చెప్పుకునేలా పనిచేస్తానని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం గడిచిన 9 ఏళ్లుగా నిత్యం ప్రజల్లోనే ఉన్నా. పార్టీలకు అతీతంగా నన్ను గుండెల్లో పెట్టుకున్నందు కు మీకు రుణపడి ఉంటానని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో 24వ డివిజన్ కార్పొరేటర్ అరవ శాంతి, అరవ శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జ్ కనపర్తి గంగాధర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ జలదంకి సుధాకర్, కొండేటి భాస్కర్ రావు,వేల్పుల అజయ్, హృదయ్ కుమార్, ఆవుల వెంకటేశ్వర్లు, టీ.సుదా రవింద్ర, ఆవుల సుబ్రహ్మణ్యం, సాయి ప్రసాద్,శివ ప్రసాద్, దేవరాల శశిధర్ యాదవ్, గుమ్మ చెంచయ్య, గుండాల మస్తానయ్య, రాము, ఉడతా సుధాకర్, ఉషారాణి, గొను చిట్టిబాబు, శ్రీలక్ష్మి సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.



వేంపల్లిలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం పై మండల టీడీపీ నాయకులకు మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి దిశ నిర్దేశం చేశారు. సీఎం జగన్మోహన్ రెడ్డి రైతులను పట్టించుకోవడం లేదు..
ఖరీఫ్ లో వర్షాలు లేక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలను పట్టించుకోకుండా సీఎం లండన్ కు వెళ్లారు. ప్రభుత్వం నాలుగైదు రోజుల్లో రైతులను పట్టించుకోకపోతే అన్ని తాసిల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా చేస్తాం.

# విజయవాడ అభివృద్ధి చెందాలంటే టీడీపీ అధికారంలోకి రావాలి

- 6వ డివిజన్ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్
- టీడీపీ హయాంలో సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందేవి
- దేవాలయం పున: నిర్మాణానికి రూ.30వేలు విరాళం
- సొంత నిధులతో స్వయం ఉపాధి నిమిత్తం తోపుడు బండ్లను పంపిణీ చేసిన గద్దె



విజయవాడ తూర్పు (చైతన్యరథం) : నగరం అభివృద్ధి చెంది రాజధానిగా మారాలంటే వచ్చే ఎన్నికల్లో నగరవాసులంతా టీడీపీకి ఓట్లు వేసి చంద్రబాబునాయుడుకి అండగా ఉండాలని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 6వ డివిజన్ పరిధిలోని కోకోకోలా స్ట్రీట్ వీధిలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం మంగళవారం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హజరై ప్రతి ఇంటికి వెళ్ళి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాల గురించి, అ పథకాల వల్ల ఒక్కొక్క కుటుంబానికి జరిగే అర్థిక లబ్ది గురించి కరపత్రాలను అందచేసి గణాంకాలతో పాటుగా వివరించారు. అనంతరం స్వయం ఉపాధి నిమిత్తం బోయిడి జాలమ్మకు రూ.25 వేలు విలువ చేసే టిఫిన్ బండిని, క.పోలినాయుడు రూ.20 వేలు విలువ చేసే ప్లాట్ ఫారం రిక్షా, పి.సత్యంకు రూ.20 వేలు విలువ చేసే ప్లాట్ ఫారం రిక్షా బండిని గద్దె రామమోహన్ సొంత నిధులతో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ విజయవాడ వంటి నగరం రాష్ట్ర రాజధానిగా మారే అదృష్టాన్ని చంద్రబాబు కల్పించారన్నారు. చంద్రబాబునాయుడు అమరావతిని రాజధానిగా ప్రకటించి ఎంతో మేలు చేశారని చెప్పారు.

విజయవాడ నగరానికి వచ్చిన అదృష్టాన్ని వైఎస్. జగన్మోహన్రెడ్డి చెడగొట్టాడని అన్నారు. హైదరాబాద్, కలకత్తా వంటి నగరాలు రాజధాని కాబట్టే అభివృద్ధి చెందాయని అన్నారు. రాజధాని అయితేనే కార్మికులకు పనులు ఉండి అన్ని వర్గాల వారికి వ్యాపారాలు జరుగుతాయని చెప్పారు. జగన్మోహన్రెడ్డి విజయవాడ నుంచి రాజధానిని తీసుకువెళ్ళి మరో చోట ఏర్పాటు చేయడం వల్ల తీవ్రంగా నష్టపోయేది ఇక్కడి ప్రజలేనని అన్నారు. చంద్రబాబునాయుడు కల్పించిన సువర్ణ అవకాశాన్ని జగన్మోహన్రెడ్డి చెడగొడుతున్నారని అన్నారు. వైఎస్. జగన్మోహన్రెడ్డి తన ప్యాలెస్ ను తాడేపల్లిలో కాకపోతే విశాఖపట్నం లేదా హైదరాబాద్ లో కట్టుకుంటారని కాని ప్రజల పరిస్థితి అలా కాదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో విజయవాడ నగరం రాజధానిగా మారి అభివృద్ధి చెందాలని కోరుకునే ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేయాలని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కోరారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే విజయవాడ నగరం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ప్రతి ఒక్కరూ వచ్చే ఎన్నికల్లో చంద్రబాబునాయుడికి మద్దతుగా ఉండాలని ఆయన కోరారు.

6వ డివిజన్ తెదేపా అధ్యక్షుడు పడాల గంగాధర్ మాట్లాడుతూ డివిజన్ లో పర్యటించి ఎన్నో సమస్యలను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ స్వయంగా తెల్సుకున్నారని చెప్పారు. ప్రజలు ఎలా ఇబ్బందులు పడుతున్నారు, వారికి ఎలా సహాయం చేయాలనే ఆలోచనల్లో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఉన్నారన్నారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఇచ్చిన తోపుడు బండ్లు, ఇస్త్రీబండ్లను రోడ్ల పక్కన ఉంచకూడదని వాటిని తొలగించాలని స్థానిక కార్పొరేటర్, వైఎస్సార్సీపీ నాయకులు ఆదేశాలు జారీ చేస్తున్నారని చెప్పారు. వారి జీవనోపాధిని సైతం వైఎస్సార్సీపీ నాయకులు లేకుండా చేస్తున్నారని అన్నారు. టీడీపీ హయంలోనే ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు అందేవని అన్నారు.

దేవాలయం పున: నిర్మాణానికి రూ.30 వేలు విరాళం

కోకాకోలా వీధిలో కనకదుర్గ అమ్మవారి దేవాలయ విగ్రహ పునఃప్రతిష్ఠ చేస్తున్ననేపథ్యంలో నిర్మాణ ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఆలయ కమిటీ వారికి 30 వేల రూపాయలను విరాళంగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో పునుగుమాటి మోహనరావు, షేక్. భాషా, అమిర్నేని కరుణకుమారి, పఠాన్ మధార్సీ, మజ్జి రామినాయుడు, మొకర గురునాధం, పడాల వాసు, వద్ది సుబ్బారావు, శంకర్, ఉప్పు జానీ, వడ్డేపల్లి రాజు, వల్లెపు దుర్గారావు, ఉప్పు శివకాంత్, పడాల నాగు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎంతో మేలు చేసే సూపర్ సిక్స్ పథకాలు

- విజయవాడలో ఎమ్.ఎస్ బేగ్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ అవగాహన సదస్సు



విజయవాడ (చైతన్యరథం) : టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహానాడు వేదికగా రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు పెద్దఎత్తున లబ్ధి కలిగించబోతున్నామని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత ఎమ్.ఎస్ బేగ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు మంగళవారం విజయవాడలో నిర్వహించిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాల అమలుపై నియోజకవర్గ డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు కమిటీ, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ లు, యూనిట్ ఇన్‌ఛార్జ్, బూత్ఇన్‌ఛార్జ్‌లు రాష్ట్ర జిల్లా, అనుబంధం, యువత, మహిళ, కార్యకర్తలకు ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. పశ్చిమ నియోజకవర్గ పరిశీలకులు నల్లపాటి రాము ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఎమ్.ఎస్ బేగ్ మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మేనిఫెస్టోలోనీ అంశాల ద్వారా ప్రజలు ఏ విధంగా లబ్ది పొందుతారో వాటిని ప్రజలకు వివరిస్తు చంద్రబాబు సంతకం చేసినటువంటి గ్యారెంటీ బాండ్‌ను ప్రతి ఒక్క ఇంటికీ, ప్రతి ఒక్కరికి అందచేసే విధంగా టీడీపీ కుటుంబ సభ్యులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఓటర్ వెరిఫికేషన్ కన్వీనర్ షేక్ ఖాజా, ప్రోగ్రామ్ ట్రైనింగ్ విభాగం ఇన్‌ఛార్జ్ పత్తి రామారావు, అర్టీఎస్ ట్రయినింగ్ ఇన్‌ఛార్జ్ కోడెబోయిన స్రవంతి, జిల్లా కార్యాలయం కార్యదర్శి సారిపల్లి రాధాకృష్ణ, డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, బూత్ ఇన్‌ఛార్జ్‌లు, టీమ్ టీడీపీ కుటుంబం సభ్యులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందిస్తాం

**టీడీపీ నేత కోవెలమూడి రవీంద్ర**



గుంటూరు (చైతన్యరథం): తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తరపున సంక్షేమఫలాలు అందిస్తామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ పరిశీలకులు కనకాచారితో కలిసి క్లస్టర్లు యూనిట్లతో సమావేశం నిర్వహించారు. పార్టీ ఆదేశాల మేరకు ఈ 45రోజుల్లో ప్రతి కుటుంబాన్ని వ్యక్తిగతంగా కలవాలని, వైసీపీ ప్రభుత్వం వివిధ కారణాలు చూపుతూ ఆపేసిన పథకాలను, చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే పునరుద్ధరిస్తామని చెపుతూ, చంద్రబాబునాయుడు సంతకంతో కూడిన హామీపత్రాన్ని అందజేస్తున్నామని, దీనిని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని కోవెలముడి రవీంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్స్, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు పాల్గొన్నారు.

# బుళ్ల సముద్రంలో బాబు షూరిటీ -భవిష్యత్తు గ్యారంటీ -ప్రజావేదిక

- సంక్షేమ పథకాలను వివరిస్తూ, కరపత్రాలు పంపిణీ
- ప్రజా వేదికలో పాల్గొన్న మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి



మడకశిర (చైతన్యరథం) : శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మండలం బుళ్ల సముద్రం పంచాయతీ గ్రామంలో శ్రీ అంజనేయస్వామి దేవాలయం దగ్గర మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ గుండుమల తిప్పేస్వామి అధ్వర్యంలో క్లస్టర్ నంబర్ 7,యూనిట్ నెంబర్ 37,బూత్ నెంబర్ 178,179,180,లలో చంద్రబాబు బాబుషూరిటీ - భవిష్యత్ గ్యారంటీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ప్రజా వేదికలో కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ:- తెలుగుదేశం పార్టీ ప్రకటించిన భవిష్యత్తు కు గ్యారంటీ లోని సంక్షేమ పథకాల ద్వారా ప్రతీ కుటుంబానికి ఏడాదికి తల్లీ వందనం పేరుతో మీ ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కక్కరికి ఏడాదికి 15,000/-.ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్ళు నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500/- దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 సిలెండర్లు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. ప్రతీ రైతుకు ఏటా 20,000/- అర్థిక సహాయం. నిరుద్యోగులకు యువ గళం నిధి కింద నెలకు 3,000/- నిరుద్యోగ భృతి ఇలా అనేక సంక్షేమ పథకాలను అందిస్తామని తెలిపారు.

అదేవిధంగా ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు మనోహర్, ప్రధాన కార్యదర్శి కోట్ల రంగేగౌడ,క్లస్టర్ ఇంచార్జ్ కల్లుమర్రి నాగరాజు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడుమంజు నాథ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ జయ కుమార్, మాజీ వైసఎంపీపీ గోపాలప్ప, నియోజకవర్గ డాక్టర్ సెల్ అధ్యక్షుడు కృష్ణమూర్తి, వైటీ హళ్లి రవీంద్రా రెడ్డి, హర్ష వర్దన్ రెడ్డి,రిటైర్డ్ ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీర్ మల్లికార్జున, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రఘు రామ్,మరియు బుల్లసముద్రం మాజీ సర్పంచ్ జైపాల్, యూనిట్ ఇంచార్జ్, నాగేంద్ర, బూత్ ఇంచార్జ్ నగేష్, మారుతి, నారాయణ గౌడ, బుల్లా సముద్రం తెదేపా సీనియర్ నాయకులు బాలక్రిష్ణ, కరియన్న, హనుమంత, గంగప్ప, నరసప్ప,రంగప్ప,మల్లెగౌడ, అశ్వతప్ప, సోమశేకర్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# భవిష్యత్తుకు గ్యారెంటీ - ఇది బాబు ష్యూరిటీ : దేవదత్

తిరువూరు (చైతన్యరథం) : గంపలగూడెం మండలం, తోటమూల సెంటర్ లో బూత్ 50, 52లలో యూనిట్ ఇన్చార్జి బజ్జూరి నరసింహారావు, క్లస్టర్ ఇన్చార్జి గువ్వల వెంకటేశ్వర రెడ్డి, గంపలగూడెం మండల అధ్యక్షులు రెగళ్ళ వీరారెడ్డితో కలిసి బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రారంభించి, గ్యారంటీ పత్రాలను అందజేసిన తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జి శావల దేవదత్ గ్యారంటీ పత్రాలు అందజేస్తూ, గ్రామస్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బాబు మళ్ళీ ముఖ్యమంత్రి అవ్వాల్సిన అవసరాన్ని వివరించటం జరిగింది. బాబు ముఖ్యమంత్రి అయితే ప్రతి ఇంటికి వివిధ పథకాల ద్వారా వచ్చే లబ్దిని వివరించారు.



# అధికారంలోకి రావడానికి మోసపూరిత హామీలిచ్చిన వైసీపీ

**- నూజివీడు మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు మండిపాటు**



నూజివీడు (చైతన్యరథం): అధికారంకు ముందు ఒక మాట అధికారంలోకి వచ్చాక ఒక మాట మాట్లాడటం వైసీపీ నాయకులకు వచ్చినట్లుగా టీడీపీ నాయకులకు రాదు, అమరావతి రాజధాని బ్రహ్మాండంగా కడతానని మీ నాయకుడు చెప్పిన వీడియోలు మా దగ్గర ఉన్నాయి అదేవిధంగా నూజివీడు రాజధాని అనే చంద్రబాబు చెప్పిన వీడియోలు మీ దగ్గర ఉంటే బయట పెట్టాలని నూజివీడు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి మోసపూరిత హామీలు ఇచ్చిన ఘనత వాటిని ప్రచారం చేసి నిలబెట్టు కోలేని చేతకాని వారు వైసీపీ ప్రజా ప్రతినిధులు అన్నారు. వైసీపీ మేనిఫెస్టోలో మద్య నిషేధం, అమరావతి అభివృద్ధి, జాబ్ క్యాలెండర్, పోలవరం నిర్మాణం, చింతలపూడి ఎత్తిపోతల పథకం ఇలా చెప్పుకుంటూ పోతే దాదాపుగా వెయ్యి మోసపూరిత హామీలు ఇచ్చి, ఎన్నింటిని నిలబెట్టుకున్నారో అధికార పార్టీ నాయకులు చెప్పాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనలు చేసి పూర్తి చేశాం అంటున్నారు. ప్రజాధనాన్ని కాపాడాల్సిన బాధ్యత కూడా ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. కృష్ణా జలాల తరలింపు పథకం నూజివీడుకు తీసుకురావడం మంచిదే కానీ నాడు పనులు చేపట్టినప్పుడు నాసిరకంగా పనులు చేయటం వల్ల ఆ పథకం నూజివీడు ప్రజలకు ఉపయోగపడిన దానికన్నా ప్రజాధనం దుర్వినియోగం అయిందే ఎక్కువ అన్నారు. ప్రతినెల ఏదో ఒక చోట లీకేజీల తో మా అనుచర కాంట్రాక్టులకు డబ్బులు తెచ్చిపెడుతున్నాయని, నూజివీడు ప్రజలకు మాత్రం ప్రతిరోజు తాగునీరు అందడం లేదన్నారు. ఇక ట్రిబుల్ ఐటీ నిర్మాణం వల్ల నూజివీడు అభివృద్ధి జరిగింది ఏమీ లేదన్నారు. ఇక్కడి వారికి ట్రిబుల్ ఐటీ వల్ల ఎన్ని ఉద్యోగాలు వచ్చాయో చెప్పాలన్నారు. ఎన్నికలకు ముందు స్థానికులకు 30 శాతం ఉద్యోగాలు అన్నారు. ఆ మాట ప్రకారం కొంత ఉద్యోగాల మినహా ట్రిబుల్ ఐటీ లో 30% స్థానికులకు ఇప్పించగలిగారా, అదే సందర్భంలో మురుగునీటి సమస్యను ఎప్పుడు పరిష్కరిస్తారన్నారు. వైసిపి అధినాయకుడు ఒక్కడే మోసపూరిత హామీ ఇవ్వలేదని, స్థానిక ప్రజా ప్రతినిధి కూడా మోసపూరిత హామీ ఇచ్చాడని ముద్దరబోయిన ఎద్దేవా చేశారు.

# జీతాలు కోసం వేచిచూసే ధీనస్థితి

**- తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కల్యాణి**



హనుమాన్ జంక్షన్ (చైతన్యరథం) : టీడీపీ హయాంలో ఉపాధ్యాయులకు, స్వేచ్ఛగా, న్యాయంగా విధులు నిర్వర్తించేలా స్నేహ పూర్వక వాతావరణాన్ని చంద్రబాబు కల్పించారని తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కల్యాణి తెలిపారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పవిత్రమైన వృత్తిలో ఉంటూ భావి తరాలకు రూపకల్పన చేసే ఉపాధ్యాయులను మద్యం షాపుల ముందు సెక్యూరిటీ గార్డులుగా పనిచేయించి, హక్కుల కోసం రోడ్లమీదకు తీసుకొచ్చేలా చేసి, ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు కోసం వేచిచూసే ధీనస్థితికి జగన్ రెడ్డి తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పెద్దలు, మాతృదేవో భవ.. పితృదేవో భవ.. ఆచార్య దేవోభవ అన్నారు. ఇంతటి ఉన్నతమైన ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చి, "ఉపాధ్యాయులు దేశంలో అత్యుత్తమ ఆలోచన గలవారుగా ఉండాలి" అని గురువు జాతి గౌరవాన్ని లోకానికి చాటి చెప్పిన మేధావి, విద్యావేత్త అయిన రాధాకృష్ణన్‌ని సాయి కల్యాణి కొనియాడారు.

# మహాశక్తి పథకాలతో మహిళల జీవితాల్లో మార్పులు

- మహిళలకు డ్వాక్రా సంఘాల ద్వారా సమాజంలో గుర్తింపు తెచ్చింది తెదేపానే..
- దీపం పథకం ద్వారా మహిళ పక్షపాతిగా చంద్రబాబు నాయుడు
- మహిళలకు ఆస్తి హక్కు కల్పించిన మహనీయుడు అన్న ఎన్టీఆర్
- సంక్షేమ పథకాలను రాష్ట్రానికి పరిచయం చేసిందే టీడీపీనే..



ధర్మవరం (చైతన్యరథం) : తెదేపా మినీ మేనిఫెస్టో భవిష్యత్తుకు-గ్యారంటీ మహాశక్తి పథకాలతో మహిళల జీవితాల్లో పెను మార్పులు వచ్చాయని ధర్మవరం నియోజకవర్గ తెలుగు మహిళలు అన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పరిటాల శ్రీరామ్ సూచనల మేరకు ధర్మవరం నియోజకవర్గ తెలుగు మహిళలు భవిష్యత్తుకు గ్యారంటీ సూపర్ సిక్సర్ మినీ మేనిఫెస్టో ఇంటింటికి ప్రచారంలో భాగంగా ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండలం బత్తలపల్లి హెడ్ క్వార్టర్స్ లో తెలుగు మహిళలు భవిష్యత్తుకు గ్యారెంటీ మినీ మేనిఫెస్టోలో ఉన్న సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా తెలుగు మహిళల మినీ మేనిఫెస్టో ప్రచారం పండుగ వాతావరణం నెలకొంది. తెలుగు మహిళలు గ్రామంలో ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ మేనిఫెస్టోలో ఉన్న పథకాలను ప్రతి కుటుంబానికి వివరించి నారాచంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని బలపరచాలని అదేవిధంగా ధర్మవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పరిటాల శ్రీరామ్ ని ఆశీర్వదించాలని ప్రతి కుటుంబాన్ని అభ్యర్థించారు. ఈ సందర్భంగా తెలుగు మహిళలు మట్లాడుతు వైసీపీ ప్రభుత్వంలో కష్టాలు అనుభవించారని వచ్చేది చంద్రబాబునాయుడు నాయకత్వంలో టీడీపీ విజయదుంధభి మోగించబోతుందని, రాష్ట్రంలో ఉన్న మహిళల కష్టాలన్నీ మహాశక్తి పథకాల ద్వారా తీరబోతున్నాయని ఈ సందర్భంగా తెలుగు మహిళలు తెలిపారు. మహాశక్తి పథకాల అమలతో రాష్ట్రంలో ఉన్న మహిళల జీవితాల్లో పెను మార్పులు రానున్నాయని ఈసందర్భంగా తెలియజేశారు. దేశ చరిత్రలోనే డ్వాక్రా సంఘాలు సృష్టించి డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు సమాజంలో గుర్తింపు తెచ్చిన వ్యక్తి చంద్రబాబు నాయుడుని అదేవిధంగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే మహిళలకు దీపం పథకం అమలు ద్వారా మహిళలకు కష్టాలు తీర్చడం జరిగిందని, తెలుగుదేశం పార్టీ సంక్షేమానికి పుట్టినిల్లు అని, సంక్షేమ పథకాలకు పేటెంట్ తెలుగుదేశం పార్టీని ఈ సందర్భంగా తెలుగు మహిళలు గుర్తు చేశారు. అదేవిధంగా మహిళలకు ఆస్తి హక్కు కల్పించిన ఘనత మన అన్న నందమూరి తారక రామారావు అని ఆమె గుర్తు చేశారు.ఈకార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో క్లస్టర్ ఇంచార్జి నెట్టెం రమణ, తాళ్లూరి సతీష్, మందల సదాశివ, ఐటీడిపి హరి, మహిళా నాయకురాలు బీబీ, సాంబ, రాంపూరం శీనా, చౌదరి, యుగంధర్, నారాయణస్వామి, మందల శీనా, మందల రాము, సెక్షన్ ఇంచార్జులు పోతలక్క, పవన్ కుమార్, సావిత్రి, కుమారి, శివ లక్ష్మి, సదాశివ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీని వెంటాడుతున్న కరెంటు కష్టాలు

- అంధ కారంలో ఆంధ్ర జనం
- పల్లె ప్రాంతాలను పట్టిపీడిస్తున్న విద్యుత్ కోతలు ...
- విద్యుత్ ఛార్జీల బాదుడుతో బెంబేలెత్తిపోతున్న ఏపీ ప్రజలు
- విద్యుత్ అంతరాయం పై అధికారులకు అవగాహనే లేదు
- తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహా యాదవ్



తిరుపతి (చైతన్యరథం) : ఆంధ్ర ప్రదేశ్‌ను కరెంటు కష్టాలు వెంటాడుతున్నాయి. కరెంటు కోతలతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ఇక గ్రామీణ ప్రాంత వాసులు అయితే అంధకారంలో మగ్గుతు న్నారు. నాణ్యమైన కరెంటు రాక అన్నదాతలు ఆందోళన లకు గురవుతున్నారు. తమ కష్టాలను ఎవరికి చెప్పలో తెలియక సతమతమవుతున్నారంటూ వైసీపీ ప్రభుత్వం తీరును తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్ ఎండగట్టారు. తిరుపతి పార్లమెంటు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు ఎనిమిది సార్లు కరెంటు చార్జీలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ఈ విద్యుత్ చార్జీల బాదుడే బాదుడుతో ఆంధ్రులు బెంబేలెత్తి పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అసలు సీఎం జగన్కు అలాగే అధికారులకు విద్యుత్ సరఫరా పై అవగాహన ఉందా? అన్న సందేహాన్ని వెలబుచ్చారు. విద్యుత్ ఛార్జీలు చెల్లించకపోతే గృహాలకు కరెంట్ను కట్ చేయించే పాలకులు మరి విద్యుత్ అంతరాయాన్ని అరికట్టలేరా? అని నిలదీశారు. ఇప్పటికే కరెంటు కోతలతో అన్నదాతలు అయోమయంలో ఉన్నారనీ..,దీనికి కారణం ఎవరని ప్రశ్నల వర్షం కురిపించారు. కరెంటు చార్జీలు పెంచడంలో ఉన్న శ్రద్ధ నాణ్యమైన విద్యుత్ను అందించడంలో ఎందుకు చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదంటూ దుయ్యబట్టారు. కరెంటు కోతలకు అస్కారమే ఉండదు అంటూ ప్రకటన చేసిన ఏపీ సీఎం జగన్..,ఇచ్చిన మాటను ఎందుకు నిలబెట్టుకోలేక పోతున్నారని అన్నారు. ఇకనైనా వైసీపీ సర్కార్ కరెంటు కోతల విషయంపై దృష్టి సారించి విద్యుత్కు అంతరాయం టలేకుండా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కాలయాపన చేస్తే భవిష్యత్తులో కరెంటు కోతలను నిర్మూలించాలనే డిమాండ్తో రాష్ట్రంలో ఉద్యమాన్ని చేయపడతామని నరసింహ యాదవ్ హెచ్చరించారు.

# సగిలేరు వాగు ముంపు ప్రాంత ప్రజలను ఆదుకోవాలి

- ప్రజా సమస్యల పరిష్కారంలో వైసీపీ విఫలం
- రూ.100 కోట్లు నిధులు మంజూరు చేస్తే వాటిని పక్కదారి పట్టించిన వైసీపీ
- గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి



గిద్దలూరు (చైతన్యరథం) : ప్రకాశం జిల్లా, గిద్దలూరు పట్టణంలోని సగిలేరు వాగు ముంపు ప్రాంత ప్రజలకు రక్షణ కల్పించాలని, సగిలేరు వాగుకు వెంటనే మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేస్తూ 7వ వార్డు కౌన్సిలర్ బిల్లా రమేష్ యాదవ్, వేములపాటి చంటి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాడు తెలుగు దేశం హయాంలో సగిలేరు వాగు మరమ్మత్తుల కోసం రూ.14.52 లక్షలు నిధులు మంజూరు చేస్తే, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నర ఏళ్ళు దాటిన వైసీపీ పాలకులు ఎందుకు ఖర్చు చేయలేకపోయారని ప్రశ్నించారు. అదే విధంగా పట్టణంలో త్రాగునీటి పరిష్కారానికి రామన్న కత్తువా నుంచి పైప్ లైన్ ద్వారా త్రాగు నీరు అందించుటకు రూ.100 కోట్లు నిధులు మంజూరు చేస్తే వాటిని కూడా పక్కదారి పట్టించిందన్నారు. ఈ ప్రభుత్వానికి ప్రజా సమస్యల పై చిత్తశుద్ధి లేదని అధికారంలోకి వచ్చిన నాటి నుండి వారి జేబులు నింపుకోవటానికే వైసీపీ పాలకులు పాలన చేస్తున్నారు తప్ప, ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలం అయ్యారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం అధికారం లోకి వచ్చిన వెంటనే సగిలేరు వాగు మరమ్మత్తులను వెంటనే ప్రారంభిస్తామని ప్రజా సమస్యల పరిష్కారం లో టీడీపీ ముందుంటుందని హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక ప్రజలతో కలిసి రోడ్డుపై నిరసన తెలియ చేయటంతో పోలీసులు వారిని అడ్డుకో వటంతో కొంత ఉద్రిక్తత నెలకొంది. ఈ కార్యక్రమం లో పట్టణ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, ప్రధాన కార్యదర్శి పందీటి రజినిబాబు, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షేక్ పెద్ద మస్తాన్, పార్లమెంట్ నాయకులు షేక్ మహబూబ్ బాషా గోపారపు గోపాల్ రెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు బీసీ నాయకులు, స్థానిక ముంపు ప్రాంత ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ సీట్లు అమ్ముకోవడం దారుణం

- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు తీరని అన్యాయం
- జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నాలో టీడీపీ నూర్బాషా సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ షేక్ సుభాన్

రాజమహేంద్రవరం (చైతన్యరథం): రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లోని ఎంబీబీఎస్ సీట్లను అమ్మకానికి పెట్టి వాటి ద్వారా కూడా లక్షలకు లక్షలు సంపాదించాలని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దారుణమని తెలుగుదేశం పార్టీ నూర్బాషా సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ షేక్ సుభాన్ మండిపడ్డారు. ప్రభుత్వం నిర్ణయంతో విద్యా పథకాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు తీరని అన్యాయం జరుగుతుందని అగ్రహం వ్యక్తం చేసారు. టీడీపీ పిలుపుమేరకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో బీసీ, ముస్లిం మైనారిటీల పోరుబాట పేరుతో టీడీపీ నూర్బాషా ముస్లిం సాధికార సమితి ఆధ్వర్యంలో తూర్పు గోదావరి జిల్లా కలెక్టోరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లాజాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందచేసి జరుగు తున్న అన్యాయాన్ని వివరించారు.



## జగన్ పాలనలో అంధకార ప్రదేశ్

- తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి రూ.57 వేల కోట్ల భారం వేశారు
- మండిపడ్డ టీడీపీ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు

మండపేట (చైతన్యరథం): టీడీపీ హయాంలో విద్యుత్ ఛార్జీలు పెంచకుండా ప్రజలకు నాణ్యమైన సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టి కోతలు లేని నిరంతర విద్యుత్ అందించడం జరిగిందని, వైసీపీ నాలుగున్నరేళ్లలో తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.57 వేల కోట్ల భారాలు మోపడమే కాకుండా... వర్షాకాలం సైతం విద్యుత్ కోతలు విధిస్తున్న చెత్త ప్రభుత్వంగా రికార్డులకు ఎక్కిందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని దోచుకుంటుందన్నారు. నిత్యావసరాల ధరల నుంచి, పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఆస్తిపన్ను, చెత్తపన్ను, ఆర్టీసీ ఛార్జీలు ఇలా ప్రతిదాంట్లో ప్రజల్ని పీక్కుతింటున్నారని మండిపడ్డారు. నవరత్నాలతో ప్రజల్ని మోసం చేస్తున్న జగన్ కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని కపిలేశ్వరపురం మండలం అంగర, పడమర ఖండ్రిక గ్రామాల్లో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన... ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం చేపట్టారు.మేనిఫెస్టోలో చెప్పిన పథకాల గురించి వివరించి టీడీపీ అధికారంలోకి రాగానే బాబు ఇచ్చిన ష్యూరిటీ ప్రకారం ఇంట్లో ఉన్న ఒక్కొక్కరికి ఎంత లబ్ధి పొందుతారో వివరిస్తూ రూపొందించిన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంతరం "మహాశక్తి" కార్యక్రమ కరపత్రాలను ఇంటి ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండపేట నియో జకవర్గ మహిళా అధ్యక్షురాలు విత్తనాల వాణి శ్రీదేవి, మహిళా సాధి కారక కమిటీ సభ్యులు వలీ జాని, కడియాల వెంకట లక్ష్మి, నక్కిరెడ్డి కనక వల్లి, మండల మహిళా అధ్యక్షురాలు అల్లం సత్యవతి పాల్గొన్నారు.

జగన్ రెడ్డిని ఇంటికి పంపాలంటే ..

# రాబోయే ఎన్నికల్లో టీడీపీకి మద్దతు ఇవ్వాలి

- సత్తెనపల్లిలో బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ



సత్తెనపల్లి (చైతన్యరథం): రాబోయే ఎన్నికల్లో జగన్ రెడ్డిని ఇంటికి పంపాలంటే రాబోయే ఎన్నికల్లో టీడీపీకి మద్దతు ఇవ్వాలని ప్రజలందరినీ మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ కోరారు. పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాలు 'తల్లికి వందనం', ఆడబిడ్డ నిధి, దీపం పథకం ద్వారా ఇంటింటికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతన్నలకు ప్రతియేటా రూ.20 వేల ఆర్థిక సహాయం తదితర పథకాల ద్వారా ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరుతుందో తెలియజేస్తూ మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ రాజుపాలెం మండలం, రెడ్డిగూడెంలో బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం టీడీపీ నేత కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... నేడు జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక అన్ని సంక్షేమ పథకాలును రద్దు చేశారని విమర్శించారు. నవరత్నాల పేరుతో ప్రజలను మోసం చేశారని, మద్యపానం నిషేధం, వద్ధులకు పెన్షన్ రూ.3వేలు చేస్తానని చెప్పి మోసం చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక నిత్యావసర వస్తువుల ధరలు, కరెంట్ ఛార్జీలు, బస్సు ఛార్జీలు విపరీతంగా పెంచి ప్రజలకు పేద, మధ్య తరగతి ప్రజల బతుకులు భారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీ మద్యం, ఇసుక, మట్టి, దందాలతో వైసీపీ నేతలు ప్రజల సొమ్మును దోచుకుంటున్నారని మండిపడ్డారు. అనంతరం స్థానికుల నుంచి వివరాలు సేకరిస్తూ భవిష్యత్తుకు గ్యారంటీ పత్రాలను పూర్తి చేసి వారికి అందజేశారు. తదుపరి మహాశక్తి మహిళలు చంద్రబాబు మహిళలకు మేనిఫెస్టోలో ఇచ్చిన సంక్షేమ పథకాలను గురించి అక్కడి మహిళలందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా డేగల ప్రభాకర్ జన్మదిన వేడుకలు

- మూడు వేల బైక్ లతో నగరంలో సందడి



గుంటూరు (చైతన్యరథం): టీడీపీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ 50వ జన్మదిన వేడుకలు మంగళవారం నాడు అత్యంత వైభవం జరిగాయి. వందలాది మంది కార్యకర్తలు, అభిమానులు ఆయన జన్మదిన వేడుకలను అట్టహాసంగా జరిపారు. ఈ సందర్భంగా బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నుంచి పెద్ద సంఖ్యలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. దాదాపు 3 వేల బైకులతో నగరంలో సందడి చేశారు. వీధి వీధి తిరుగుతూ టీడీపీ జిందాబాద్, డేగల ప్రభాకర్ వర్థిల్లాలంటూ నినాదాలు చేశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్, కోవెలమూడి రవీంద్ర, నసీర్‌లతో కలిసి డేగల ప్రభాకర్ కేక్ కట్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదానం చేసిన డేగల అభిమానులు... నిర్మల హృదయ్‌లో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏటుకూరి బైపాస్‌లోని శ్రీ అంజనేయస్వామి వారి దేవాలయం, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం పశ్చిమ నియోజకవర్గంలోని బృందావన్‌గార్డెన్స్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద కాపు నాయకులూ ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. నాజ్ సెంటర్ వద్ద గుంటగ్రౌండ్స్‌లో పుట్టినరోజు కేక్ కటింగ్ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రత్యేకంగా రూపొందించిన 100 కేజీల భారీ కేకును ప్రభాకర్ కట్ చేయగా, యువత భారీ ఎత్తున బాణాసంచాతో తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ నాయకులూ, జిల్లా పార్టీ నాయకులూ ,కార్పొరేటర్లు , డివిజన్ పార్టీ అధ్యక్షులు, డేగల అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## "బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు" గ్యారెంటీ కార్యక్రమంను జయప్రదం చేద్దాం

- 45 రోజుల పాటు కార్యాచరణ రూపొందించుకుని పనిచేయాలి



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి నియోజకవర్గంలో జరిగే భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య పిలుపునిచ్చారు. టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో మంగళవారం మంగళగిరి పట్టణం, రూరల్ మండల నాయకులు, కార్యకర్తలతో వేరు వేరుగా సమావేశాలు నిర్వహించారు. క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు, నాయకులకు భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నందం అబద్దయ్య మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి వర్తించే పథకాలు నమోదు చేసుకుని చంద్రబాబు నాయుడు సంతకంతో కూడిన హామీ పత్రాన్ని ఇవ్వాలని కోరారు. ప్రజావేదికలు ఏర్పాటు చేసి భవిష్యత్తుకి గ్యారంటీ లక్ష్యాలను వివరించాలన్నారు. మొత్తం 45 రోజుల పాటు కార్యాచరణ రూపొందించుకుని పనిచేయాలని సూచించారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని ప్రతి పథకం ప్రతి ఇంటికి చేరే విధంగా చూడాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. రాబోయే కాలమంతా ఎన్నికల సమయమని, ఈ సమయంలో టీడీపీతోనే భవిష్యత్తుకు గ్యారంటీ అనే విషయం ప్రజలకు చేరువయ్యేలా ప్రచారం చేయాలన్నారు. ప్రతి నాయకుడు భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ, రూరల్ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు, వార్డు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

- బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న ఏలూరి



పర్చూరు (చైతన్యరథం): టీడీపీ తొలి విడత మేనిఫెస్టోలో భాగంగా ప్రకటించిన ఆరు కార్యక్రమాల్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల్ని ఎండగట్టేందుకు సెప్టెంబరు 1 నుంచి 45 రోజుల పాటు 'బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ' పేరుతో సరికొత్త కార్యక్ర మానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో పర్చూరు నియోజకవర్గంలోని తాటిపర్తివారి పాలెంలో టీడీపీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మంగళవారం బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టారు. ఈ నేపథ్యంలో ఇంటింటికి వెళ్లి చంద్రబాబు నాయుడు సంతకం చేసిన పత్రాన్ని అందజేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహానాడు వేదికగా విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అందజేస్తామన్నారు. నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో వ్యవస్థలన్ని సర్వనాశనం అయ్యాయని, రాష్ట్రం మరో 20 ఏళ్ల వెనక్కిపోయిందన్నారు. నిత్యావ సరాల ధరలు, ఆర్టీసీ ఛార్జీలు, పెట్రోల్ ధరలు, విద్యుత్ ఛార్జీలు, చెత్తపై పన్ను, మరుగుదొడ్డిపై పన్ను, ఆస్తిపై పన్ను ఇలా భారీగా పన్నులు వేస్తూ ప్రజల్ని పీక్కుతింటున్నారని అన్నారు. టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్న ఆయన వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆదేశాలతో తెనాలి పట్టణ 17వ వార్డులో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలి విడత ఎన్నికల మేనిఫెస్టోలో ఉన్న సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న తెనాలి పట్టణ పార్టీ నేతలు.

# జగన్ చేతగానీతనం వల్లే రాష్ట్రంలో విద్యుత్ కోతలు

- ఒక్క మెగా వాట్ విద్యుత్ ఉత్పత్తి సాధించలేని ప్రభుత్వం...
- ప్రజలపై రూ.57 వేల కోట్ల భారం
- రాష్ట్రంలో అమలవుతున్న విద్యుత్ కోతల పథకం
- పల్నాడు టీడీపీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): ప్రభుత్వ అసమర్థత, అవగాహన లేమి, చేతకాని తనంవల్లే రాష్ట్రంలో కరెంటు కోతలు పెరుగుతున్నాయని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కొత్తగా జగనన్న విద్యుత్ కోతల పథకం అమలౌతుందని, దీంతో రైతన్నలు అల్లాడుతున్నారని అన్నారు. మంగళవారం వినుకొండలో మీడియాతో మాట్లాడిన ఆయన... ఎన్నికలకు ముందు రైతులకు తొమ్మిది గంటలు నిరాటకంగా విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చిన జగన్... నేడు కనీసం మూడు, నాలుగు గంటలు కూడా అందించలేకపోవడం బాధాకరమన్నారు. రైతులు నారుమడులు పోసుకునే సమయంలో విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని రైతులు లబోదిబోమంటున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు అయినా లేకపోవడం దారుణమన్నారు.

జగన్ ఎక్కడ ఉంటే అక్కడ దరిద్రం తాండవిస్తోందని, జగన్ రాష్ట్రం విడిచి పెట్టిన వెంటనే రాష్ట్రంలో వర్షాలు పడుతున్నాయన్నారు. జగన్ ది దరిద్రపు పాదం కాకపోతే మరేంటని జీవీ ప్రశ్నించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు రైతులకు కొంత వరకు మేలు చేస్తాయని, రైతాంగానికి తొమ్మిది గంటల విద్యుత్ అందించాలని జీవీ అంజనేయులు డిమాండ్ చేశారు. విద్యుత్ సరఫరా లేక చేనేత కార్మికులకు పనిలేకుండా పోయిందని, రాయితీకి విద్యుత్ కొనుగోలు చేసే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం లేదన్నారు. నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో అదనంగా ఒక్క మెగా వాట్ విద్యుత్ ఉత్పత్తి సాధించలేని జగన్ రెడ్డి... ప్రజలకు రూ.57 వేల కోట్ల భారం మోపారని ధ్వజమెత్తారు.

వైసీపీ పాలనలో చీకటి రోజులు వచ్చాయని, చిన్నతరహా పరిశ్రమలు పవర్ హాలిడేలు ప్రకటించే స్థాయికి రాష్ట్రం దిగజారి పోయిందన్నారు. 2019కి ముందు రాష్ట్రంలో మిగులు విద్యుత్ ఉంటే... జగన్ సీఎం అయిన అనంతరం రాష్ట్రంలో విద్యుత్ లోటు ఏర్పడటం మీ చేతగానీతనం కాదా? అని జీవీ నిలదీశారు. వైసీపీ ప్రభుత్వం పని అయిపోయిందని వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

# ఆదిత్య-ఎల్1 మిషన్ విజయవంతంగా కక్ష్య పెంపు

- రెండోసారి కక్ష్య పెంపు ప్రక్రియను విజయవంతంగా నిర్వహించిన ఇస్రో
- అంతా అనుకున్న ప్రకారమే జరుగుతుందని వెల్లడి

**ఢిల్లీ :** అదిత్య-ఎల్1 ఉపగ్రహాన్ని నిర్దేశిత భూకక్ష్యలో ప్రవేశపెట్టిన ఇస్రో ఇవాళ రెండోసారి కక్ష్య పెంపు ప్రక్రియ నిర్వహించింది. ప్రస్తుతం 282x40225 కి.మీ. కక్ష్యలోకి ఉపగ్రహం ప్రవేశించినట్లు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో తెలిపింది. బెంగళూరులోని ఇస్రో టెలిమెట్రీ, ట్రాకింగ్ అండ్ కమాండ్ నెట్‌వర్క్ కక్ష్య పెంపు ప్రక్రియను చేపట్టినట్లు ట్వీట్ చేసింది. ఆ సమయంలో ఉపగ్రహాన్ని మారిషస్, బెంగళూరు, పోర్ట్‌బ్లెయిర్‌లోని ఇస్రో గ్రౌండ్ స్టేషన్ల నుంచి ట్రాక్ చేసినట్లు పేర్కొంది. ఇస్రో ఆదివారం తొలి కక్ష్య పెంపు ప్రక్రియను నిర్వహించింది. సెప్టెంబరు 10 వేకువజామున 2:30 గంటలకు తదుపరి విన్యాసం నిర్వహించనున్నట్లు ఇస్రో తెలిపింది. సూర్యుడికి సంబంధించి లోతైన అధ్యయనం చేసేందుకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ-ఇస్రో సెప్టెంబర్ 2వ తేదీన అదిత్య ఎల్1 ప్రయోగాన్ని చేపట్టింది. అదిత్య-ఎల్1ను మోసుకుని పీఎస్ఎల్వి-సీ57 రాకెట్ నింగిలోకి విజయవంతంగా దూసుకెళ్లింది. ఇస్రో అంచనాల ప్రకారమే ప్రయోగం విజయవంతంగా సాగుతోంది. అదిత్య-ఎల్1 గమనాన్ని షార్ నుంచి శాస్త్రవేత్తలు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. పీఎస్ఎల్వి -సీ 57 రాకెట్ నుంచి అదిత్య ఎల్1 విజయవంతంగా విడిపోయిందని.. దానిని నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టినట్లు ఇస్రో ఛైర్మన్ ఇప్పటికే ప్రకటించారు. ఆదివారం ఉదయం 11:45 నిమిషాలకు మొదటి కక్ష్య పెంపును కూడా విజయవంతంగా నిర్వహించారు. ఆదిత్య-ఎల్1 4 నెలలపాటు ప్రయాణించి భూమి నుంచి సూర్యుడి దిశగా ఉన్న 'ఎల్1' -లగ్రాంజ్ పాయింట్‌ను చేరుకోనుంది. 15 లక్షల కిలోమీటర్ల దూరంలోని ఈ ప్రదేశంలోకి భారత్ మిషన్‌ను చేపట్టడం ఇదే తొలిసారి. ఈ ప్రదేశం నుంచి ఎలాంటి అవరోధాల్లేకుండా సూర్యుడిని




నిరంతరం అధ్యయనం చేసే వీలుంది. ఆదిత్య ఎల్-1లో 7 పరిశోధన పరికరాలున్నాయి. ఇవి సూర్యుడి పొరలైన ఫొటో స్పియర్, క్రోమో స్పియర్ సహా వెలుపల ఉండే కరోనానూ అధ్యయనం చేస్తాయి. సౌర జ్వాలలు, సౌర రేణువులు, అక్కడి వాతావరణం గురించి శోధిస్తాయి.

తొలుత ఆదిత్య-ఎల్1ను పీఎస్ఎల్వి రాకెట్‌ను ఇస్రో భూ దిగువ కక్ష్యలో ప్రవేశపెట్టింది. తర్వాత దాన్ని మరింత దీర్ఘవృత్తాకార కక్ష్యలోకి పంపడం ప్రారంభించింది. ఆదిత్య-ఎల్1లోని రాకెట్లను ఇందుకు ఉపయోగిస్తారు. ఆ తర్వాత ఎల్1 బిందువు వైపు ఆదిత్యను నడిపిస్తారు. ఈ క్రమంలో అది భూ గురుత్వాకర్షణ ప్రభావ ప్రాంతం-ఎస్ఓఐ ను దాటి వెళుతుంది. అనంతరం క్రూజ్ దశ ప్రారంభమవుతుంది. ఇలా 125 రోజుల ప్రయాణం తర్వాత ఉపగ్రహం ఎల్1 బిందువును చేరుకుంటుంది.

# సెల్ఫీ తీసుకుంటూ నదిలో పడిపోయిన యువకుడు

- కాపాడిన ఉత్తరాఖండ్ రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం

**ఉత్తరాఖండ్ :** సెల్ఫీ తీసుకునేందుకు ప్రయత్నించి ఓ యువకుడు చివరికి ప్రాణాల మీదకు తెచ్చుకున్నాడు. సెల్ఫీ తీసుకునే క్రమంలో కాలుజారి ఉప్పొంగి ప్రవహిస్తున్న మందాకినీ నదిలో పడిపోయాడు. వెంటనే స్పందించిన స్థానికులు ఆ యువకుడిని అతికష్టం మీద ప్రాణాలతో బయటకు తీసుకొచ్చారు.

గుజరాత్‌కు చెందిన ఓ యువకుడు కేదార్‌నాథ్ యాత్రకు వెళ్లాడు. ఈ క్రమంలో రుద్రప్రయాగ్ జిల్లాలో మందాకినీ నది వద్ద సెల్ఫీ తీసుకుంటూ.. ప్రమాదవశాత్తు కాలు జారి నదిలో పడిపోయాడు. వెంటనే స్పందించిన ఉత్తరాఖండ్ రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం తాడు సాయంతో తీవ్రంగా శ్రమించి ఆ యువకుడిని ప్రాణాలతో బయటకు తీసుకొచ్చింది.



# ఉదయనిధిపై చర్యలు తీసుకోండి

- సీజేఐకి 262 మంది ప్రముఖుల లేఖ

న్యూఢిల్లీ: సనాతన ధర్మం పై డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే దీనిపై చర్యలు తీసుకోవాలని అభ్యర్థిస్తూ 262 మంది ప్రముఖులు... భారత ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశారు. ఇందులో మాజీ న్యాయమూర్తులు, మాజీ ఉన్నతాధికారులు ఉన్నారు. ఉదయనిధి స్టాలిన్ ద్వేషపూరిత ప్రసంగం చేయడమే కాకుండా... తన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పడానికి నిరాకరించారని లేఖలో ప్రస్తావించారు. ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి ఎస్ఎన్ ధింగ్రా తదితరులు లేఖలో సంతకం చేసినవారిలో ఉన్నారు. "డీఎంకే నేత వ్యాఖ్యలు ఆందోళనకరం. ఇది దేశంలోని మెజారిటీ జనాభాకు వ్యతిరేకంగా 'ద్వేషపూరిత ప్రసంగం'తో సమానం.

భారత్‌ను ఒక లౌకిక దేశంగా పేర్కొనే రాజ్యాంగంపై ఇది దాడి చేస్తోంది. ఈ వ్యవహారంపై చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరాకరించి... చట్టబద్ధ పాలనను అపహాస్యం చేసింది. తీవ్రమైన అంశాలపై చర్యలు తీసుకోవడంలో పాలనాపరంగా జాప్యం... కోర్టు ధిక్కారానికి దారితీస్తుంది. ఈ నేపథ్యంలో ఈ కేసును సుమోటోగా స్వీకరించాలని సుప్రీం కోర్టును కోరుతున్నాం. ద్వేషపూరిత ప్రసంగాలను నిరోధించేందుకు, శాంతిభద్రతలను పరిరక్షించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం' అని లేఖలో పేర్కొన్నారు. లేఖపై సంతకాలు చేసిన వారిలో 14 మంది రిటైర్డ్ న్యాయమూర్తులు, 130 మంది మాజీ ఉన్నతాధికారులు ఉన్నారు.

**నేనూ సనాతన ధర్మానికి చెందినవాడినే... కేజ్రీవాల్**

మరోవైపు ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఈ వ్యవహారంపై స్పందించారు. ప్రజలు

అన్ని మతాలను గౌరవించాలని కోరారు. 'నేనూ సనాతన ధర్మానికి చెందినవాడిని. మనలో చాలా మంది సనాతన ధర్మానికి చెందినవారే. ఒకరి మతాన్ని మరొకరు గౌరవించుకోవాలి. దానికి వ్యతిరేకంగా తప్పుగా మాట్లాడకూడదు' అని వ్యాఖ్యానించారు. ఇలా ఈ వ్యవహారం దేశవ్యాప్తంగా తీవ్ర వివాదానికి దారితీసినప్పటికీ...సనాతన ధర్మానికి వ్యతిరేకంగా మాట్లాడటాన్ని ఆపేది లేదని ఉదయనిధి ఇప్పటికే స్పష్టం చేశారు. తనపై ఎలాంటి కేసులు మోపినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు.

## 10 కోట్లు చాలకుంటే.. రివార్డు పెంచుతా : పరమహంస ఆచార్య



**అయోధ్య :** తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ తలను నరికి తెచ్చినవారికి 10 కోట్లు ఇస్తానని అయోధ్యలోని జగద్గురు పరమ హంస ఆచార్య ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఆ వ్యాఖ్య లను ఆయన మళ్లీ సమర్థించుకున్నారు. పది కోట్లు చాల కుంటే.. రివార్డును పెంచనున్నట్లు ఆయన తెలిపారు. ఉదయ నిధి స్టాలిన్ తల నరకడానికి 10 కోట్లు సరిపోవనుకుంటే, అప్పుడు ఆ రివార్డును పెంచనున్నట్లు పరమహంస ఆచార్య వెల్లడించారు. కానీ సనాతన ధర్మంపై పట్ల అవమానాన్ని సహించబోనన్నారు.ఈ దేశంలో జరి గిన అభివృద్ధికి సనాతన ధర్మమే కారణమన్నారు. ఉదయనిధి స్టాలిన్ తన వ్యాఖ్యల పట్ల క్షమాపణలు చెప్పాలన్నారు. దేశంలోని వంద కోట్ల మంది ప్రజల మనోభావాలను ఆయన కించ పరిచినట్లు ఆచార్య తెలిపారు. సనాతన ధర్మాన్ని డెంగ్యూ, మలేరి యాతో పోల్చిన మంత్రి ఉదయనిధి.. ఆ ధర్మాన్ని నిర్మూలించాలని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.

# కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దుపై వాదనలు పూర్తి



- తీర్పును రిజర్వ్‌లో ఉంచిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: జమ్మూ-కాశ్మీర్‌కు ప్రత్యేకహోదా కల్పించిన రాజ్యాంగంలోని 370 అర్టికల్ రద్దును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ పూర్తయ్యింది. ఈ పిటిషన్లపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం 16 రోజుల పాటు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా సుదీర్ఘ వాదనలు విన్న ధర్మాసనం... తీర్పును రిజర్వ్‌లో పెట్టింది. పిటిషనర్లు లేదా ప్రతివాదుల తరపు న్యాయవాదులు ఎవరైనా ఇంకా రాతపూర్వక వాదనలు ఇవ్వాలనుకుంటే వచ్చే మూడు రోజులు వాటిని కోర్టుకు సమర్పించొచ్చని ధర్మాసనం సూచించింది. అయితే, ఆ వాదనలు రెండు పేజీలకు మించి ఉండకూడదని స్పష్టం చేసింది. జమ్మూ-కాశ్మీర్ కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం 2019 ఆగస్టు 5న రద్దు చేసింది.

జమ్మూ-కాశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. అయితే ఈ రద్దును వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై విచారణ జరిపేందుకు సీజేఐ నేతృత్వంలో రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటైంది. జస్టిస్ సంజయ్‌కిషన్ కౌల్, జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ సూర్యకాంత్ ఈ ధర్మాసనంలోని మిగతా సభ్యులు. తొలుత... ఈ పిటిషన్లపై అనుకూల, ప్రతికూల పార్టీల నుంచి దస్త్రాలు, రాతపూర్వక వివరణలను జులై 27 వరకు స్వీకరించింది. ఆ తర్వాత ఆగస్టు 2వ తేదీ నుంచి పూర్తిస్థాయిలో విచారణ ప్రారంభించింది. సోమ, శు క్రవారాలు మినహా మిగతా రోజుల్లో పిటిషన్లపై రోజువారీ విచారణ చేపట్టింది. కేంద్రం తరపున అటార్నీ జనరల్‌ఆర్. వెంకటరమణి, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే తదితరులు వాదనలు వినిపించారు. ఈ పిటిషన్లపై కేంద్రం తన వాదనలు వినిపిస్తూ... జమ్మూకశ్మీర్‌కు కేంద్ర పాలిత హోదా శాశ్వతం కాదని వెల్లడించింది. రాష్ట్ర హోదాను పునరుద్ధరించడానికి అవసరమైన నియామవళిని రూపొందిస్తున్నామని, కొంత సమయం పడుతుందని తెలిపింది. అక్కడ ఏ క్షణమైనా ఎన్నికలు నిర్వహించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు పేర్కొంది. అయితే, లద్దాఖ్‌కు సంబంధించినంత వరకు యూటీ హోదా మరికొంతకాలం కొనసాగే అవకాశం ఉందని తెలిపింది.

# పండ్ల రసాల ఫ్యాక్టరీలో భారీ పేలుడు

- ఇద్దరు మృతి.. ముగ్గురికి తీవ్ర గాయాలు..

**గుజరాత్ :** తాపీ జిల్లాలో కొత్తగా నిర్మించిన ఫ్యాక్టరీలో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. క్షత గాత్రుల పరిస్థితి విషమంగా ఉంది. వారిని చికిత్స నిమిత్తం సమీప అస్పత్రిలో చేర్చారు. వీర్‌పూర్ గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్న పండ్లరసాల ఫ్యాక్టరీలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఐదుగురు కార్మికులు కర్మాగారంలో మెషినరీలను అమర్చుతుండగా, యంత్రంలో కొంత భాగం పేలిపోయిందని పోలీసు అధికారి తెలిపారు.

ఫ్యాక్టరీ పనులు ప్రారంభించే క్రమంలో పేలుడు సంభవించింది. ఫ్రూట్ జ్యూస్ యూనిట్‌లో సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఫ్యాక్టరీలో యంత్రాలను అమర్చుతుండగా ఓ భాగం పేలింది.పేలుడు తీవ్రతకు యంత్రం భాగం మీటర్ల మేర ఎగిరి రోడ్డుకు అవతలివైపున్న పొలంలో పడిపోయిందని స్థానికులు చెబుతున్నారు.



## ఇజ్రాయెల్, గ్రీస్, సైప్రస్ త్రైపాక్షిక శిఖరాగ్ర సమావేశంలో భారత్



వచ్చే ఏడాదిలో గ్రీస్, ఇజ్రాయెల్, సైప్రస్ దేశాల మధ్య జరగనున్న త్రైపాక్షిక శిఖరాగ్ర సమావేశంలో భారత్ భాగం కావొచ్చని ఇజ్రాయెల్ నివేదిక పేర్కొంది. వచ్చే శిఖరాగ్ర సమావేశాలకు భారత్‌ను ఆహ్వానించాలని ఇటీవల సమావేశమైన ఈ ముగ్గురు దేశాధినేతలు కలిసి నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ మూడు దేశాల నుంచి సహజ వాయు ఎగుమతులు అధికంగా ఉంటాయి. ఈ నేపథ్యంలో భారతదేశం వంటి దేశాలతో సహజ వాయువు ఎగుమతి భాగస్వామ్యానికి దేశం ప్రత్యేకించి ఆసక్తిని కలిగి ఉందని, నివేదిక ప్రకారం వచ్చే ఏడాది జరిగే తదుపరి త్రైపాక్షిక శిఖరాగ్ర సమావేశానికి కూడా ఆహ్వానించబడవచ్చని అన్నారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, గ్రీస్ ప్రధాని కరియాకోస్ మిస్టోటాకిస్, సైప్రస్ అధ్యక్షుడు క్రిస్టోడౌలిడస్ ఇటీవల సైప్రస్ రాజధాని నికోసియాలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆయా దేశాల ఉమ్మడి అభివృద్ధి, వ్యాపార సంబంధాలపై చర్చించారు. అనంతరం ముగ్గురు అగ్రనేతలూ కలిసి మీడియాతో మాట్లాడారు. ఇజ్రాయెల్, గ్రీస్, సైప్రస్ దేశాలతోపాటు అమెరికాతో కలిసి 3+1 విధానాన్ని అనుసరించాలనే గట్టి సంకల్పంతో ఉన్నట్లు తెలిపారు.

గతంలో చెప్పినట్లుగా ఆ మూడు దేశాల ప్రజలకు, ప్రాంతాలకు ప్రయోజనం చేకూరేలా అవసరమైతే ఇతర దేశాలతో సంబంధాలు ఏర్పరచుకుంటామని అన్నారు. పరస్పర సహకారం కోసం భావసారూప్య దేశాలతో చేతులు కలిపేందుకు సిద్ధంగా ఉన్నామని పునరుద్ఘాటించారు. ప్రపంచ వాతావరణ సవాళ్లను అధిగమిస్తూ.. ప్రాంతీయ సహకార ప్రాజెక్టులు నిర్మాణం, వినూత్న ఇంధన సాంకేతికత, ప్రాంతీయ ఇంధన కనెక్టివిటీని బలోపేతం చేస్తామని అన్నారు. ఉమ్మడి సామర్థ్యాలను మెరుగుపరచుకుంటామని, దీని కోసం భావసారూప్య దేశాలతో ముందుకు నడుస్తామని చెప్పారు. ఈ నేపథ్యంలో రానున్న త్రైపాక్షిక శిఖరాగ్ర సమావేశాల్లో భారతన్ను కూడా భాగస్వామ్యం చేసేందుకు ఆహ్వానించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే, దీనికి భారత్ అంగీకరిస్తుందా? లేదా? అన్నది తెలియాల్సివుంది.

# జో బైడెన్‌కు నెగటివ్... జిల్‌కు కోవిడ్ పాజిటివ్



వాషింగ్టన్: అమెరికా ప్రథమ మహిళ, అధ్యక్షుడు జో బైడెన్ సతీమణి జిల్ బైడెన్ కోవిడ్ బారిన పడ్డారు. ఆమెకు కోవిడ్ పాజిటివ్ వచ్చినట్లు అమెరికా అధ్యక్ష భవనం వైట్ హౌస్ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఆమెకు స్వల్ప లక్షణాలే ఉన్నట్లు తెలిపింది. ప్రస్తుతం ఆమె డెలావెర్లోని నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నట్లు వైట్ హౌస్ తమ ప్రకటనలో పేర్కొంది. కాగా.. జిల్ బైడెన్కు పాజిటివ్ అని తెలియగానే అధ్యక్షుడు జో బైడెన్ కూడా కొవిడ్ పరీక్షలు చేయించుకున్నట్లు శ్వేతసౌధం మీడియా కార్యదర్శి జీన్ పెర్రీ వెల్లడించారు. ప్రస్తుతానికి ఆయనకు వైరస్ నెగెటివ్గానే నిర్ధారణ అయినట్లు తెలిపారు. అధ్యక్షుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులు నిరంతరం పరీక్షించి ఎప్పటికప్పుడు కొవిడ్ పరీక్షలు చేయనున్నారని చెప్పారు. బైడెన్ దంపతులు ఫ్లోరిడాలోని హరికేన్ ఐడాలియా ప్రభావిత ప్రాంతాల్లో గత శనివారం పర్యటించారు. ఆ తర్వాత వీరిద్దరూ డెలావెర్లోని బీచ్ హౌస్కు చేరుకున్నారు. అక్కడి నుంచి బైడెన్ సోమవారం ఫిలడెల్ఫియాలోని ఓ కార్యక్రమానికి హాజరై తిరిగి వైట్ హౌస్ చేరుకున్నారు. జిల్ బైడెన్ మాత్రం డెలావెర్ నే ఉండిపోయారు. అక్కడే ఆమె స్వల్ప అనారోగ్యానికి గురవడంతో పరీక్షలు చేయగా కొవిడ్ పాజిటివ్ గా తేలింది. భారత్‌లో జరిగే జీ 20 సదస్సుకు ప్రపంచం నలుమూలలనుంచి దేశాధినేతలు రావాల్సి ఉంది. జో బైడెన్ కూడా ఈ సదస్సుకు హాజరు కావాల్సి ఉంది. ఈనెల 8నుంచి ఢిల్లీలో జరిగే ఈ దస్సుకు ప్రపంచం నలుమూలలనుంచి ఆర్థికంగా సుస్థిర ప్రగతిని సాధించిన 20 దేశాలు ఈసదస్సులో పాల్గొంటుండగా ఆ దేశాల అధినేతలు వస్తున్నారు. ప్రపంచానికి ఎదురవుతున్న సవాళ్లపై ఇక్కడ చర్చ జరగడమే కాక, పర్యావరణ పరిరక్షణకు అవసరమైన ఆర్థిక అవస రాలపైనా, డిజిటల్ ట్రాన్స్ఫార్మేషన్, సుస్థిర ఆర్థిక విధానాలకు అనుసరించాల్సిన వ్యూహాలు, ఆహార భద్రతకు తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చలు జరుగుతాయి. జీ 20 సదస్సుకు అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఈనెల7వ తేదీన వస్తారని షెడ్యూల్ చేసి ఉంది. శని, ఆదివారాలు భారత్ లోనే ఉండే బైడెన్ అనేక కీలక అంశాలపైనా రష్యా, ఉక్రెయిన్ యుద్ధంపైనా, మల్టీ లాటెరల్ డెవలప్ మెంట్ బ్యాంకుల ఏర్పాటు పైనా ప్రపంచ దేశాల నేతలతో చర్చలు జరుపుతారు. దీంతో బైడెన్ ఢిల్లీ రాక ఖాయంగానే కన్పిస్తోంది.

# గ్రేట్‌వాల్ అఫ్ చైనానే తవ్వేసిన ఘనులు..

గోడ అంటేనే.. అడ్డంకి.. అదే ఏకంగా 21,196 కిలోమీటర్ల గోడ ఉంటే.. అందుకే.. ఈ అడ్డంకులను తొలగించి ముందుకు వెళ్లడమే కర్తవ్యం అనుకున్నారో ఏమో.. ఏకంగా చారిత్రక 'గ్రేట్ వాల్‌నే ఓ చోట తవ్వేశారు కొందరు ఘనులు. ఈ ఘటన చైనాలోని ఉత్తర షాక్సీ ప్రావిన్స్లో చోటు చేసుకుంది. ఈ ప్రావిన్స్లోని యూయు కౌంటీ వద్ద యాంగ్క్యాన్హై టౌన్షిప్ సమీపంలో గ్రేట్వాల్ను తవ్వేసినట్లు ఆగస్టు 24వ తేదీన అధికారులకు సమాచారం అందింది. అధికారులు తక్షణమే అక్కడికి చేరుకుని విచారణ చేపట్టారు. విచారణ తర్వాత, 38 ఏళ్ల వ్యక్తి, 55 ఏళ్ల మహిళ దాటడానికి షార్ట్‌కట్‌ను రూపొందించడానికి గోడను ఉల్లంఘించడానికి ఎక్స్‌కవేటర్‌ను ఉపయోగించినట్లు పోలీసులు కనుగొన్నారు. వీరు ఈ మార్గంలో ప్రయాణించడానికి షార్ట్కట్ కోసం ఇలా చేసినట్లు అధికారులు గుర్తించారు. ఈ భారీ గోడ సమగ్రత, సుస్థిరతకు వీరు తీవ్ర నష్టం చేశారని అధికారులు చెప్పారు. ఈ ప్రాంతాన్ని స్థానికంగా 32 గ్రేట్వల్ గా వ్యవహరిస్తారు.



నిందితులు ఈ ప్రాంతంలోని నిర్మాణ పనిని కాంట్రాక్టుకు తీసుకొన్నారు. వీరి రాకపోకలకు సులువుగా ఉండేందుకు ఈ పురాతన గోడను కూల్చినట్లు అంగీకరించారు. గ్రేట్వాల్ను యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్గా గుర్తించారు. దీంతోపాటు చైనాలోనే అత్యధిక మంది సందర్శించే ప్రదేశాల్లో ఇది ముందు వరుసలో ఉంటుంది. దీనిని 1368-1644 సమయంలో మింగ్ వంశీయులు నిర్మించినట్లు చెబుతారు.

# పుతిన్ అనుకూల బ్లాగర్లకు డబ్బే డబ్బు.. ఎలాగంటే..?



వార్ బ్లాగర్లతో రష్యా అధ్యక్షుడు పుతిన్

రష్యా అనుకూల ఇన్ఫ్లుయెన్సర్లు సోషల్ మీడియా వేదికపై ఉక్రెయిన్ యుద్ధాన్ని ప్రసారం చేస్తూ భారీ మొత్తంలో అడ్వర్‌టైజింగ్ రెవెన్యూను సంపాదిస్తున్నారని బీబీసీ గుర్తించింది. డ్రోన్ దాడుల వీడియోలను, ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమీర్ జెలియెన్స్కీ గురించి తప్పుడు సమాచారాన్ని పోస్ట్ చేస్తూ, వీటి మధ్యలో క్రిప్టోకరెన్సీ నుంచి ఫ్యాషన్ వరకు పలు రకాల వ్యాపార ప్రకటనలను షేర్ చేస్తున్నారు. రష్యాలో వీరిని 'జెడ్-బ్లాగర్స్"గా పిలుస్తున్నారు. ఎందుకంటే యుద్ధానికి వీరిచ్చే మద్దతును లెటర్ జెడ్‌తో సూచిస్తున్నారు. యుద్ధ భూముల నుంచి రష్యా అనుకూల ఇన్ఫ్లుయెన్సర్లు ఈ వీడియోలను పోస్ట్ చేస్తున్నారు. రష్యా సైన్యంలో యువత కూడా చేరాలంటూ వారు పిలుపునిస్తున్నారు. 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర ప్రారంభించిన తర్వాత, యుద్ధ అనుకూల ఇన్ఫ్లుయెన్సర్లు టెలిగ్రామ్‌లో లక్షల మంది ఫాలోవర్స్‌ను సంపాదించారు.

### యుద్ధ అనుకూల బ్లాగర్లు ఎంత వసూలు చేస్తున్నారు?

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ట్విటర్ అకౌంట్లను ఆ దేశంలో బ్యాన్ చేశారు. అప్పటి నుంచి రష్యా పౌరులు పెద్దయెత్తున టెలిగ్రామ్‌ను వాడుతున్నారు. టెలిగ్రామ్ వ్యాపార ప్రకటనల మార్కెట్ కూడా బాగా పెరిగింది. దీని నుంచి ఇన్ఫ్లుయెన్సర్లు లబ్ధి పొందుతున్నారు. యువతను చేరుకునేందుకు కంపెనీల వ్యాపార ప్రకటనలను వారు చూపించడం ప్రారంభించారు. ఈ వ్యాపార ప్రకటనలకు వారెంత వసూలు చేస్తున్నారో తెలుసుకునేందుకు బ్రిటన్‌లోని ఒక ప్రముఖ న్యూస్ చానల్ బృందం.. హోటల్ యజమానుల మాదిరి ఈ యుద్ధ అనుకూల ఇన్ఫ్లుయెన్సర్లను సంప్రదించారు. వారి ఛానళ్లపై తమ యాడ్స్‌ను పోస్ట్ చేసేలా వారిని కోరారు. కొంత మంది ప్రముఖ ఇన్ఫ్లుయెన్సర్లనే బృందం సంప్రదించింది. వారిలో అలెక్సాండర్ కోట్స్ ఒకరు. ప్రభుత్వ అనుకూల వార్తాపత్రిక ప్రముఖ ప్రతినిధిగా పనిచేసిన ఇతను వార్ ఇన్ఫ్లుయెన్సర్‌గా మారారు. ఈయన వ్యక్తిగత టెలిగ్రామ్ ఛానల్‌పై 6 లక్షల మందికి పైగా ఫాలోవర్స్ ఉన్నారు. వార్ గోంజోగా పిలిచే సెమియోన్ పెగోవ్ మరొకరు. ఈయన ప్రముఖ జెడ్ బ్లాగర్. ఇతనికి 13 లక్షల మందికి పైగా ఫాలోవర్లు ఉన్నారు. అలెక్సాండర్ కోట్స్ తన ఛానల్‌పై ఒక పోస్ట్‌కి 48 వేల రూబెల్స్ నుంచి 70 వేల రూబెల్స్‌ను వసూలు చేస్తున్నారు. భారతీయ కరెన్సీ ప్రకారం రూ.45 వేల పైన నుంచి రూ.70 వేల పైనే. తన టెలిగ్రామ్ ఫీడ్‌పై ఎంత సేపు ఈ యాడ్‌ను ఉంచాలనుకుంటారో దాన్ని బట్టి ఈ ఛార్జ్ ఉంటుందని అలెక్సాండర్ చెప్పారు. వార్ గోంజో అయితే ఒక్కో యాడ్‌కి 1,550 యూరోలు అంటే లక్షా 61 వేల పైనే వసూలు చేస్తున్నారు. ప్రముఖ వార్ ఇన్ఫ్లుయెన్సర్లు తమ ఛానల్స్‌పై రోజుకు కనీసం ఒక యాడ్‌నైనా పబ్లిష్ చేస్తున్నారు. ఇలా ప్రతి నెలా సామాన్య రష్యా పౌరులే సగటున 675 డాలర్లు అంటే 66 వేల రూబెల్స్ సంపాదిస్తున్నారని బీబీసీ టీమ్ గుర్తించింది. వాగ్నర్ గ్రూప్ నేత ప్రిగోజిన్ స్థాపించిన రియా ఫ్యాన్ అనే వెబ్‌సైట్ కరెస్పాండెంట్ అలెక్సాండర్ సిమోనోవ్ చానల్‌పై వ్యాపార ప్రకటన కోసం ఒక్కో పోస్ట్‌కు 180 యూరోలను వసూలు చేస్తున్నారు. మరో రియా ఫ్యాన్ రిపోర్టర్ అలెక్సాండర్ యారెంచుక్ కూడా తన చానల్‌పై ఒక్కో పోస్టుకి 86 యూరోలను వసూలు చేస్తున్నారు. ఈయనకు ఫాలోవర్స్ సంఖ్య కాస్త తక్కువగానే ఉంది. ప్రభుత్వ అనుకూల మీడియా కోసం యుద్ధంపై రిపోర్టింగ్ చేయడంలో జెడ్-బ్లాగర్లకు మంచి అనుభవముంది. ప్రముఖ వార్ బ్లాగర్లను ఇంటర్వ్యూ చేసేందుకు న్యూస్ చానల్ బృందం పయత్నించింది. కానీ, అలెక్సాండర్ కోట్స్ తప్ప మరెవరూ ఇంటర్వ్యూ ఇచ్చేందుకు అంగీకరించలేదు. రష్యా స్వాధీనం చేసుకున్న నగరం బఖ్ముత్ నుంచి యుద్ధానికి సంబంధించిన సమాచారాన్ని అందజేసే రిపోర్టర్‌గా ఆయన పేర్కొన్నారు.

### పెరుగుతున్న ఫాలోవర్స్

రక్షణ శాఖ తరచూ మా మాటలు వింటోంది. వారికి ప్రైవేట్‌గా సమాచారాన్ని అందించేందుకు నేరుగా మా వద్ద మాధ్యమం ఉంది. ఇదంతా తెర వెనుకాల జరుగుతుంది. నేను దీన్ని చేస్తున్నాను అని అలెక్సాండర్ కోట్స్‌చెప్పారు. జెడ్ బ్లాగర్స్ ప్రస్తుతం రష్యాలో పెరుగుతున్న మార్కెట్‌గా ఉంది. పేలుడు వీడియోలను ప్రచారం చేయడంతో వీరికి బాగా పేరు వచ్చింది. ఈ వీడియోల వల్ల వీరికి ఫాలోవర్స్ సంఖ్య కూడా పెరిగింది. ఈ ఫాలోవర్లలో ఆ దేశంలో యుద్ధానికి మద్దతు ఇస్తున్న వారు, పశ్చిమ దేశాల వారు, ఉక్రెయిన్ నిపుణులు ఉన్నారు. రష్యాలో అసలేం జరుగుతుందో తెలుసుకోవడం కోసం వారు వీరిని అనుసరిస్తున్నారు.

అయితే, యుద్ధ మద్దతుదారులు పోస్ట్ చేసే కొన్ని వీడియోలు తప్పుడివిగా కూడా ఉంటున్నాయి. 2022 మార్చిలో అలెక్సాండర్ కోట్స్ లాంటి ప్రముఖ ఇన్ఫ్లుయెన్సర్లందరూ డ్యాష్‌కామ్ వీడియోను పోస్ట్ చేశారు. ఈ వీడియోలో ఇద్దరు పిల్లలు, మహిళ కారులో వెళ్తుండగా ఇద్దరు ఉక్రెయిన్ సైనికులు ఆపినట్లు చూపించారు. ఆమె రష్యా భాష మాట్లాడటంతో, ఆ మహిళను సైనికులు పంది అని పిలిచి, బెదిరించినట్లు చూపించారు. సామాన్య పౌరులతో యుక్రెయిన్ ఎలా ప్రవర్తిస్తుందో తెలియజేసేందుకు ఇది సరైన ఉదాహరణ అని వీడియోలో జెడ్ బ్లాగర్లు చెప్పారు.

కానీ, ఈ వీడియోలో చూపించిన ప్రదేశాన్ని తాము గుర్తిస్తే, అది దోన్యెస్క్ పట్టణానికి దగ్గర్లో ఉన్న ఒక ప్రాంతంగా తేలింది. యుక్రెయిన్‌కు చెందిన ఈ ప్రాంతం 2014 నుంచి రష్యా అనుకూల బలగాల చేతిలోనే ఉంది. ఈ ప్రాంతంలో యూనిఫామ్ ధరించిన యుక్రెయిన్ సైనికులు పనిచేయడం అసాధ్యం. అంతేకాక డ్యాష్‌కామ్‌లు యుక్రెయిన్‌లో నిషేధం కూడా. అలాగే, ఆ వాహనంపై వాడిన క్రాస్ గుర్తు, ఉక్రెయిన్ బలగాలు వాడే క్రాస్ గుర్తుతో పోలిస్తే చాలా భిన్నంగా ఉంది. ఈ వీడియోలో చూపించిన అన్ని కూడా ఇది నకిలీదిగా, తప్పుడిదిగా నిరూపిస్తున్నాయి. యుద్ధానికి మద్దతు ఇచ్చేలా రష్యా యువతను ప్రోత్సహించేందుకు ఇలాంటి తప్పుడు వీడియోలను వాడుతున్నారు.

### రష్యాలో టెలిగ్రామ్‌కు వేగంగా పెరిగిన మార్కెట్

యుక్రెయిన్‌తో జరిగే యుద్ధంలో వాలంటీర్‌గా సేవలందిస్తున్న ఒక రష్యా వ్యక్తి.. 'వార్ గోంజో' రిపోర్ట్‌లను చూసిన తర్వాత, తాను యుద్ధానికి వచ్చినట్లు చెప్పారు. టెలిగ్రామ్ చానల్‌పై సైనికులకు చెందిన వార్తలను, పరిశీలనలను అనుసరిస్తున్నానని తెలిపారు. పుతిన్ యుద్ధ అనుకూల బ్లాగర్లు ఇలా భారీగా పెరగడంపై ఈ ప్లాట్‌ఫామ్‌ను ప్రశ్నించగా.. "మెడుజ లాంటి స్వతంత్ర మీడియా సంస్థలు, బీబీసీ లేదా జెలియెన్స్కీ ప్రసంగాలు లాంటి అన్‌సెన్సార్డ్ ఇంటర్నేషనల్ వార్తలను రష్యన్ పౌరులు పొందేందుకు ఉన్న చిట్టచివరి ప్లాట్‌ఫామ్ టెలిగ్రామ్" అని పేర్కొంది. అన్ని పార్టీలను తాము సమానంగా చూస్తున్నట్లు టెలిగ్రామ్ అధికార ప్రతినిధి చెప్పారు. జెడ్ బ్లాగర్లు యుద్ధాన్ని చూపిస్తున్న తీరును అధ్యక్షుడు పుతిన్ మెచ్చుకుంటున్నారు. అలెక్సాండర్ కోట్స్‌ను మానవ హక్కుల మండలిలో ఒక సభ్యుడిగా నియమించారు. సెమియోన్ పెగోవ్, ఇతర బ్లాగర్లను వర్కింగ్ గ్రూప్ సభ్యులుగా నియమించారు.



# సీమ రైతాంగానికి పట్టిన శని









**టిడిపి కట్టిన** తెలుగు గంగ, హంద్రీ-నీవా, గాలేరు-నగరి, సోమశిల, స్వర్ణముఖి, పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి **సీమకు వరాల ప్రాజెక్టులు అయ్యాయి.**








# సీమకు నువ్వేమి చేసావ్ జగన్ రెడ్డి?